సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 7 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 78
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం చవితి ఉ.10.43, మఖ సా.4.04, వర్జ్యం రా.12.11 నుండి 1.48 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.28 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- సెన్సెక్స్ 376 పాయింట్లు, నిఫ్టీ 71 పాయింట్లు నష్టపోయాయి
- రిలయన్స్ షేరు 4 శాతం, ట్రెంట్ షేరు 9 శాతం మేర డౌన్
- నాలుగు రోజుల పతనం తర్వాత బలపడిన రూపాయి

## ఎస్ఐఆర్‌లో ఈసీ ఉపయోగిస్తోంది


6లో

- బంగాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై మమతా బెనర్జీ ఫైర్
- ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని ఆరోపణ

### బాధ్యతను నిర్వర్తించడంలో
# నిర్వహణ కమిషన్ విఫలం

- ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- కాలుష్య నియంత్రణ సంస్థపై సుప్రీం ప్రశ్నల వర్షం
- రెండు వారాల్లో నిపుణుల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశం


6లో

ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో ːవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ː పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ːవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ː పై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది.ːసీఏక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు.

### సింగరేణి ఆసుపత్రుల్లో మార్చి నాటికి
# డాక్టర్లు, సిబ్బంది ఖాళీల భర్తీ

- సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన


2లో

సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో సింగరేణి పై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు.

## తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత విజయ్‌కు సమన్లు

- 41 మందిని బలిగొన్న విషాదంపై సీబీఐ దర్యాప్తు
- జనవరి 12న హాజరుకావాలంటూ టీవీకే చీఫ్‌కు ఆదేశాలు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ

వివరాలు-6లో

## 'నాటో' కథ ముగిసినట్లేనా

- గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటే అదే గతి
- నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటే ఫ్రెడరిక్సన్ సంచలన వ్యాఖ్యలు
- గ్రీన్‌లాండ్‌అబశ్రీశ్రీతో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డె ఈయూ దేశాలు పరిరక్షించుకుంటాయని వ్యాఖ్య

6లో

# కాలుష్యరహిత తెలంగాణే లక్ష్యం

- ఈవీ పాలసీతో విప్లవాత్మక మార్పులు
- జీవో 41 ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహం ఆర్టీసీ ఆధునీకరణకు చర్యలు
- శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్


2లో

రాబోయే తరానికి ఆరోగ్యకరమైన, కాలుష్యరహిత జీవితం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పాలసీని అమలు చేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శాసనసభలో ఈవీ పాలసీ, ఆర్టీసీ, వాహన కాలుష్యం, అగ్నిమాపక శాఖపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమగ్రంగా సమాధానమిచ్చారు.ఈవీ పాలసీతో వాహన రంగంలో విప్లవం 150 కిమీ నుంచి 500 కిమీకి పెరిగిన రేంజ్ మంత్రి మాట్లాడుతూ గతంలో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 150 కిలోమీటర్లు మాత్రమే వెళ్లే ఈవీ వాహనాలు, ఇప్పుడు 500 కిలోమీటర్ల సామర్థ్యానికి చేరాయని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు రివ్యూలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### మార్చి నాటికి
# భూభారతి కొత్త పోర్టల్

- ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్
- వారం రోజుల్లో మరో 3వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు.


2లో

### గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను
# మరింత పటిష్టం


2లో

- ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి
- సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం సరికాదు
- ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- గ్రామీణ తాగునీటి సరఫరాపై మంత్రి సీతక్క

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ కీర్తిని దశ దిశలా చాటండి



- ప్రపంచంలో మరిన్ని అత్యున్నత శిఖరాలను అధిరోహించండి
- ఆత్మవిశ్వాసంతో హద్దులు దాటుతూ అత్యున్నత శిఖరాలను అధిరోహించడం అసామాన్యం
- ప్రపంచంలోనే రెండో అతిపిన్న వయసు పర్వతారోహుడు మాస్టర్ కార్తికేయను అభినందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

భారత రాష్ట్రపతిచే బాల్ పురస్కార్ అవార్డు 2025 అందుకున్న మాస్టర్ కార్తికేయ్ కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు.

వివరాలు-2లో

### వరంగల్ కోట భూములు భారత పురావస్తుశాఖవే
# తక్షణమే ప్రభుత్వం గుర్తించాలి

- సీఎం రేవంత్‌కి కిషన్‌రెడ్డి లేఖ
- కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు.


వివరాలు-2లో



# నిరుద్యోగుల ఉసురు పోసుకోవద్దు

- ల్యాబ్ టెక్నిషన్స్‌కు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి
- 1200 మంది నిరుద్యోగులు వైద్య ఆరోగ్య శాఖా డైరెక్టేట్ ముట్టడి
- మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ. ఆర్. కృష్ణయ్య
- వెంటనే వారికి న్యాయం చేయాలనీ డిమాండ్

సెలెక్ట్ అయిన ల్యాబ్ టెక్నీషియన్స్ డిమాండ్ ను అమలు చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. వైద్య - ఆరోగ్య శాఖలో సెలెక్ట్ అయిన 1286 ల్యాబ్ టెక్నీషియన్స్ వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 1200 మంది నిరుద్యోగులు కోరిలోని వైద్య - ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్రంలో 33 జిల్లాల నుంచి భారీ ఎత్తున గుంపులు గుంపులుగా తరలివచ్చారు. డైరెక్టర్ వద్ద ఉదయం 10 గంటలకే కేటాయించారు.


2లో

# సింగరేణి ఆసుపత్రుల్లో మార్చి నాటికి డాక్టర్లు, సిబ్బంది ఖాళీల భర్తీ



● సింగరేణి కార్మికుల సంక్షమానికి ప్రభుత్వం పెద్దపీట

● 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం ● అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో సింగరేణి పై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. 176 పారామెడికల్ సిబ్బంది అంతర్గత నియామకం ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు. రామగుండంలో క్యాత్ లాబ్ నిర్మాణం పిపిపి మోడల్ లో చేపడుతున్నామని కాంట్రాక్ట్ అవార్డు కూడా పూర్తయిందని తెలిపారు 75 రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో మందుల సౌకర్యం కల్పిస్తున్నామని, సిపిఆర్ఎంఎస్ పథకం అందుబాటులో ఉన్నదని వెల్లడించారు. రిటైర్డ్ ఉద్యోగులు 8 లక్షల వరకు మందులను తీసుకునే అవకాశం కూడా కల్పించామని చెప్పారు. టెర్మినల్ బెనిఫిట్స్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇండ్ల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు అంశాన్ని బోర్డులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ సింగరేణి సంస్థని వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులపై అందరిపై ఉందన్నారు.

ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాల వల్ల రాష్ట్రంలోని బొగ్గు గనులను నేరుగా సింగరేణికి కేటాయించకుండా వేలం నిర్వహిస్తున్నారని, దీనివల్ల ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వేలం ప్రక్రియలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి కొన్ని గనులను కోల్పోయిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిని స్వయంగా వేలంలో పాల్గొనేలా ప్రోత్సహించి కొన్ని బొగ్గు బావులను దక్కించుకునేలా చేశామని వెల్లడించారు.

ప్రస్తుతం మార్కెట్లో సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ధర కంటే ప్రైవేట్ సంస్థలు తక్కువ ధరకే బొగ్గును సరఫరా చేస్తున్నాయని, వినియోగదారులు సహజంగానే తక్కువ ధర ఎక్కడ ఉంటే అక్కడ కొనుగోలు చేస్తారని భట్టి వివరించారు. ఈ పరిస్థితి సింగరేణి బొగ్గు అమ్మకాలపై ప్రభావం చూపుతున్నదని అన్నారు. సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షమం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన పది రోజుల్లోగా సింగరేణి పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు సంస్థ సీఎండీ, డైరెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షమానికి పెద్దపీట వేస్తోందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం లేదా సింగరేణి సంస్థపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కేవలం బ్యాంకుల ద్వారానే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. సింగరేణిలో విజయవంతంగా అమలు చేస్తున్న ఈ కోటి రూపాయల బీమా పథకాన్ని, అదే తరహాలో విద్యుత్ శాఖలోని డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్

● ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్

● వారం రోజుల్లో మరో 3వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ● రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రెవెన్యూ, స్టాంప్స్ ? రిజిస్ట్రేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. మంగళవారం నాడు నాంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెస్సా) 2026 డైరీని మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ పదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థలో ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ ప్రజానీకం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదేళ్ల కాలంలో భ్రష్టు పట్టిన రెవెన్యూ వ్యవస్థను ఒక్కో మెట్టు పేర్చుకుంటూ గ్రామ స్థాయి వరకు బలోపేతం చేశామని ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని అయితే ఇవి సరిపోవని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని మంత్రి గారు అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా సాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా గడచిన రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 3500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం జరిగిందని వారం రోజుల్లో మరో మూడువేల మందిని తీసుకోబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తమ ప్రభుత్వం అర్థం చేసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల వల్లే కొంత ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, టిఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్, జగదీష్, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం

● ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి ● సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం సరికాదు

● ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం ● గ్రామీణ తాగునీటి సరఫరాపై మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. "ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి. సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాదు, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామీణ తాగునీటి సరఫరాపై మంగళవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు, ఎస్ఈలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి. సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాదు, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. పంపు సెట్లు పాడైన చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని, చిన్న లోపాల వల్ల పెద్ద సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా వేసవిలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత ఏడాది పకడ్బందీ ప్రణాళికలతో రాష్ట్రంలో తాగునీటి సమస్యలు రాకుండా నియంత్రించగలిగామని మంత్రి గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా రిజర్వాయర్లలో తగినంత నీటి లభ్యత ఉందని, అయితే ఎప్పటికప్పుడు నీటి నిల్వలను అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అదే సమయంలో, కొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది స్వలాభం కోసం అవసరం లేకపోయినా కొత్త బోర్లు వేయాలని ప్రోత్సహిస్తున్నారని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. "అవసరం లేని కొత్త బోర్ల వల్ల డబ్బు, శ్రమ రెండూ వృథా అవుతున్నాయి. దీనిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

మేడారం మహా జాతర దృష్ట్యా తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులను ప్రత్యేకంగా నియమిస్తామని చెప్పారు. ఈ నెల 10వ తేదీన మేడారంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు. జాతర కాలంలో నిరంతరం అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండటం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. మేడారం మహా జాతరకు ఆహ్వానిస్తూ మిషన్ భగీరథ సిబ్బంది తరుపున ఈ ఎన్సీ కృపాకర్ రెడ్డికి మంత్రి సీతక్క ఆహ్వానం పత్రిక ఇచ్చారు.



# కాలుష్యరహిత తెలంగాణే లక్ష్యం

● ఈవీ పాలసీతో విప్లవాత్మక మార్పులు ● జీవో 41 ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహం ఆర్టీసీ ఆధునీకరణకు చర్యలు

● శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాబోయే తరానికి ఆరోగ్యకరమైన, కాలుష్యరహిత జీవితం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పాలసీని అమలు చేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శాసనసభలో ఈవీ పాలసీ, ఆర్టీసీ, వాహన కాలుష్యం, అగ్నిమాపక శాఖపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమగ్రంగా సమాధానమిచ్చారు. ఈవీ పాలసీతో వాహన రంగంలో విప్లవం 150 కిమీ నుంచి 500 కిమీకి పెరిగిన రేంజ్ మంత్రి మాట్లాడుతూ గతంలో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 150 కిలోమీటర్లు మాత్రమే వెళ్లే ఈవీ వాహనాలు, ఇప్పుడు 500 కిలోమీటర్ల సామర్థ్యానికి చేరాయని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు రివ్యూలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈవీ పాలసీ అమలులో భాగంగా ప్రభుత్వం దాదాపు రూ.900 కోట్ల నష్టం వచ్చినప్పటికీ ప్రజల భవిష్యత్తు దృష్ట్యా వెనకడుగు వేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 20% రాయితీ ఈవీ వాహనాల వినియోగం 0.3% నుంచి 2%కు పెరుగుదల ప్రభుత్వ ఉద్యోగులు ఈవీ వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం రాయితీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో ఈవీ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు, పాఠశాల బస్సులు, ఐటీ, ఫార్మా రంగ వాహనాల్లో 2550 శాతం ఈవీలుగా మార్చే విధానం త్వరలో అమలులోకి వస్తుందన్నారు. చార్జింగ్ స్టేషన్ల విస్తరణ కలెక్టరేట్లు, విద్యాలయాలు, టూరిజం ప్రాంతాల్లో ఏర్పాటు చార్జింగ్ స్టేషన్ల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రెడ్కో సంస్థల ద్వారా కలెక్టరేట్లు, కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, విద్యాలయాలు, రెస్టారెంట్లు, టూరిజం స్పాట్లలో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ ఆధునీకరణ ఈవీ బస్సుల దిశగా హైదరాబాద్‌కు 2800 ఎలక్ట్రిక్ బస్సులు తెలంగాణలో ప్రస్తుతం 9 వేలకుపైగా ఆర్టీసీ బస్సులు ఉన్నాయని, పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద ఇప్పటికే 500 ఎలక్ట్రిక్ బస్సులు తిరుగుతున్నాయని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు దశలవారీగా 2800 ఈవీ బస్సులు రానున్నాయని, వరంగల్‌కు 100, నిజామాబాద్‌కు 50 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించనున్నట్లు ప్రకటించారు. డీజిల్ బస్సులను రెట్రోఫిట్ చేసి ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాలుష్యంపై కఠిన చర్యలు ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలపై వేల కేసులు గత 24 నెలల్లో హైదరాబాద్ అర్బన్ పరిధిలో ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని వాహనాలపై 22,340 కేసులు,

పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలపై 28,970 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతో రూ. 6.66 కోట్ల జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు. 15 సంవత్సరాల పైబడిన వాహనాలకు స్క్రాప్ పాలసీ రూ.30 వేల గ్రీన్ ట్యాక్స్ పెంపు 15 సంవత్సరాల పైబడిన వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్‌కు పంపాలని, ఇందుకు ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ వాహనాలు కూడా స్క్రాప్ పాలసీలో భాగమేనన్నారు. అగ్నిమాపక శాఖ బలోపేతం 8861 అగ్ని ప్రమాదాలు 163 మంది మృతి రాష్ట్రంలో 8861 అగ్నిప్రమాదాలు చోటుచేసుకుని రూ.879 కోట్ల ఆస్తి నష్టం, 163 మంది మృతి చెందినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 138 ఫైర్ స్టేషన్లు, 9 ఔట్ పోస్టులు, 544 ఫైర్ వాహనాలు ఉన్నాయని, కొత్తగా 58 అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్ అదుపులో ఉంచే ప్రయత్నం

ఢిల్లీలా మారకూడదనే ఈవీ విధానం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటుతోందని, హైదరాబాద్ ఆ స్థితికి చేరకూడదనే ఉద్దేశంతో ఈవీ, సిఎన్‌జి, ఎల్పీజీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ప్రాధాన్యం రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణంలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు, 35 లక్షల కిలోమీటర్లు, 12 వేల గ్రామాలకు కనెక్టివిటీ కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. కాలుష్యరహిత తెలంగాణే లక్ష్యం ప్రజల సహకారంతో ఈవీ వాహనాల వినియోగాన్ని పెంచి, తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# నిరుద్యోగుల ఉసురు పోసుకోవద్దు

● ల్యాబ్ టెక్నిషన్స్‌కు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి ● 1200 మంది నిరుద్యోగులు వైద్య ఆరోగ్య శాఖా డైరెక్టేట్ ముట్టడి

● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ. ఆర్. కృష్ణయ్య ● వెంటనే వారికి న్యాయం చేయాలనీ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సెలెక్ట్ అయిన ల్యాబ్ టెక్నీషియన్స్ డిమాండ్ ను అమలు చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. వైద్య – ఆరోగ్య శాఖలో సెలెక్ట్ అయిన 1286 ల్యాబ్ టెక్నీషియన్స్ వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 1200 మంది నిరుద్యోగులు కోఠిలోని వైద్య – ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్రంలో 33 జిల్లాల నుంచి భారీ ఎత్తున గుంపులు గుంపులుగా తరలివచ్చారు. డైరెక్టర్ వద్ద ఉదయం 10 గంటలకే కేటాయించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య సెలెక్టెడ్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఉద్దేశించి ప్రసంగిస్తూ సెలెక్ట్ అయిన వారికి వెంటనే పోస్టింగ్స్ ఇవ్వడానికి అధికారులతో మాట్లాడి తొందరగా వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్య – ఆరోగ్యశాఖలో ఒకేసారి భారీ మొత్తంలో 5500 స్టాఫ్ నర్స్ పోస్టులను 1286 ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టులను భర్తీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య – ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహకు అభినందించారు. గతంలో ప్రభుత్వాలు అనేకసార్లు ఉద్యమాలు చేసినప్పటికీ 100 పోస్టులు కూడా భర్తీ చేయలేదు. పెద్ద మొత్తంలో భర్తీ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఒక సంవత్సరం మొత్తం రిక్రూట్ మెంట్ ప్రాసెస్ జరిగింది. చివరకు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ గా పోస్టింగ్స్ ఆగిపోయాయి. ఇప్పుడు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పోస్టింగ్స్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేసిన మొదటి నోటిఫికేషన్ (నెం.03/2024) ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాలది. ఈ ప్రక్రియ ప్రారంభమై దాదాపు ఏడాది గడుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికలని, ఉప ఎన్నికలని, పంచాయతీ ఎన్నికలని... ఇలా ఎన్నో అవాంతరాలు, ఎలక్షన్ కోడ్లు దాటుకుని చివరకు ఎంపిక ప్రక్రియ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సెలింగ్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. కానీ, అన్నీ పూర్తయి ఆఖరి అడుగులో అపాయింట్మెంట్ లెటర్ల (అపోయింట్మెంట్ లెటర్స్) కోసం నెలల తరబడి నిరీక్షించాల్సి రావడం నిరుద్యోగుల తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ముఖ్యంగా దృష్టికి తీసుకురావలసిన విషయం ఏమిటంటే, ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారిలో అత్యధిక శాతానికి పైగా బీసీ మరియు బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేదలే ఉన్నారన్నారు. వీరంతా రోజువారీ కూలి పనులు చేసుకునే కుటుంబాల నుండి, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వర్గాల నుండి కష్టపడి పైకొచ్చినవారే. చేతికి రావాల్సిన ఆర్డర్ కాపీలు రావాల్సిన ఆర్డర్ కాఫీలు రాకపోవడంతో ఆయా కుటుంబాలు కోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయిని ఆవేదన వ్యక్తం చేశారు.

**డైరెక్టర్‌తో చర్చలు** : వైద్య ఆరోగ్య శాఖా డైరెక్టర్ రవీందర్ నాయక్ తో ఆర్.కృష్ణయ్య దాదాపు రెండు గంటలు చర్చలు జరిపారు. డైరెక్టర్ మంత్రితో ఫోన్ లో పలు దపాలు చర్చలు జరిపారు. వచ్చే శనివారంలోగా పోస్టింగ్స్ ఆర్డర్స్ ఇస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, అనంతయ్య, రాందేవ్ మోడీ, రాజేందర్, ప్రవీణ్ ముదిరాజ్, బీసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జి. పద్మ తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ కీర్తిని దశ దిశలా చాటండి

● ప్రపంచంలో మరిన్ని అత్యున్నత శిఖరాలను అధిరోహించండి

● ఆత్మవిశ్వాసంతో హద్దులు దాటుతూ అత్యున్నత శిఖరాలను అధిరోహించడం అసామాన్యం ● ప్రపంచంలోనే రెండో అతిపిన్న వయసు పర్వతారోహకుడు మాస్టర్ కార్తికేయను అభినందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



భారత రాష్ట్రపతిచే బాల్ పురస్కార్ అవార్డు2025 అందుకున్న మాస్టర్ కార్తికేయ్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వద్దకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా శాఖ చైర్మన్ డా. ఎస్.ఎం. రాజేశ్వర్ రావు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాస్టర్ కార్తికేయ్ భారతదేశంలోనే అతి పిన్న వయసులో, అలాగే ప్రపంచంలో రెండవ అతి పిన్న వయసు పర్వతారోహకుడిగా ప్రతిష్టాత్మకమైన సెవెన్ సమ్మిట్స్ ఛాలెంజ్ ను 16 ఏళ్ల వయసులో విజయవంతంగా పూర్తి చేశారనీ వివరించారు. ఆయన 11 ఏళ్ల వయసులోనే తన పర్వతారోహణ ప్రయాణాన్ని ప్రారంభించి, ఈ అసాధారణ విజయాన్ని సాధించేందుకు ఎదురైన కష్టాలు, క్రమశిక్షణ, పట్టుదల గురించి గవర్నర్ కి వివరించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మాస్టర్ కార్తికేయ్ సాధించిన ఈ అసాధారణ విజయాన్ని అభినందిస్తూ, ఆయన ధైర్యసాహసాలు, దృఢ సంకల్పాన్ని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలో మరిన్ని ఉన్నత పర్వతారోహణలు అధిరోహించి దశ దిశలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు. అంచలంచలమైన ఆత్మవిశ్వాసంతో ప్రపంచ హద్దులు దాటుతూ అత్యున్నత శిఖరాలను అధిరోహించడం అసమాన్యమని ప్రశంసించారు. అతిపిన్న వయసులో అత్యున్నత శిఖరాలను అధిరోహించి ప్రపంచంలోనే నంబర్ వన్ గా నిలవాలని సూచించారు. ఆ లక్ష్యం సాధించేవరకు కృషి పట్టుదలతో ముందుకెళ్లాలని గవర్నర్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఇలాంటి ప్రతిభావంతమైన యువ విజయవంతులకు తగిన ప్రోత్సాహం అందించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా శాఖ చైర్మన్ ని ఆదేశించారు. కార్తికేయకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని గవర్నర్ పేర్కొన్నారు.

## వరంగల్ కోట భూములు భారత పురావస్తుశాఖవే

# తక్షణమే ప్రభుత్వం గుర్తించాలి

● సీఎం రేవంత్‌కి కిషన్‌రెడ్డి లేఖ ● కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు (వరంగల్) పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు . కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు . పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట ఎ ఎస్ ఐ అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ఎ ఎస్ ఐ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు . ఇదే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఎ ఎస్ ఐ అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తాము

● గత పాలకుల అశాస్త్రీయ విభజనను సరిదిద్దుతాం

● రాష్ట్ర రెవెన్యూ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లా లను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, దీనివలన ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్టసంఖ్యను ఊహించుకొని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో మంత్రి వర్గం చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా నివేదిక తెప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రీయం తెలంగాణ

# తెలంగాణ సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ

● 2047కు మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యం ● రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయం ● మహిళా సంఘాలను కార్పోరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతున్నాం ● అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ అమలు చేస్తామని, 2047కు మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయం గా పెట్టుకున్నామని, ముఖ్యంగా మహిళా సంఘాలను కార్పోరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతున్నామని అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ గౌరవనీయ సభ ముందు ప్రవేశపెడుతున్న పేపర్, కేవలం ప్రభుత్వ నివేదిక కాదు, రాజకీయ ప్రణాళికా పేపర్ అంతకన్నా కాదు అని డిప్యూటీ సీఎం తెలిపారు ఇది మన పిల్లల భవిష్యత్తుకు ఒక దిశా నిర్దేశం(విజన్ డాక్యుమెంట్), దీని పేరుతెలంగాణ రైజింగ్ 2047అని, గత కొన్ని వారాలుగా, పెట్టుబడిదారుల సదస్సులలో, ప్రణాళికా బోర్డులలో ఈ విజన్ డాక్యుమెంట్ గురించి మాట్లాడే అవకాశం తనకు లభించింది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థికశాస్త్ర విద్యార్థిగా తాను ఉత్పాదకత అంతరం గురించి మాట్లాడాను. ప్రపంచ సమాజానికి ఆతిథ్యమిచ్చే వ్యక్తిగా మన తెలంగాణ ఆతిథ్యం గురించి తాను మాట్లాడాను అని తెలిపారు. కానీ ఈ రోజు, ప్రజల నమ్మకానికి సంరక్షకుడిగా మన ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో నేను మాట్లాడుతున్నానని తెలిపారు. మనం ఒక కీలకమైన మలుపు వద్ద నిలబడి ఉన్నాము అని తెలిపారు. చారిత్రాత్మకంగా, 1991 నుండి ప్రతి దశాబ్దంలో మన ప్రాంతం యొక్క స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రెట్టింపు అయింది. ఈ రోజు మనం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్నాము. కానీ తనను వెంటాడుతున్న, ఈ సభలోని ప్రతి సభ్యుడిని వెంటాడాల్సిన ప్రశ్న ఏమిటంటే? తర్వాత ఏమి జరుగుతుంది?

మనం ఏమీ చేయకపోతే ..మనం యథావిధిగా కొనసాగితే 2047 నాటికి మనం సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. అది గౌరవప్రదంగానే అనిపిస్తుంది. కానీ ఈ రాష్ట్రంలోని ప్రతి రైతును, ప్రతి దళితుడిని, ప్రతి గిరిజనుడిని మరియు ప్రతి మహిళను అభివృద్ధిలోకి తీసుకురావడానికి అది సరిపోదు అన్నారు. 1.2 ట్రిలియన్ డాలర్ల సహజ వృద్ధికి మరియు మనం ఆశించే 3 ట్రిలియన్ డాలర్ల గమ్యానికి మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి, మనకు గతం నుండి ఒక నిర్మాణాత్మక విరామం అవసరం అన్నారు. ఈ పేపర్ ఆ విరామం యొక్క విధానాలను వివరిస్తుంది అని తెలిపారు.

ఈ దార్శనికత వ్యక్తిగత వృద్ధి నమూనా యొక్క కఠినమైన సూత్రాలపై ఆధారపడి ఉంది, ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మనం కేవలం ఎక్కువ మంది కార్మికులను చేర్చితే సరిపోదని ఇది చెబుతుంది అని వివరించారు. మనకు ఒక ఉత్పాదకత షాక్ అవసరం, మేము మాకు ఒక కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము, మా పెట్టుబడి రేటును జీఎస్‌డీపీ లో 52%కి పెంచడం. దీని కోసం మనం మూలధనాన్ని నియంత్రించే రాష్ట్రం నుండి దానిని ఉత్ప్రేరకపరిచే రాష్ట్రంగా మారాలి అని తెలిపారు. దేశీయ పొదుపులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు మొదటిసారిగా, మా స్టార్టప్‌ల కోసం ఆవిష్కరణలలోని నష్టాన్ని తగ్గించడానికి ఒక ప్రత్యేక ఫండ్ ఆఫ్ ఫండ్స్ మిశ్రమం ద్వారా మేము దీనిని సమీకరిస్తున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. క్యూర్ – ప్యూర్ – రేర్: చాలా కాలంగా, భారతదేశంలో అభివృద్ధి అంటే నిర్లక్ష్య సముద్రంలో శ్రేష్ఠత ద్వీపాలు అని అర్థం. హైదరాబాద్ అభివృద్ధి చెందుతుండగా, మారుమూల జిల్లాలు పైనుండి కిందకు వచ్చే ఆర్థిక ప్రయోజనాల కోసం ఎదురుచూడటం మనం చూస్తున్నాము. ఈ పత్రం ఆ నమూనాను పక్కకు పెడుతుంది అన్నారు.

**రాష్ట్రానికి కొత్త ప్రాదేశిక భౌగోళిక శాస్త్రాన్ని పరిచయం చేస్తున్నాం**

తాము రాష్ట్రానికి కొత్త ప్రాదేశిక భౌగోళిక శాస్త్రాన్ని పరిచయం చేస్తున్నాం అని భట్టి విక్రమార్క అన్నారు. (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) , ఓఆర్ఆర్ లోపల, మేము నికర-జీరో, సేవల ఆధారిత మహానగరాన్ని నిర్మిస్తాము అని తెలిపారు. ఇక్కడ 30,000 ఎకరాల అద్భుతం అయిన భారత్ ఫ్యూచర్ సిటీ ఉంది, ఇది ఏఐ నగరం మరియు ఆరోగ్య నగరాన్ని కలిగి ఉంటుంది అన్నారు. పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ ఓఆర్ఆర్ మరియు రీజినల్ రింగ్ రోడ్ మధ్య, మేము తయారీ ఇంజిన్‌ను నిర్మిస్తాము. ఇక్కడే కర్మాగారాలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు బ్లూ-కాలర్ ఉద్యోగాలు వృద్ధి చెందుతాయి అన్నారు. రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ ద్వారా రీజినల్ రింగ్ రోడ్ దాటి, వ్యవసాయాన్ని జీవనాధార కార్యకలాపంగా పరిగణించడం మానేస్తాము, మేము దానిని అధిక-విలువైన బయో-ఎకానమీగా పరిగణిస్తాము, ఆహార ప్రాసెసింగ్ మరియు పర్యావరణ-పర్యాటక రంగంపై దృష్టి సారిస్తాము అన్నారు. తెలంగాణలో ఎక్కడ ఒక బిడ్డ జన్మించినా, అవి ప్రపంచ ఆర్థిక కేంద్రానికి 180 నిమిషాలలోపు ఉంటాయి అన్నారు. మానవ మూలధనం: జర్మన్ మోడల్, భవనాలు దేశాలను నిర్మించవు, ప్రజలు అలా చేస్తారు. పరిశ్రమ నిరంతరం తమకు ఉద్యోగాలు ఉన్నాయని చెబుతుంది, కానీ మన యువతకు ఆ ప్రత్యేక నైపుణ్యాలు లేవు. ఈ పత్రం ఒక సమూల మార్పును ప్రతిపాదిస్తోంది అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయంతో, మేము జర్మన్ డ్యూయల్-సిస్టమ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్‌ను అవలంబిస్తున్నాము అన్నారు . విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చోవడం మాత్రమే కాదు వారు 3 నుండి 4 రోజులు షాప్ ఫ్లోర్‌లో మరియు 1 నుండి 2 రోజులు తరగతిలో గడుపుతారు. మేము డిగ్రీలు నుండి కాంపిటెన్సీకి మారుతున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంకా, ఆరోగ్య ఖర్చును జీఎస్‌డీపీ లో 8%కి పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఎందుకంటే అనారోగ్య శ్రామిక శక్తి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను నిర్మించదు అన్నారు. ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశం కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా మార్చడం. మేము స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వడం మాత్రమే కాదు; మేము ఆ సంఘాలను కార్పొరేట్ సంస్థలుగా మారుస్తున్నాము అన్నారు. వారికి వ్యక్తిగత క్రెడిట్ స్కోర్‌లను అందించడానికి మేము వారి తిరిగి చెల్లింపు చరిత్రను డిజిటలైజ్ చేస్తున్నాము, మారుమూల గ్రామంలోని ఒక మహిళ బంజారా హిల్స్‌లోని వ్యాపారవేత్త లాగా మూలధనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది అన్నారు. సబ్సిడీ ద్వారా కాకుండా, ఎంటర్‌ప్రైజ్ ద్వారా కోటి మంది మహిళలు లక్షాధికారులు కావాలని మేము కోరుకుంటున్నాము అన్నారు.

2047 విజన్ డాక్యుమెంట్ పై చర్చించడానికి ప్రతిపక్ష సభ్యులను, నా సహచరులను ఆహ్వానిస్తున్నాను. మీరు ఆలోచన చేయండి, విశ్లేషించండి, మెరుగైన సూచనలు సలహాలు ఇవ్వండి అన్నారు. తాను గ్లోబల్ సమ్మిట్ లో చెప్పినట్టుగా ఇది ఒక స్థిరమైన ప్రభుత్వ ఉత్తర్వు కాదు, ఇది ఒక సజీవ వేదిక అన్నారు.

2014లో సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో, మనం రాజకీయ తెలంగాణ కలను సాకారం చేసుకున్నామని, 2024లో, సంపన్న తెలంగాణ కోసం మనం ఒప్పందంపై సంతకం చేద్దాం అని ఆ దిశగా ముందుకు సాగుదాం అని భట్టి విక్రమార్క అన్నారు.

బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షున్ని సత్కరించిన

# ఏపీ బీజేపీ నేత కిలారు దిలీప్



ఏపీ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలంలో భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబిన్ ను ఏపీ బీజేపీ నాయకులు కలిశారు. ఆయననును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రాజకీయపరిస్థితులపై చర్చించటం, వారిద్వారా అనేక సలహాలు తీసుకోవటం జరిగింది. ఈ కలయికలో కిలారి దిలీప్ తో పాటుతో అల్ ఇండియా మీడియా ఇంచార్జి అనిల్ బాలూని కూడా ఉండటం ఎంతో ఆనందదాయకంగా ఉందని కిలారు దిలీప్ అన్నారు. చిన్నప్పటి నుండి కష్టపడి బిజెపిని అంచెలంచలుగా ఎదిగి జాతీయ బిజెపి కార్యనిర్వాక అధ్యక్షులుగా నియమితులు కావడం అభినందనీయం అన్నారు.

## జీహెచ్ఎంసీ డివిజన్స్ విభజనపై బీజేపీ పోరాటం

జీహెచ్ఎంసీ నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు సమావేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో డివిజన్లో విభజన అస్తవ్యస్తంగా చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన మంగళవారం జీహెచ్ఎంసీ పరిధిలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ వార్డుల విస్తరణ అంశం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అభ్యంతరాలపై.. అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యాచరణపై ఎన్. రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్.గౌతమ్ రావు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సహా పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి మూటలు మోయడం తప్ప ఏం తెలియదు

● జనగామ ఆత్మీయ సభలో కేటీఆర్ నిప్పులు

● రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి చెప్పు ధూళితో సమానం అని మండిపాటు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచులను సన్మానించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఏమీ తెలియదని, ఆయనకు కేవలం మూటలు మోయడం తప్ప వేరే ఏమీ రాదని ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన రాహుల్ గాంధీని, నిరుద్యోగులను నమ్మించి వంచించినందుకు నడిబజార్లో ఉరితీయాలని ఘాటుగా విమర్శించారు. మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రికి ఏం తెలవదు.. మూటలు మోసుడు తప్ప ఇంకేమీ తెలవదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణను 60 సంవత్సరాల పాటు రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ దుర్మార్గాన్ని, తెలంగాణకు చేసిన ద్రోహాన్ని తన దీక్షతో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ సాధించిన కేసీఆర్ గారి పైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

కేసీఆర్‌ను ఉరివేయాలి అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మరోసారి ప్రస్తావించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి భాషలోనే మరోసారి సమాధానం ఇచ్చారు. ఇంటింటికి నీళ్లు ఇచ్చినందుకు, అమ్మలక్కలకు ఆసరా పెన్షన్లు ఇచ్చినందుకు, ముసలివారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పెన్షన్‌ను 10 రెట్లు పెంచినందుకు, రైతన్నలకు రైతుబంధు ఇచ్చినందుకు, రైతు భీమా ఇచ్చినందుకు, సాగునీటి ప్రాజెక్టులు కట్టి దేశంలోనే పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపినందుకు, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌కు ఉరివేయాలని రేవంత్ రెడ్డి అంటున్నాడా అని కేటీఆర్ ప్రశ్నించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశాడని ఆరోపించారు. మరి రాహుల్ గాంధీ అనే హౌలా గాడిని నడిబజార్లో ఉరి తీయాలని వ్యాఖ్యానించారు.మొదటి సంవత్సరమే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీ అనే హౌలా గాడి మాటలు విని ప్రతి ఒక్క నిరుద్యోగి విద్యార్థులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించారని అన్నారు. చదువుకున్న విద్యార్థులను, నిరుద్యోగులను మోసగారి మాటలతో రెచ్చగొట్టిన రాహుల్ గాంధీ అనే హౌలాగాడిని ఉరితీయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎకరానికి రైతుబంధు 15,000 ఇస్తానని, రైతులతో పాటు కౌలుదారులకు రైతుబంధు ఇస్తానని, ప్రతి పంటకు 500 రూపాయలు అదనపు బోనస్ చెల్లిస్తానని చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే ముఖం లేని రేవంత్ రెడ్డి, ఆడబిడ్డలకు నెలకు 2500 ఇవ్వలేని రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని అంటున్నాడని విమర్శించారు. కనీసం తులం బంగారం అయినా ఆడబిడ్డలకు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలు పుస్తెలతాడు తాకట్టు పెట్టి బతికే పరిస్థితి వచ్చిందని అన్నారు.నదులపై, తెలంగాణపై కనీస అవగాహన లేని హౌలా గాడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్‌కు నీళ్ల గురించి రేవంత్ రెడ్డి పాఠాలు చెప్తున్నాడని ఎద్దేవా చేశారు. గోదావరి ఎక్కడుందో రేవంత్‌కు తెలియదని, భాక్రా నంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్తున్నాడని వ్యాఖ్యానించారు. తెలంగాణను 60 ఏళ్ల పాటు రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ చరిత్రను మర్చిపోయి రేవంత్ మాట్లాడుతున్నారని, ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

## ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం

● మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

● ఆ పథకం అట్టర్ ప్లాఫ్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజలు వలసలు పోయింది గత కాంగ్రెస్ పాలనలోనేనని ఆరోపణలు చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు శ్రీనివాస్‌గౌడ్. జూరాల ప్రాజెక్టు పూర్తి చేశారంటే.. అది బీఆర్ఎస్ పుణ్యమేనని చెప్పుకొచ్చారు.స్వల్ప నీటి లభ్యత ఉన్న జూరాల వద్దని 306 టీఎంసీల నీటి లభ్యత ఉన్న శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సోర్సుగా మార్చామని స్పష్టం చేశారు. పాలమూరు లిఫ్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాము ప్రయత్నించామని చెప్పుకొచ్చారు. ఈ విషయం కాంగ్రెస్ నేతలకు కనిపించటం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. అన్ని రాజకీయ పార్టీ నేతలతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను సందర్శిద్దామని పేర్కొన్నారు. తమ హయాంలో చేసింది తప్పని తేలితే రాజకీయాల నుంచి వైదొలగుతామని సవాల్ విసిరారు.వంద కిలోమీటర్ల దూరం బ్యాక్ వాటర్ ఉన్న సోర్సే ముఖ్యమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా ఉండాలంటే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పదిశాతం పనులు పూర్తి చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి భేషజాలానికి పోవద్దని కోరారు. కాంగ్రెస్ సర్కార్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే తాము పోరాటం చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

**ఆ పథకం అట్టర్ ప్లాఫ్: లక్ష్మారెడ్డిఆ**

నారాయణపేట - కొడంగల్ -ముఖ్తల్ఎత్తిపోతల పథకం అట్టర్ ప్లాఫ్ అని..ప్రజాధనం వృథానేనని మాజీమంత్రి లక్ష్మారెడ్డి విమర్శలు చేశారు. 47 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదంతో పాటు తక్కువ నీటి లభ్యత కారణంగానే జూరాల నుంచి పాలమూరు లిఫ్టును శ్రీశైలానికి మార్చినట్లు తెలిపారు. ఉన్న ఆయకట్టుకు నీరు ఇవ్వలేని జూరాల నుంచి కొత్త ప్రాజెక్టుకు నీళ్లు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసత్యాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. ఇలాంటి సీఎం, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ తెలంగాణ రాష్ట్రంలో ఉండటం ప్రజల దౌర్భాగ్యమని విమర్శలు చేశారు. హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పని నిరూపిస్తే తాము కాంగ్రెస్‌కు మద్దతిస్తామని సవాల్ విసిరారు. తాము అధికారంలోకి వచ్చి ఉంటే ఆరునెలల్లో పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్సులతో కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపణలు చేశారు.




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ నేతృత్వంలో మంగళవారం ఈహెచ్ఎస్ సీఈఓ ఉదయ్ కుమార్ ను, అలాగే టీ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను కలిసి ఉద్యోగుల ఆరోగ్య పథకం , విధానాలను అమలు చేయండని విన్నవించారు. అలాగే కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వారి ముందు ఉంచారు. వీటిలో

## ఉద్యోగుల ఆరోగ్య పథకం, విధానాలను అమలు చేయండి

● ఈహెచ్ఎస్ సీఈఓ ఉదయ్ కుమార్‌కు వినతి ● ప్రభుత్వ పరంగా సహకారం అందించండని టీ పీసీసీ చీఫ్‌కు విన్నపం

ప్రభుత్వము ప్రతి ఆరు నెలలకొకసారి డీఏ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ పెండింగ్‌లో ఉన్న డీఏ ను విడుదల చేయడం లేదన్నారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉపసమితి ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, దీన్నీ వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు మార్లు తమతో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని వారు ఫిర్యాదు చేశారు. దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ స్కీం వెంటనే అమలు చేసి, ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇటీవల పెండింగ్ బిల్లులపై రూ. 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, వాస్తవ అవసరం రూ. 1,500 కోట్లుపైగా ఉంటుందని, . రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయన్నారు. మిగిలిన మొత్తం విడుదల చేసి రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. 2010 సంవత్సరం కంటే ముందుగా నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి టెట్ (టీఈటీ) అర్హత పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన నుండి మినహాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఈ కొత్త సంవత్సరంలో అయినా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇలా చేయడం ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రభుత్వంఉద్యోగుల సంబంధాలు మరింత బలపడేలా చేస్తుందని మారం రవీందర్ , ముజీబ్ హుస్సేనీలు విన్నవించారు. ఈ కార్యక్రమములో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ కస్తూరి పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి



హైదరాబాద్: కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. తెలంగాణ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు."ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నా యి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలి" వెంకట రమణారెడ్డి అన్నారు.

పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇవ్వాలి: పాల్వాయి హరీశ్‌బాబు త్రీవీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వ ప్రోత్సహించాలని మరో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తు న్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్‌లో వేగం పెంచిన డీసీసీ

● పటిష్ట పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెస్ వ్యూహం

● జీహెచ్ఎంసీ ఎన్నికల దృష్ట్యా పునాదిస్థాయిలో బలోపేతానికి చర్యలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ) ఎన్నికలకు ముందు పునాదిస్థాయి కార్యకర్తల చొరవకు ప్రాధాన్యం ఇచ్చేందుకు, మెరిట్ ప్రాతిపదికన నాయకత్వ బాధ్యతలు కల్పించేందుకు, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) పునః వ్యవస్థీకరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ వేగవంతం చేసింది. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా, పీసీసీ పరిశీలకులు మొహమ్మద్ జావీద్ మరియు సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల వంటి కీలక పదవుల అభ్యర్థులతో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సమావేశాలు హైదరాబాద్ డీసీసీ పరిధిలోని ముఖ్యమైన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల సమక్షంలో జరిగాయి: చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, యాకుత్‌పురా, చార్మినార్ మరియు మలక్‌పేట. మీడియాతో మాట్లాడుతూ ఖాలిద్ సైఫుల్లా, త్వరలోనే హైదరాబాద్ డీసీసీకి కొత్త టీమ్‌ను ప్రకటించనున్నట్టు తెలిపారు. గతంలో జరిగిన నామినేషన్ ప్రాతిపదికన నియామకాలకు బదులుగా, ఈసారి పార్టీ పారదర్శకతతో కూడిన సంప్రదింపుల ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన తెలిపారు. "ఇది నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడమే కాదు, అన్ని స్థాయిల్లోనూ సరైన వ్యక్తులను ఎంపిక చేయడంపై దృష్టిపెడుతోంది," అని ఆయన అన్నారు.

హైదరాబాద్ డీసీసీ పదవుల కోసం ప్రారంభించిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ జనవరి 4న ముగిసింది. పాతబస్తీ అంతటా కార్యకర్తల నుంచి విస్తృత స్పందన వచ్చినట్టు ఖాలిద్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతున్నందుకే ఈ ఉత్సాహం కనిపిస్తోందని ఆయన చెప్పారు. డీసీసీ ఇప్పుడు జిహెచ్ఎంసీ ఎన్నికల కోసం సన్నాహాలు ప్రారంభిస్తోందని, డీసీసీ పరిధిలోని 44 వార్డుల స్థాయిలో త్వఅబశ్రీశ్రీరఅబశ్రీశ్రీలోనే కార్యాచరణ ప్రారంభమవుతుందని తెలిపారు.

త్వరలోనే వ్యూహాత్మక సమావేశం కూడా నిర్వహించనున్నారు. పాతబస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాథమిక విజయాలను హైలైట్ చేస్తూ, ఖాలిద్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత ఫైన్ రైస్ పంపిణీ వంటి పథకాల ద్వారా 70 శాతం పైగా ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు."భూమిపై మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో కనిపించని నిజమైన పాలనను ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్నారు," అని ఆయన అన్నారు.

పాతబస్తీలో జరుగుతున్న మెట్రో రైల్ పనులు కూడా అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకాన్ని పెంచాయన్నారు. ఓటర్లను గెలుచుకోవడం మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలతో కూడిన పాలనకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని ఖాలిద్ స్పష్టం చేశారు. "పాతబస్తీని దశాబ్దాల పాటు నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు వాస్తవిక అభివృద్ధి కనిపిస్తోంది. ఇది ప్రారంభం మాత్రమే," అని ఆయన పేర్కొన్నారు. డీసీసీ కార్యదర్శుల తుది జాబితాను దరఖాస్తుల పరిశీలన అనంతరం విడుదల చేస్తామని ఖాలిద్ తెలిపారు. ఎంపిక ప్రక్రియలో మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీలకు తగిన ప్రాధాన్యం కల్పించబడుతుందని, ఇది ఏఐసీసీ పరిశీలకుల సిఫార్సుల ప్రకారమేనని స్పష్టం చేశారు.

# సిత్ భారత్‌తో పేదరిక నిర్మూలన జరుగుతుంది


● రూ.60 వేల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయగలిగాం

● వచ్చే రెండేళ్లలో శాస్త్రీయ గనులను మూసివేసే ప్రతిపాదన ఉంది ● రాంచీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోల్ మేనేజ్‌మెంట్ నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ హాస్టల్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బొగ్గు శాఖకు సంబంధించి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షతన రెండు రోజుల పాటు చింతన్ శిబిర్ కార్యక్రమం మానేసర్ లో జరిగింది. బొగ్గు రంగం పనితీరు, తీసుకొస్తున్న సంస్కరణలు, సంస్థాగతంగా తీసుకురావల్సిన మార్పులు వంటి వాటిపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రసంగించారు. చింతన్ శిబిర్ లో భాగంగా అన్ని పీఎస్‌యూల పని తీరు మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సంస్కరణల గురించి ఫలవంతమైన చర్చ జరిగింది. ఎప్పటికప్పుడు సబ్సిడరీలు వార్షిక ప్రణాళికతో పాటు 2030 నాటికి ఏం సాధించాలనే దానిపై కూడా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రి విజన్ కు అనుగుణంగా ఒక ప్రణాళికాబద్ధంగా అందరమూ కలిసి ముందుకు వెళ్లాలన్నారు. దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం బొగ్గు రంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం. ఈ సంస్కరణలు క్షేత్ర స్థాయిలో అమలు కావాలి. అప్పుడే వికసిత భారత్ లక్ష్యాలను మనం చేరుకునే అవకాశం ఉంటుంది. మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. సబ్సిడరీలు ఆయా సంస్థలను బలోపేతం చేసేందుకు యాక్షన్ ప్లాన్‌తో ముందుకు రావాలి. కోల్ గ్యాసిఫికేషన్ విషయంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. వచ్చే రెండేళ్లలో భారీ సంఖ్యలో శాస్త్రీయంగా గనులను మూసివేయాలి. ఇందుకోసం సంబంధిత అధికారులు, కలెక్టర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలి. వచ్చే రెండేళ్లలో భారీ సంఖ్యలో గనులను మూసివేసి గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కేందుకు కృషి చేయాలి. మన బొగ్గు రంగం సమాజానికి అందిస్తున్న సేవల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో, దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్ ను పరిశీలించి వాటిని అనుసరించే ప్రయత్నం చేయాలి. కంపెనీల ఎదుగుదల, కార్మికుల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేయాలన్నారు. ప్రతి సబ్సిడరీ వద్ద ప్రతి మైన్‌కు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఉండాలి. హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్ తో ఎలా పనిచేయాలో ఆలోచించాలి. దీనిపై సబ్సిడరీలు సరైన సూచనలు చేయాలన్నారు. 2026 చివరి వరకు ఏం చేయాలనే దానిపై సునిశిత విమర్శ చేసుకోవాలి. సరైన యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలి. నష్టాలు చవిచూస్తున్న మైన్స్‌పై దృష్టి తగ్గించి..




ఎక్కువ ఉత్పత్తి, ఎక్కువ లాభం జరిగే వాటిపై దృష్టి సారించాలి. రెవెన్యూ షేరింగ్‌పై.. ప్రైవేట్ కంపెనీలతో మాట్లాడాలి. మైనింగ్ యాక్టివిటీ ప్రారంభమయ్యేందుకు పడుతున్న 7 ఏళ్ల సమయాన్ని తగ్గించేందుకు ఎలా తగ్గించాలనే దానిపై ఆలోచన చేయాలి. సబ్సిడరీ వారీగా మేధోమథనం జరగాలన్నారు. గనుల తవ్వకంలో పరికరాల వినియోగాన్ని పెంచేందుకు మెరుగైన ప్రణాళిక, పర్యవేక్షణ ద్వారా ఆపరేషనల్ లోపాలను తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దు. కఠినమైన భద్రతా ప్రమాణాలు, పర్య వేక్షణ బాధ్యతలను బలోపేతం చేయాలి. 'జీరో యాక్సిడెంట్స్' లక్ష్యంగా పనిచేయాలి. పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేయాలన్నారు. దేశీయ ఉత్పత్తి పెరుగుదల, మెరుగైన లాజిస్టిక్స్ కారణంగా బొగ్గు దిగుమతులు గణనీయంగా తగ్గాయి. దీంతో రూ.60 వేల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయగలిగాం. ఈ సందర్భంగా రాంచీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోల్ మేనేజ్‌మెంట్ లో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ హాస్టల్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా, కోలిండియా లిమిటెడ్ చైర్మన్, కోలిండియా సబ్సిడరీల సీఎండీలు, బొగ్గు శాఖ అధికారులు హాజరయ్యారు.





## స్వయం సమృద్ధి దిశగా భారత్.!

భారతదేశ వ్యవసాయ రంగంలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్ అవతరించడం మన దేశ ఖ్యాతిని చాటిచెబుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, భారతదేశ వరి ఉత్పత్తి 150.18 మిలియన్ టన్నులకు చేరుకోగా, చైనా 145.28 మిలియన్ టన్నుల వద్ద నిలిచింది. ఈ ఘనత సాధించడం వల్ల భారత్ ఇప్పుడు విదేశీ మార్కెట్లకు భారీగా బియ్యాన్ని ఎగుమతి చేసే స్థితికి చేరుకుంది. ఈ సందర్భంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 రకాల మెరుగైన విత్తనాలను కూడా మంత్రి ఆవిష్కరించారు. వీటిలో 122 రకాల ధాన్యాలు, ఆరు రకాల పప్పుధాన్యాలు, 13 రకాల నూనెగింజలతో పాటు చెరకు, పత్తి, జూట్ మరియు పొగాకు రకాలు కూడా ఉండటం విశేషం. ఈ అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలు నేరుగా రైతులకు చేరినప్పుడే వ్యవసాయ రూపురేఖలు మారుతాయని, తద్వారా పప్పుధాన్యాలు మరియు నూనెగింజల ఉత్పత్తిలో కూడా స్వయం సమృద్ధి సాధించవచ్చని మంత్రి ఆకాంక్షించారు.

దేశం ఇటువంటి అద్భుతమైన వృద్ధిని సాధిస్తున్న తరుణంలో, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడం కోసం భవిష్యత్తు ప్రణాళికలు చాలా ముఖ్యం. రాబోయే కాలంలో ఆహార భద్రతను నిర్ధారించడానికి సాగు విస్తీర్ణం పెంచడమే కాకుండా, పండించిన పంటను భద్రపరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ముఖ్యంగా కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు మరియు రవాణా సౌకర్యాలను గ్రామ స్థాయి నుంచే బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల రైతులు పండించిన పంట వృధా కాకుండా నేరుగా వినియోగదారులకు చేరుతుంది. అలాగే దేశంలో నిరుపయోగంగా ఉన్న బంజరు భూములను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి అభివృద్ధి చేయడం వల్ల ఆధునిక వ్యవసాయ పద్ధతులు అమల్లోకి వస్తాయి. ఈ భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా దేశీయ అవసరాలు తీరడమే కాకుండా ఎగుమతుల ద్వారా విదేశీ ఆదాయం కూడా పెరుగుతుంది.

వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం నేటి కాలంలో అత్యవసరం. డ్రోన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు మరియు సెన్సార్ల సహాయంతో పంటల పెరుగుదలను పర్యవేక్షించడం ద్వారా తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలను పొందవచ్చు. అలాగే నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి. మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల భూమి నిస్సారం కావడమే కాకుండా పర్యావరణానికి కూడా హాని కలుగుతుంది. దీనికి బదులుగా సేంద్రీయ ఎరువులు మరియు శాస్త్రవేత్తలు రూపొందించిన వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలను ప్రోత్సహించాలి. నీటి సంరక్షణ కోసం సూక్ష్మ సేద్యం మరియు తుంపర సేద్యం వంటి పద్ధతులను అవలంబించడం ద్వారా ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి. ఈ సమగ్రమైన మార్పుల ద్వారానే భారతదేశం ప్రపంచ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలవడమే కాకుండా, తన కోట్లాది జనాభాకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించగలదు.

భారతదేశం వరి ఉత్పత్తిలో అగ్రస్థానానికి చేరుకోవడం ఒక గొప్ప ఆరంభం మాత్రమే, కానీ ఈ ప్రగతిని నిలబెట్టుకోవడానికి మరియు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి మరిన్ని నిర్మాణాత్మక చర్యలు అవసరం. దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, కేవలం వరి మాత్రమే కాకుండా పప్పుధాన్యాలు మరియు నూనెగింజల సాగులో కూడా ఇదే స్థాయి వృద్ధిని సాధించాల్సి ఉంది. దీనికోసం శాస్త్రవేత్తలు రూపొందించిన వాతావరణ మార్పులను తట్టుకోగల విత్తనాలను మారుమూల గ్రామాల్లోని ప్రతి రైతుకు చేరవేయడం అత్యంత కీలకం. అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల వినియోగం ద్వారా తక్కువ భూమిలో ఎక్కువ ఆహారాన్ని పండించే దిశగా అడుగులు వేయాలి. దీనివల్ల పెరుగుతున్న గృహ అవసరాలకు భూమిని కేటాయించినా, మిగిలిన వ్యవసాయ భూముల్లో జనాభాకు సరిపడా పంటలను పండించడం సాధ్యమవుతుంది. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా మరియు గిడ్డంగుల వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించాలి. ప్రస్తుతం రైతులు పండించిన పంటలో గణనీయమైన భాగం సరైన నిల్వ సౌకర్యాలు లేక వృధా అవుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రతి మండల కేంద్రంలో శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా నిరుపయోగంగా పడి ఉన్న బంజరు భూములను మరియు సాగుకు వీలులేని ప్రాంతాలను కార్పొరేట్ సంస్థలకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా వాటిని సారవంతమైన భూములుగా మార్చవచ్చు. కార్పొరేట్ సంస్థలు తమ వద్ద ఉన్న అపారమైన పెట్టుబడి మరియు సాంకేతికతను ఉపయోగించి ఈ భూముల్లో పెద్ద ఎత్తున సాగు చేపట్టడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా దేశ ఆహార ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది.

వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం రావాల్సిన అవసరం ఎంతో ఉంది. కృత్రిమ మేధస్సు మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికతలను ఉపయోగించి నేల స్వభావాన్ని, తేమను మరియు పంటలకు సోకే చీడపీడలను ముందుగానే గుర్తించవచ్చు. డ్రోన్ల ద్వారా ఎరువులు మరియు పురుగుమందులను చల్లడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా రసాయనాల వినియోగం కూడా తగ్గుతుంది. రసాయన ఎరువుల అతి వినియోగం వల్ల నేల సారం దెబ్బతినడమే కాకుండా పండించిన పంటల్లో విషతుల్యాలు చేరుతున్నాయి. కాబట్టి సహజ ఎరువులు మరియు జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తూ భూసారాన్ని కాపాడాలి. తక్కువ ఎరువులతో ఎక్కువ నాణ్యమైన పంటను పొందే విధంగా రైతులను చైతన్యపరచాలి. ఈ విధంగా సాంకేతికత, మౌలిక సదుపాయాలు మరియు ప్రకృతి సిద్ధమైన పద్ధతులను మేళవించడం ద్వారా భారతదేశం ప్రపంచానికి 'ఆహార ధాన్యాగారం'గా శాశ్వతంగా నిలిచిపోతుంది. వ్యవసాయ రంగంలో భారత్ సాధిస్తున్న ఈ విజయాలను సుస్థిరం చేయాలంటే ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ మరియు నాణ్యత ప్రమాణాలపైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రపంచ మార్కెట్లలో భారతీయ బియ్యానికి మరియు ఇతర ఆహార ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలను అందుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం పంట కోత అనంతర సాంకేతికతలను మెరుగుపరచాలి. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే క్రమంలో జరిగే నష్టాన్ని తగ్గించడానికి ఆధునిక రైస్ మిల్లులు మరియు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. కేవలం ముడి ధాన్యాన్ని ఎగుమతి చేయడం కంటే, దానిని విలువల ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విదేశాలకు పంపడం ద్వారా దేశానికి ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. మరోవైపు దేశీయ అవసరాల దృష్ట్యా, పప్పుధాన్యాలు మరియు నూనెగింజల ఉత్పత్తిలో మనం ఇంకా ఇతర దేశాలపై ఆధారపడటం ఒక సవాలుగా ఉంది. దీనిని అధిగమించేందుకు వరి సాగు చేసే కొన్ని ప్రాంతాలను ఈ ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించేలా రైతులను ప్రోత్సహించాలి. పంట మార్పిడి పద్ధతిని అమలు చేయడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా, పప్పుధాన్యాల సాగు వల్ల నేలలో నత్రజని శాతం సహజంగా పెరుగుతుంది. దీనివల్ల రసాయన ఎరువుల అవసరం క్రమంగా తగ్గుతుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాల వల్ల భవిష్యత్తులో వచ్చే కరువులు లేదా అకాల వర్షాల ప్రభావాన్ని తగ్గించి, స్థిరమైన దిగుబడిని పొందడం సాధ్యమవుతుంది. చివరగా, వ్యవసాయాన్ని ఒక లాభదాయకమైన వ్యాపారంగా మార్చడానికి డిజిటల్ విప్లవాన్ని రైతు ముంగిటకు తీసుకెళ్లాలి. ఈ-నామ్ వంటి వేదికల ద్వారా రైతులు తమ పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే సౌకర్యాన్ని మరింత సులభతరం చేయాలి. సాంకేతికత మరియు కార్పొరేట్ పెట్టుబడుల కలయికతో బంజరు భూములు పచ్చని పొలాలుగా మారితే, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సాగించే ఈ వినూత్న వ్యవసాయ ప్రయాణం భారతదేశాన్ని ప్రపంచ వ్యవసాయ పటంలో తిరుగులేని శక్తిగా నిలబెడుతుంది. మన రైతుల కష్టం, శాస్త్రవేత్తల మేధస్సు మరియు ప్రభుత్వ ముందుచూపు కలగలిసి దేశాన్ని ఆహార భద్రతలో అగ్రగామిగా ఉంచుతాయి.

# పెట్టుబడులలో నంబర్ వన్‌గా ఏ.పీ

- చంద్రబాబు అనుభవం... లోకేష్ ఆలోచనలు కలగలుపు
- దేశ పారిశ్రామిక పటంలో అగ్రస్థానంలో నిలుస్తున్న ఏపీ
- బ్యాంక్ ఆఫ్ బరోడా ఫోర్బ్స్ ఇండియా గణాంకాలతో సుస్పష్టం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ లతో అభివృద్ధి శరవేగం
- విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం




**వాసంశెట్టి సుభాష్**
**కార్మికశాఖమంత్రి**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలపడంలో ఒకరేమో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అయితే మరొకరు మ్యాన్ ఆఫ్ యాక్షన్. వారే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడైతే మరొకరు ఆయన తనయుడు ,యువ మంత్రి నారా లోకేష్ .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. అనుభువం, మిజున్ కలిుసినుప్పుడు అభివృద్ధి ఎలా ఉయిటుయిదో ఆయిధ్రుప్రుదేుశ్ మరోుసారి నిరూుపియిచియిది. రాుజుకీయ ఉద్దయిడుుడు, సీఎం చయిద్రుబాుబు నాుయుుడు తన సుుదీర్ఘ అనుుభయితో.. యువమంత్రి నారా లోకేష్ ఆలోచనలకనుగుణంగా సయిక్షుభయిలో ఉన్న రాుష్ట్రాున్ని అతి తక్కువ కాులయిలోునే దేశ పాురిుశ్రాుమిక పటయిలో అగ్రుస్థానయిలో నిలిుపాురు. పాురిుశ్రాుమిుకుమేత్తుల్లో భరోుసా నియిపి 'ఇన్వెుస్టుమెయిట్ డెుస్టినేుషుుఉ ఆఫ్ ఇయిడియా'గా తీర్చిుదిద్దారు. సయిక్షుమం అంటే కేుములం పథుకాల పయిపిుణీ కాదు, సంపద సృష్టి అని నిరూుపిుస్తున్నారు. ప్రుతి గడుపుకు ఫలాుులు చేుర్చాులున్న దృుక్పుథయితో.. నవ్యాయిధ్ర ప్రుదేుశ్ుఅబ్రీశ్రీుపు నిర్మిుస్తున్నారు. పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. పెట్టుబడులను ఆకర్షించడంలో అగ్రరాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.


. బ్యాంక్ ఆఫ్ బరోడా తాజాగా విడుదల చేసిన నివేదిక, ఫోర్బ్స్ ఇండియా వెల్లడించిన గణాంకాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

చంద్రబాబు,లోకేష్ లు తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని చెప్పాలి. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించడమనేది తండ్రీతనయుల తపన వల్లే సాధ్యమవుతున్నది.ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి, వ్యూహాత్మక పనితీరు అద్వితీయం.

2026 ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల డేటాను పరిశీలిస్తే.. దేశం మొత్తానికి వస్తున్న పెట్టుబడులలో సింహభాగం ఆంధ్రప్రదేశ్ ఖాతాలోకే చేరుతోంది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రతిపాదిత పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ వాటా ఏకంగా 25.3 శాతంగా నమోదైంది. అంటే, భారతదేశంలోకి పెట్టుబడి రూపంలో వస్తున్న ప్రతి నాలుగు రూపాయలలో ఒక రూపాయికి పైగా ఒక్క ఏపీకే వస్తోంది. ఇది సామాన్యమైన విషయం కాదు. ఒకప్పుడు గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ జాబితాలో ఆధిపత్యం చెలాయించేవి. కానీ నేడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వాటా 25.3 శాతం ఉండగా, ఒడిశా 13.1శాతం, మహారాష్ట్ర 12.8శాతం, తెలంగాణ 9.5శాతం, గుజరాత్ 7.1శాతం పెట్టుబడులను ఆకర్షించాయి. రెండో స్థానంలో ఉన్న ఒడిశా (13.1%), మూడో స్థానంలో ఉన్న పారిశ్రామిక దిగ్గజం మహారాష్ట్ర (12.8%) కంటే ఏపీ దాదాపు రెట్టింపు వాటాను కలిగి ఉండటం గమనార్హం. ఇక పొరుగున ఉన్న తెలంగాణ (9.5%), ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ (7.1%) ఏపీ దరిదాపుల్లో కూడా లేకపోవడం ఏపీ సాధించిన ప్రగతికి నిదర్శనం.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న విజనరీ ఇమేజ్, పెట్టుబడిదారుల్లో ఆయన పట్ల ఉన్న నమ్మకం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీని ముందుకు తీసుకెళ్లిన చంద్రబాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మంత్రంతో పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తున్నారు.మరోవైపు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవ కూడా ఈ విజయానికి కీలక కారణం. దావోస్ వేదికగా జరిగిన ఒప్పందాలు కావచ్చు, అమెరికా పర్యటనల్లో దిగ్గజ కంపెనీలతో జరిపిన చర్చలు కావచ్చు.. లోకేశ్ దూకుడు పెట్టుబడుల వరదకు ద్వారాలు తెరిచింది. పెట్టుబడిదారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, అనుమతుల్లో జాప్యం లేకపోవడం, ప్రభుత్వాధినేతలే స్వయంగా చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలు కార్పొరేట్ వర్గాల్లో భరోసాను నింపాయి.

పెట్టుబడిదారులు గుజరాత్, మహారాష్ట్రలను కాదని ఏపీ వైపు మొగ్గు చూపడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉంది. ఎగుమతులు, దిగుమతులకు అనువైన ఓడరేవులు ఏపీ సొంతం. ఇది లాజిస్టిక్స్ పరంగా కంపెనీలకు పెద్ద ఊరట. ఏపీ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్ గా అవతరిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీలు రిలయన్స్, అదానీ వంటి బడా సంస్థలను ఆకర్షిస్తున్నాయి. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన భూమి, నీరు సమృద్ధిగా ఉండటం మరో సానుకూల అంశం. నూతన ప్రభుత్వం తీసుకువచ్చిన పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు



రెడ్ కార్పెట్ పరుస్తోంది. ఇన్సెంటివ్స్ విషయంలో స్పష్టత ఇవ్వడం కలిసొచ్చింది. గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ఇప్పటికే పారిశ్రామికంగా సంతృప్త స్థాయికి చేరుకున్నాయనే వాదన ఉంది. అక్కడ భూ సేకరణ క్లిష్టంగా మారడం, ట్రాఫిక్, కాలుష్య సమస్యలు వంటివి కొత్త పెట్టుబడులకు అవరోధంగా మారుతున్నాయి. మరోవైపు తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర ప్రాంతాలకు పరిశ్రమల విస్తరణ ఆశించినంతగా జరగకపోవడం, రాజకీయ అనిశ్చితి వంటి అంశాలు ఆ రాష్ట్ర వాటా 9.5 శాతానికి పరిమితం కావడానికి కారణమయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతుల ప్రక్రియలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా చెప్పాలి.. ముఖ్యంగా ఓడరేవుల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్, విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులపై ప్రభుత్వం పెట్టిన దృష్టి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. తయారీ రంగం, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక వసతుల రంగాల్లో దేశీయంతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులు భారీగా ఏపీ వైపు తరలివస్తున్నాయి. పెట్టుబడిదారులతో మంత్రి నారాలోకేష్ నిరంతరం నిర్వహిస్తున్న చర్చలు, స్పష్టమైన విధాన దిశ, పాలనలో పారదర్శకత ఈ ప్రవాహానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి.కేవలం కాగితాల మీద ఒప్పందాలే కాకుండా, గ్రౌండ్ లెవెల్ లో పనులు మొదలయ్యేలా చూడటంలో ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ఫలితాలను ఇస్తోంది. ఫోర్బ్స్ నివేదిక ఏపీ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచింది. ఈ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చితే.. రానున్న రోజుల్లో లక్షలాది ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రంలో సమూల మార్పులు తథ్యం.

ఏదేమైనా వచ్చే ప్రతి పెట్టుబడి కేవలం గణాంకంగా కాకుండా, క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, ప్రజలకు ఆదాయ అవకాశాలుగా మారాలి. దీర్ఘకాలిక భాగస్వామ్యాలు, యువతకు ఉపాధి కల్పన ప్రాధాన్యతా దిశగా రాష్ట్రంలో ప్రస్తుతం విద్య, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో లోకేష్ మార్క్ స్పష్టంగా కనిపిస్తున్నది.

# ట్రంప్ నిరంకుశత్వరౌ ప్రపంచ ప్రజాస్వామ్యానికి చరమగీతమా?

- రిజర్వేషన్ పరిమితిని అధిగమించి అనూహ్య విజయాలు
- అణచివేతకు ప్రతిఘటన, బహుజన పునరాగమన శంఖారావం
- ఎన్నికల రాజకీయ చరిత్రలో ఒక సామాజిక విప్లవం
- స్వాభిమానం సత్తా ఏపాటిదో చాటిన బడుగు జనం
- బీసీ ఎస్సీ ఎస్టీ బలగాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి దిశగా అడుగులు

**తేజస్విని**
**హైదరాబాద్**

నేటి మారుతున్న ప్రపంచ క్రమంలో, అమెరికా అగ్రరాజ్య హోదాను కేవలం రక్షణ కోసం కాకుండా, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి ఒక సాధనంగా మారుతోంది. గతంలో దౌత్యపరమైన ఆంక్షలు లేదా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే పద్ధతి ఉండేది, కానీ ప్రస్తుత ట్రంప్ పరిపాలనలో cఅమెరికా ప్రథమంc అనే నినాదం కాస్తా cఅమెరికా ఆధీనంc అనే దిశగా సాగుతోంది. వెనిజులాలో జరిగిన సైనిక చర్య నుండి గ్రీన్‌లాండ్ వంటి ప్రాంతాలపై చూపిస్తున్న ఆధిపత్యం వరకు, ప్రతి అడుగు ఒక శక్తివంతమైన సామ్రాజ్యవాద విస్తరణను సూచిస్తోంది. ఇది కేవలం ఒకటి రెండు దేశాలకు పరిమితం కాకుండా, ఆసియా నుండి యూరోప్ వరకు ఉన్న అనేక సార్వభౌమ దేశాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ కొత్త తరహా విదేశీ విధానం ప్రపంచ ప్రజాస్వామ్య పునాదులను కదిలిస్తోంది. బలహీనంగా ఉన్న దేశాల వనరులను స్వాధీనం చేసుకోవడం, వ్యూహాత్మక ప్రాంతాలను మ్యాప్‌ల ద్వారా తమవిగా ప్రకటించుకోవడం వంటి చర్యలు అంతర్జాతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న మరియు మధ్యతరహా దేశాలు ఇప్పుడు అమెరికా తదుపరి అడుగు ఎటువైపు ఉంటుందో అని భయాందోళనలకు గురవుతున్నాయి. ఇది ఒక కొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువల కంటే సైనిక బలమే ప్రధానమని నమ్మే ఒక ప్రమాదకరమైన ధోరణిని ప్రపంచవ్యాప్తం చేస్తోంది. అమెరికా అనుసరిస్తున్న ప్రస్తుత విదేశీ విధానాలు మరియు వివిధ దేశాలపై ట్రంప్ ప్రభుత్వం చూపిస్తున్న ఆధిపత్య ధోరణి గురించి మరింత లోతైన వివరణ ఇక్కడ ఉంది.

**వెనిజులా: వ్యూహాత్మక సైనిక దాడి, సంపూర్ణ నియంత్రణ ని** వెనిజులాలో అమెరికా చేపట్టిన చర్యలు అంతర్జాతీయ సమాజంలో పెను సంచలనాన్ని సృష్టించాయి. జనవరి 2026లో అమెరికా కమెండోలు నిర్వహించిన మెరుపు దాడిలో అధ్యక్షుడు నికోలస్ మదురోను మరియు ఆయన భార్యను బంధించి నేరుగా అమెరికాకు తరలించడం అనేది ఒక స్వతంత్ర దేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా తుడిచిపెట్టడమే. మదురోపై గతంలోనే ఉన్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా అభియోగాలను వాడుకుని, అమెరికా తన సైనిక శక్తిని ప్రయోగించి అక్కడ ఒక పెద్ద రాజకీయ మార్పును తీసుకువచ్చింది. ఈ దాడి వెనుక అసలు లక్ష్యం వెనిజులాలోని అపారమైన చమురు నిక్షేపాలు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశంగా వెనిజులాను తమ ఆధీనంలో ఉంచుకోవడం ద్వారా, అమెరికా ప్రపంచ ఇంధన మార్కెట్‌ను శాసించాలని చూస్తోంది. అంతేకాకుండా, దక్షిణ అమెరికాలో రష్యా మరియు చైనాలకు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన వెనిజులాను దెబ్బతీయడం ద్వారా, ఆ శత్రు దేశాల ప్రభావాన్ని ఈ ప్రాంతం నుండి పూర్తిగా తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అక్కడ అమెరికా పర్యవేక్షణలో పరిపాలన సాగుతోంది, ఇది ఆ దేశ ప్రజాస్వామ్య అస్తిత్వాన్ని ప్రమాదంలో పడేసింది.

**క్యూబా:• ఆర్థిక అణిచివేత –పరోక్ష హెచ్చరికలు :** క్యూబా గత ఆరు దశాబ్దాలుగా అమెరికాకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ సిద్ధాంతాలతో నిలబడింది. కానీ నేడు, వెనిజులా నుండి వస్తున్న రాయితీ చమురు మరియు ఆర్థిక సాయం నిలిచిపోవడంతో క్యూబా అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ బలహీనతను ట్రంప్ ప్రభుత్వం ఒక అవకాశంగా తీసుకుంది. క్యూబాను ఒక cవిఫల దేశంcగా ముద్రవేసి, ఆ దేశం తన పద్ధతులను మార్చుకోకపోతే లేదా అమెరికాకు లొంగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది.

అమెరికా తన సముద్ర మార్గాలను ఉపయోగించి క్యూబాపై నౌకాదళ దిగ్బంధనాన్ని విధిస్తోంది. క్యూబాలోని కమ్యూనిస్ట్ వ్యవస్థను కూల్చివేసి, అక్కడ తమకు అనుకూలమైన పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రవేశపెట్టడం అమెరికా ఉద్దేశం. cఫ్లోరిడా తీరానికి అతి దగ్గరగా ఉన్న ఈ దేశం మాకు ముప్పుc అనే వాదనతో ట్రంప్ అక్కడ ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ సమతుల్యతను దెబ్బతీస్తోంది.

**గ్రీన్‌లాండ్: మ్యాప్ వివాదం ,భూభాగ స్వాధీన ప్రయత్నాలు :** గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి సామ్రాజ్యవాదానికి పరాకా : ష్టగా నిలిచింది. సోషల్ మీడియాలో గ్రీన్‌లాండ్‌కు అమెరికా జెండా రంగులు వేసి cత్వరలోc అని పోస్ట్ చేయ డం ద్వారా, అమెరికా ఆ భూభాగాన్ని ఆక్రమించుకోవాలనే తన ఉద్దేశాన్ని బహిరంగంగా ప్రకటించింది. డెన్మార్క్ ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి, cగ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదుc అని స్పష్టం చేసినప్పటికీ, ట్రంప్ తన ప్రయత్నాలను ఆపలేదు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలపడం లేదా దానిని తన గుప్పిట్లోకి తీసుకోవడం ద్వారా ఆర్కిటిక్ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆయన భావిస్తున్నారు.

గ్రీన్‌లాండ్‌లో ఉన్న అపారమైన లిథియం మరియు ఇతర అరుదైన ఖనిజాలు అమెరికా సాంకేతిక రంగానికి ఎంతో కీలకం. వీటితో పాటు, రష్యా మరియు చైనా దేశాలు ఆర్కిటిక్ మహాసముద్రం ద్వారా తమ నౌకలను పంపకుండా అడ్డుకోవడానికి గ్రీన్‌లాండ్ ఒక గొప్ప సైనిక స్థావరంగా ఉపయోగపడుతుంది. ఒక దేశానికి చెందిన భూభాగాన్ని బలవంతంగా లేదా ఆర్థిక ఒత్తిడితో తీసుకోవాలనుకోవడం అంతర్జాతీయ నియమాలను అపహాస్యం చేయడమే.

**కొలంబియా,పనామా: తదుపరి లక్ష్యాలు :** కొలంబియాలో పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలను అమెరికాతన ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకుంటోంది. అక్క డ మాదక ద్రవ్యాల నియంత్రణ సరిగ్గా జరగడం లేదని సాకుగా చూపి, వెనిజులా తరహాలోనే సైనిక జోక్యం చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. ఇది కొలంబి యా సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేయడమే. తమ మాట వినని నాయ కులను మార్చడానికి అమెరికా చేస్తున్న ఈ ప్రయత్నాలు లాటిన్ అమెరికా దేశాల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. మరోవైపు, పనామా కాలువపై తిరిగి పూర్తి అధికారం సంపాదించాలని అమెరికా పావులు కదుపుతోంది. ప్రపంచ వ్యాపార మార్గాల్లో కీలకమైన పనామా కాలువను తమ అదుపులోకి తీసుకుంటే, చైనా వంటి దేశాల వ్యాపారాలను అడ్డుకోవచ్చని ట్రంప్ వ్యూహం. ఈ విధంగా దౌత్యపరమైన చర్చల కంటే బెదిరింపులు మరియు సైనిక బలప్రదర్శన ద్వారా దేశాలను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకే ముగింపు పలుకుతోంది.

**మెక్సికో: సరిహద్దు గోడ నుండి సైనిక హెచ్చరికల వరకు :** అమెరికా పొరుగు దేశమైన మెక్సికో విషయంలో ట్రంప్ వైఖరి గతంలో కంటే మరింత కఠినంగా మారింది. సరిహద్దుల్లో గోడ నిర్మించడమే కాకుండా, మెక్సికో లోపల ఉన్న డ్రగ్ కార్టెల్స్‌ను (మాదక ద్రవ్యాల ముఠాలను) అంతం చేయడానికి అమెరికా సైన్యాన్ని పంపిస్తామని ఆయన బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ఇది మెక్సికో యొక్క సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేయడమే. మెక్సికో ప్రభుత్వం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఆర్థిక ఆంక్షల ద్వారా ఆ దేశాన్ని లొంగదీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యల వల్ల ఉత్తర అమెరికా ఖండంలో ఒక విధమైన అభద్రతా భావం నెలకొంది. మెక్సికో నుండి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించడం ద్వారా, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి తన షరతులకు లొంగేలా ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఇది కేవలం భద్రతా పరమైన చర్య మాత్రమే కాదు, పొరుగు దేశాలపై తన పూర్తి ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నం.

**_నడా: 51వ రాష్ట్రంగా ప్రకటన** అమెరికాకు అత్యంత నమ్మకమైన మిత్రదేశంగా పేరున్న_నడాకు కూడా ట్రంప్ నుండి హెచ్చరికలు తప్పడం లేదు._నడా ప్రధాని తమ వాణిజ్య నిబంధనలకు అంగీకరించకపోతే,_నడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటామని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ సమాజంలో సంచలనం సృష్టించాయి. ఇది ఒక దేశం యొక్క స్వతంత్ర ఉనికిని గేలి చేయడమే కాకుండా, మిత్రదేశాల మధ్య ఉండాల్సిన దౌత్య గౌరవాన్ని మంటగలుపుతోంది.

_నడాలోని సహజ వనరులు మరియు నీటి నిల్వలపై కన్నేసిన అమెరికా, ఆ దేశాన్ని ఒక స్వతంత్ర దేశంలా కాకుండా తన ఆర్థిక అవసరాలను తీర్చే ఒక విభాగంలా చూడటం ప్రారంభించింది. ఈ విధమైన ధోరణి వల్ల దశాబ్దాలుగా ఉన్న మైత్రి దెబ్బతిని, ఉత్తర అమెరికాలో కొత్త రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యే అవకాశం ఉంది.ట్రంప్ ప్రభుత్వ విదేశీ విధానాల్లోని నిరంకుశ పోకడలు కేవలం పశ్చిమ దేశాలకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ఈ ధోరణి ప్రపంచ దేశాల సార్వభౌమాధికారాన్ని ఎలా దెబ్బతీస్తుందో మరిన్ని వివరాలతో ఇక్కడ విశ్లేషించబడింది.

**•ఆసియా దేశాలపై పరోక్ష ఒత్తిడి :** ఆసియా ఖండంలో చైనా ఎదుగుదలను అడ్డుకోవాలనే లక్ష్యంతో, ట్రంప్ ప్రభుత్వం ఫిలిప్పీన్స్, తైవాన్ మరియు దక్షిణ కొరియా వంటి దేశాలను తన రక్షణ గొడుగు కిందకు తెచ్చుకుంటోంది. అయితే, ఇది కేవలం రక్షణ మాత్రమే కాదు, ఆ దేశాల విదేశీ విధానాలను అమెరికా నియంత్రించే స్థాయికి చేరుకుంది. తమ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలను నిర్మించడానికి అంగీకరించని పక్షంలో, ఆ దేశాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని నిలిపివేస్తామని బెదిరించడం ద్వారా ఒక రకమైన పరోక్ష నియంత్రణను అమెరికా సాధిస్తోంది.

ముఖ్యంగా తైవాన్ విషయంలో, రక్షణ కవచం ఇస్తామనే నెపంతో ఆ దేశంలోని కీలకమైన చిప్ (సెమీకండక్టర్) పరిశ్రమలపై అమెరికా పట్టు సాధించాలని చూస్తోంది. ఇది ఆయా దేశాల ఆర్థిక స్వతంత్రతను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకునే ఈ దేశాలు, అమెరికా ఆదేశాలను పాటించకపోతే వెనిజులాకు పట్టిన గతే పడుతుందనే భయాందోళనలో ఉన్నాయి.

**•ఆఫ్రికా ,మధ్యప్రాచ్యం: సహజ వనరుల వేట :** ఆఫ్రికా ఖండంలోని ఖనిజ సంపద కలిగిన దేశాలపై కూడా ట్రంప్ కన్ను పడింది. లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాలు ఉన్న దేశాలలో అమెరికా అనుకూల ప్రభుత్వాలను స్థాపించడానికి పరోక్షంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో మధ్యప్రాచ్యంలో చమురు కోసం జరిగిన యుద్ధాల తరహాలోనే, ఇప్పుడు ఆఫ్రికాలో ఖనిజాల కోసం రాజకీయ



అస్థిరతను సృష్టించే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా ఇతర అరబ్ దేశాలను తన దారిలోకి తెచ్చుకోవడం అమెరికా వ్యూహం. ఒకవేళ ఏ దేశమైనా అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, ఆ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించడం లేదా అక్కడి విపక్షాలకు మద్దతు ఇచ్చి ప్రభుత్వాన్ని పడగొట్టడం వంటి పద్ధతులను ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా అస్థిరతను పెంచుతోంది.

**అంతర్జాతీయ సంస్థల నిర్వీర్యం:** ఈ నిరంకుశ చర్యల వల్ల ఐక్యరాజ్యసమితి మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రాముఖ్యత తగ్గుతోంది. అమెరికా తన ప్రయోజనాల కోసం అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేయడం వల్ల, ఇతర దేశాలు కూడా అదే బాట పట్టే ప్రమాదం ఉంది. ఇది ప్రపంచాన్ని cబలవంతుడిదే రాజ్యంc అనే అడవి చట్టం వైపు నడిపిస్తోంది. ఒక దేశం తన సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కోల్పోవడం ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు.

**ప్రపంచం ఎలా గళం విప్పాలి?** ఈ నిరంకుశ పోకడలను అడ్డుకోవడానికి: ప్రపంచ దేశాలు మౌనం విడాలి. కేవలం అమెరికాపై ఆధారపడకుండా, ఐరోపా, ఆసియా మరియు ఆఫ్రికా దేశాలు కలిసి ఒక బహుళ ధ్రువ ప్రపంచాన్ని నిర్మించుకోవాలి. వెనిజులా లేదా గ్రీన్‌లాండ్ వంటి దేశాల విషయంలో జరుగుతున్న అన్యాయాలపై అంతర్జాతీయ వేదికలపై గట్టిగా నిరసన తెలపాలి. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, దేశాల స్వయం నిర్ణయాధికారంలో కూడా ఉండాలని ప్రపంచం చాటి చెప్పాలి.

డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని అమెరికా తీసుకుంటున్న ఈ చర్యలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కొత్త మరియు ప్రమాదకరమైన అధ్యాయాన్ని తెరిచాయి. వెనిజులా అధ్యక్షుడిని బంధించడం, గ్రీన్‌లాండ్ భూభాగాన్ని తమదిగా ప్రకటించుకోవడం, లేదా మిత్రదేశాలను సైతం బెదిరించడం వంటివి కేవలం రాజకీయ వ్యూహాలు మాత్రమే కావుబీ అవి అంతర్జాతీయ చట్టాలను మరియు దేశాల సార్వభౌమాధికారాన్ని తుడిచిపెట్టే చర్యలు. cఅగ్రరాజ్యం ఏది చేసినా చెల్లుతుందిc అనే ధోరణి ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న దేశాల్లో అభద్రతా భావాన్ని పెంచుతోంది. ఇది ప్రజాస్వామ్య విలువలకు చరమగీతం పాడుతూ, సైనిక బలం మరియు ఆర్థిక ఒత్తిడి ద్వారా పాలించే నిరంకుశత్వానికి మార్గం సుగమం చేస్తోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు మౌనం వీడటం అత్యంత ఆవశ్యకం. అమెరికా యొక్క ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవడానికి ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలను పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది. దేశాలు తమ స్వయం నిర్ణయాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రాంతీయ కూటములను బలోపేతం చేసుకోవాలి. కేవలం అమెరికా ప్రయోజనాల కోసం ప్రపంచ శాంతిని పణంగా పెట్టడం సమంజసం కాదు. స్వేచ్ఛ, సమానత్వం మరియు పరస్పర గౌరవం ప్రాతిపదికన నడిచే అంతర్జాతీయ వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రపంచ నాయకులు, మేధావులు మరియు పౌర సమాజం ఏకమై పోరాడాలి. లేనిపక్షంలో, మానవజాతి దశాబ్దాల పాటు కష్టపడి నిర్మించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థ అస్తమించే ప్రమాదం ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు
గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# స్టాక్ మార్కెట్ సూచీలు నష్టంతో ముగింపు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండో రోజు వరుసగ నష్టంతో ముగిశాయి. రిలయన్స్ షేర్లకు 4%, ట్రెంట్ షేర్లకు 8% వరకు నష్టమయ్యింది. రష్యా చమురు దిగుమతి నేపథ్యంలో వచ్చిన వార్తలతో రిలయన్స్ షేర్లపై ఒత్తిడి ఏర్పడింది, కంపెనీ దీన్ని ఖండించినప్పటికీ ఇంట్రాడేలో షేర్ 5% వరకు నష్టపోయింది. ట్రెంట్ షేర్లు క్యూ3 ఆదాయ అంచనాలు తగలకుండా రూ.4055 వద్ద 8.46% తగ్గాయి.

సెన్సెక్స్ ఉదయం 85,331.14 వద్ద ప్రారంభమై రోజంతా ట్రేడ్‌లో కొనసాగింది. ఇంట్రాడేలో కనిష్ఠం 84,900కు తాకిన సూచీ చివరికి 376.29 పాయింట్ల నష్టంతో 85,063.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 71.60 పాయింట్ల నష్టంతో 26,178.79 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.16 వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితుల్లో బ్రెంట్ క్రూడ్ 61.84 డాలర్లు, బంగారం 4,449 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతోంది. మార్కెట్లో ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టాప్ లూజర్లుగా ఉన్నా, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్తాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఎస్‌బీఐ, టీసీఎస్ టాప్ గెయినర్లుగా ఉన్నాయి. మొత్తం దృశ్యం ద్వారా చెప్పాలంటే, అంతర్జాతీయ ఉద్రిక్తతల కారణంగా దేశీయ మార్కెట్లలో ప్రధాన షేర్లపై అమ్మకాలు పెరిగి సూచీలు నష్టంతో ముగిశాయి.

# కేనన్ టంగ్‌స్టెన్ టోటల్‌అజిలిటీ ప్రారంభం

Canon
Delighting You Always

కేనన్ ఇండియా టంగ్‌స్టెన్ టోటల్‌అజిలిటీని భారత మార్కెట్లో పరిచయం చేసింది, ఇది స్మార్ట్ డాక్యుమెంట్ ప్రాసెసింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా వెలికితీసే సామర్థ్యం, ఆర్‌పీఏ ఆటోమేషన్, ఇన్వాయిస్ ప్రాసెసింగ్, రియల్-టైమ్ విశ్లేషణలు కలిపి అంతర్గత ప్రాసెస్‌లను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్ అధిక సాంకేతికతతో, పెద్ద మొత్తంలో డాక్యుమెంట్-ఇంటెన్సివ్ వర్క్‌ఫ్లోలను డిజిటల్ విధానంలో మార్చి సంస్థలకు సమర్థత, ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పెంచుతుంది. టోటల్‌అజిలిటీ ప్లాట్‌ఫామ్ అనిర్వచనీయ డేటాను నిర్మిత సమాచారంగా మార్చి, వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా బిఎఫ్ఎస్ఐ రంగంలో, కేవైసీ, ఆదాయ పత్రాల నుండి డేటాను స్వీకరించి, అనుమతులను రూట్ చేసి, లోన్ ప్రాసెసింగ్‌ను ఆటోమేట్ చేయడం ద్వారా సమయం తగ్గించడమే కాకుండా, రిస్క్ అసెస్‌మెంట్‌ను కూడా బలోపేతం చేస్తుంది. ఈ విధానం వ్యాపారానికి గణనీయమైన ఆర్ఓఐని అందిస్తుంది.

ప్లాట్‌ఫారమ్‌లో అతి ఆధునిక ఏఐ/యంత్రం లెర్నింగ్ సామర్థ్యాలు ఉన్నాయి, ఇవి డాక్యుమెంట్లలోని సమాచారాన్ని వేగంగా వెలికితీస్తూ, వ్యాపార నిర్ణయాలను త్వరితంగా తీసుకోవడంలో సహాయపడతాయి. 'లో-కోడ్' యూజర్ ఇంటర్‌ఫేస్ వల్ల చిన్న కోడింగ్ మాత్రమే అవసరమవుతుంది, వ్యాపార యూజర్లు స్వతంత్రంగా పనులు అమలు చేయగలుగుతారు, ఐటీ ఆధారాన్ని తగ్గిస్తుంది. టోటల్‌అజిలిటీ ఇప్పటికే _నాన్ మరియు అనుమతి పొందిన భాగస్వాముల ద్వారా అందుబాటులో ఉంది. సంస్థలు తమ ప్రస్తుత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సులభంగా ఇంటిగ్రేట్ చేసుకోవచ్చు మరియు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ ప్రయాణం మొత్తం సమగ్ర సపోర్ట్ పొందవచ్చు. ఇది సంస్థలకు వర్క్‌ఫ్లోలను పూర్తిగా ఆటోమేట్ చేసి, సమర్థత, ఖచ్చితత్వం, మరియు ఆపరేషనల్ ఎక్సలెన్స్‌ను పెంచే మార్గాన్ని అందిసుం

# ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026




ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026 ప్రతిష్ఠాత్మకంగా ఘోఘ్లా బీచ్‌లో ప్రారంభమై, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 2,100 మంది పాల్గొంటున్నారు. ఈ గేమ్స్ జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతాయి. డివన్షైచ్ ఉ డిడి యొక్క యుటి ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఇండియా మరియు నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్ సాంకేతిక పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

ఈసారి 1,100కి పైగా క్రీడాకారులు ఆరు మెడల్ స్పోర్ట్స్‌లో ఉ బీచ్ వాలీబాల్, బీచ్ సాకర్, బీచ్ సెపాక్ టాక్రా, బీచ్ కబడ్డీ, పెన్కాక్ సిలాట్, ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ఉ పోటీ పడతారు. మల్లాఖంబ్ మరియు తగ్ ఆఫ్ వార్ నాన్-మెడల్ ఈవెంట్స్‌గా ఉంటాయి. 32 గోల్డ్ మెడల్స్ కోసం పోటీ జరుగుతుంది. ఈ గేమ్స్ కొత్త టాలెంట్‌ను గుర్తించడంలో, అభివృద్ధి చేయడంలో మరియు భారత క్రీడల పరిధిని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రధానమంత్రి మోడీ చెప్పినట్టు, బీచ్ మరియు కోస్టల్ స్పోర్ట్స్ శారీరక సహనం, మానసిక బలం, నిరంతర పరిస్థితులలో ప్రదర్శన సామర్థ్యం అవసరం. ఈ గేమ్స్ ద్వారా ఆవిర్భవిస్తున్న విభాగాలు కు ప్రాధాన్యం కల్పించి, యువ క్రీడాకారుల కోసం కొత్త మార్గాలు సృష్టించబడ్డాయి. ఘోఘ్లా బీచ్ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన ప్రదేశంగా ఉండడం, క్రీడలు మరియు పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేస్తూ క్రీడా ప్రదర్శనలతో సామాజిక అవగాహనను పెంచుతుంది.

మొదటి రోజు బీచ్ సాకర్, పెన్కాక్ సిలాట్ క్వార్టర్ ఫైనల్స్ మరియు ఇతర ఈవెంట్స్ ప్రారంభమయ్యాయి. దాద్రా ఉ నగర్ హవేలీ మరియు డామన్ ఉ డయ్యూ టీమ్ 15-1తో హిమాచల్ ప్రదేశ్ పై విజయం సాధించింది. కేరళ డిఫెండింగ్ ఛాంపియన్లు గా 15-2తో కర్ణాటకను ఓడించింది. మొదటి రెండు గోల్డ్ మెడల్స్ పెన్కాక్ సిలాట్ తుంగల్ పురుషులు మరియు మహిళలు విభాగాల్లో ఈరోజు నిర్ణయించబడతాయి. ఈ గేమ్స్ ద్వారా భారత క్రీడల మౌలిక వసతులు, యువత క్రీడా అవకాశాలు, సమగ్ర అభివృద్ధి సాధించబడతాయి.

# క్యాలిఫోర్నియా బాదం: శరీర బరువు నియంత్రణకు సహాయం

california almonds
Almond Board of California

యూగోవ్ సర్వే ప్రకారం, భారతీయులలో 7 మంది లో 10 మంది క్యాలిఫోర్నియా బాదం శరీర బరువు నియంత్రణలో సహాయపడతుందని భావిస్తున్నారు. కొత్త సంవత్సరంలో ఆరోగ్య మరియు ఫిట్‌నెస్ లక్ష్యలను సాధించడంలో బాదం కీర్తి పొందింది.

సర్వే 16 నగరాల్లో నిర్వహించబడింది, ఇందులో 92% మంది ఆరోగ్యం మరియు పోషణపై మక్కువ చూపారు, 51% మంది రోజువారీ వ్యాయామం చేస్తారు, 63% మంది బరువు నియంత్రణ ప్రయత్నాల్లో పాల్గొన్నారు.

సర్వే ప్రకారం, భారతీయులలో 40% మంది ప్రతిరోజూ బాదం తింటారు, 30% మంది ఉదయం తినడం అలవాటు, 22% మంది బ్రేక్‌ఫాస్ట్‌లో చేర్చారు. 43% మంది ప్రతి నెల బాదం కొనుగోలు చేస్తే, 44% మంది వారానికి లేదా పది రోజులకు ఒకసారి కొంటారు. 30% మంది నానబెట్టి లేదా నానబెట్టి త్రువుతూ తినడం ఇష్టపడతారు, 25% మంది రా బాదం తినడం ఇష్టపడుతున్నారు.

బాదం ప్రాధాన్యం పోషక విలువలతో సంబంధం కలిగి ఉంది. 52% మంది బాదాన్ని ఆరోగ్య మరియు వెళ్ళింపులో, 41% మంది రోగనిరోధక శక్తి కోసం, 39% మంది ప్రోటీన్ కోసం తీసుకుంటారు. 75% మంది ప్రతిరోజూ అవసరమైన పోషకాలు కోసం, 84% మంది ఆరోగ్యకరమైన ఆహారం అని అంగీకరిస్తారు. 40% మంది క్యాలరీలు లేదా మాక్రోలను కూడా గమనిస్తారు.

బాదం 15 ముఖ్యమైన పోషకాలతో భోజనాలను సమృద్ధి చేస్తుంది. 70% మంది బాదం శరీర బరువు నియంత్రణకు సహాయపడుతుందని భావిస్తున్నారు, 82% మంది రెగ్యులర్‌గా తినడం ద్వారా క్రేవింగ్స్ నియంత్రణ మరియు బరువు నియంత్రణలో మెరుగుదల సాధించారని తెలిపారు.

85% మంది ఇతరులకు బాదం తినాలని సిఫార్సు చేస్తారు. ప్రతిరోజూ ఉదయం లేదా బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించడంలో బాదం సహాయపడుతుంది.

# లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ ఎఫ్డిఎ గుర్తింపు



లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, భారతదేశంలోని వేగంగా ఎదుగుతున్న విభిన్న వ్యాపార సంస్థలలో ఒకటి, 153 ఆర్థోసర్జికల్ ఉత్పత్తుల కోసం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డిఎ) గుర్తింపు పొందడం ద్వారా ఒక కొత్త మైలురాయిని సాధించింది. ఇది భారతీయ వైద్య పరికర తయారీదారుల కోసం కొత్త ప్రమాణాన్ని సృష్టించింది మరియు సంస్థ వైద్య పరికరాలను గ్లోబల్ ప్రమాణాల ప్రకారం ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

సంస్థ యొక్క సిల్వసా తయారీ కేంద్రం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఈ కేంద్రం నాణ్యత నిర్వహణ వ్యవస్థలు, ధృవీకృత ప్రాసెస్‌లు, పూర్తి ట్రేసబిలిటీ, మరియు ఎఫ్డిఎ అంగీకారం కోసం రూపొందించబడిన అనుసరణా ఫ్రేమ్‌వర్క్‌లతో పని చేస్తుంది. ఈ విధంగా, సంస్థ అంతర్జాతీయ మార్కెట్లలో ఎగుమతి కోసం సిద్ధమైన అత్యుత్తమ వైద్య పరికరాలను తయారు చేయడంలో తన దీర్ఘకాలిక కట్టుబాటును చూపిస్తోంది.

ఎఫ్డిఎ గుర్తింపు పొందిన ఉత్పత్తులు విస్తృతమైనవి, వీటిలో ఆర్థోపెడిక్ బ్రేస్‌లు, స్పైన్ మరియు సర్వికల్ సపోర్ట్‌లు, మణికట్టు మరియు మోకాలు బ్రేస్‌లు, కంప్రెషన్ స్టాకింగ్స్, హెర్నియా బెల్ట్స్, సర్జికల్ తర్వాత రీహాబిలిటేషన్ ఉత్పత్తులు, డిజైనర్ ఎలాస్టిక్ బాండేజ్‌లు, శరీరాన్ని మద్దతు చేసే పరికరాలు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. ఇవి సంస్థ యొక్క తయారీ సామర్థ్యాలను, నైపుణ్యాలను, మరియు విభిన్నతను ప్రతిబింబిస్తాయి.

ఈ ఎఫ్డిఎ గుర్తింపు లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్‌కు యునైటెడ్ స్టేట్స్, లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్ వంటి అత్యంత నియంత్రిత అంతర్జాతీయ మార్కెట్లలో ప్రాప్తిని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థ ఆర్థోపెడిక్ పరిష్కారాలను చెల్లుబాటు అయ్యే ధరలో, నియంత్రణకు అనుగుణంగా, ఆసుపత్రులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు సంస్థల సరఫరా విభాగాలతో విస్తరించడానికి సిద్ధంగా ఉంది. యుఎస్ ఆధారిత సహచర సంస్థ లార్డ్స్ మార్క్ గ్లోబల్ ఎల్ఎల్సి ద్వారా, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ భారతీయ వైద్య పరికర తయారీదారుల ప్రత్యేక సమూహంలో చేరింది, భారతదేశం గ్లోబల్ మెడ్టెక్ పరిశ్రమలో తన స్థానం పెంపొందించడంలో కీలకంగా మారింది.

# ట్రెండ్స్ సంక్రాంతి స్పెషల్ శాపింగ్ ఆఫర్





ఆంధ్రప్రదేశ్‌లో ట్రెండ్స్, రీలయన్స్ రిటైల్ ఆధ్వర్యంలో, సంక్రాంతి పండుగను ఫ్యాషన్, సంప్రదాయం మరియు ఆనందంతో జరుపుకునేందుకు "ట్రెండ్స్ సంక్రాంతి స్పెషలు క్యాంపైన్ ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఆఫర్‌లో, రూ. 3,499/- పైగా షాపింగ్ చేసిన కస్టమర్లకు అద్భుతమైన గిఫ్ట్స్ అందుతాయి. "సంక్రాంతి షాపింగ్ ఇప్పుడు మరింత లాభదాయకం." అనే ట్యాగ్‌లైన్ ద్వారా, కస్టమర్లకు పండుగ కొనుగోలు మరింత ఆనందకరంగా, గుర్తుండిపోయేలా చేస్తారు.

ట్రెండ్స్, భారత్‌లో ఫ్యాషన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నంలో ముందంజలో ఉంది. మెట్రోలు, మినీ మెట్రోలు, టియర్ 1, 2 పట్టణాలు సహా దేశవ్యాప్తంగా విస్తరించి, స్టైలిష్, ఇంకా అందుబాటులో ఉన్న ధరల్లో వస్త్రాలు మరియు యాక్సెసరీస్‌ను అందిస్తుంది. కస్టమర్లు ట్రెండ్స్‌లో ఆధునిక, సృజనాత్మక షాపింగ్ అనుభవాన్ని పొందవచ్చు.

ఈ సంక్రాంతి, ట్రెండ్స్‌లో మహిళల, పురుషుల, పిల్లల వస్త్రాలు మరియు ఫ్యాషన్ యాక్సెసరీస్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉంటాయి. పండుగ సమయంలో కుటుంబం మొత్తం కోసం ట్రెండ్స్ ఒకే చోట ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ లోకేషన్లలో ఉత్తమ ఫ్యాషన్ గమ్యస్థానం గా మారుతుంది.

ట్రెండ్స్ 2000+ స్టోర్లతో, 1000+ నగరాలలో 100+ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను మరియు 20 ప్రత్యేక స్వంత బ్రాండ్లను అందిస్తుంది. అవాసా, రియో, ఫిగ్, ఫ్యూజన్, నెట్‌వర్క్, నెట్‌ప్లే, డిఎన్ఎంఎక్స్, పెర్ఫార్మాక్స్‌వంటి బ్రాండ్లు మహిళలు, పురుషులు, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఈ సంక్రాంతి, ట్రెండ్స్ వద్ద కస్టమర్లు సంప్రదాయం, ఫ్యాషన్, విలువను అనుభవిస్తూ కొనుగోలు సంతోషాన్ని పొందవచ్చు.

## థింక్ గ్యాస్ పైప్‌లైన్ పునరుద్ధరణ పూర్తి



అనంతపురంలో శ్రీ నాగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో మరమ్మతుల కోసం అనధికార జెసీబీ ఖననం సమయంలో థింక్ గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతింది. కంపెనీ అత్యవసర ప్రతిస్పందన బృందం వెంటనే ప్రభావిత ప్రాంతాన్ని వేరు చేసి, గ్యాస్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించి ప్రజల భద్రతను కాపాడింది మరియు అసౌకర్యాన్ని తగ్గించింది. థింక్ గ్యాస్ అనంతపుర్ జిల్లాలో గృహాల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ మరియు రవాణా కోసం కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా కోసం బలమైన పైప్‌లైన్ నిర్మాణాన్ని ఏర్పరిచింది. పైప్‌లైన్ మార్గంలో స్పష్టమైన గుర్తింపులు, హెచ్చరికల సైన్‌లు, అత్యవసర సంప్రదింపు బోర్డులు ఉన్నప్పటికీ, ఖననం చేసిన కాంట్రాక్టర్ ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం మరియు ఘటన తరువాత నివేదిక సమర్పించకపోవడం గమనార్హం. ప్రభుత్వ నియమాల ప్రకారం, ఎవరైనా త్రవ్వకం చేయాలనుకుంటే "డయల్ బిఫోర్ యూ డిగు ద్వారా నగర గ్యాస్ సంస్థ లేదా మునిసిపల్ అధికారులు కి ముందే సమాచారం అందించాలి. ఈ ఉల్లంఘన కారణంగా, థింక్ గ్యాస్ బాధ్యులపై అధికారిక ఫిర్యాదు దాఖలు చేసింది.సంస్థ అన్ని కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు, వ్యక్తులు ఈ భద్రతా నియమాలను పాటించమని పునరావృతంగా హెచ్చరిస్తోంది, మరియు త్రవ్వకం ముందు 1800 2022 999 ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచిస్తుంది.

## ఎంజీ విండ్సర్ 2025 భారత నంబర్ వన్




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సంస్థ 2025 సంవత్సరంలో ఎంజీ విండ్సర్ మోడల్‌ను 46,735కు పైగా విక్రయించి భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీగా నిలిపింది. కుటుంబ వినియోగదారుల అవసరాలకు సరిపోయే విస్తృత స్థలం, అధిక సౌకర్యం, ఆధునిక సాంకేతికతతో ఈ వాహనం మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. నెలకు సగటున సుమారు 4,000 యూనిట్ల విక్రయాలతో స్థిరమైన వృద్ధిని సాధించగా, కంపెనీ మొత్తం ఈవీ అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 111 శాతం పెరిగాయి. రెండు బ్యాటరీ ఎంపికలు, దీర్ఘ ప్రయాణ సామర్థ్యం, విలాసవంతమైన అంతర్గత సదుపాయాలతో ఎంజీ విండ్సర్ భారతదేశంలో స్థిరమైన రవాణా దిశగా వినియోగదారులను ప్రోత్సహిస్తున్న ప్రధాన వాహనంగా నిలిచింది.

## మార్కోలైన్స్‌కు భారీ రహదారి ఒప్పందాలు

Markolines


మార్కోలైన్స్ పేవ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ దేశవ్యాప్తంగా రహదారి సంరక్షణ పనుల కోసం మొత్తం పన్నులతో కలిపి పన్నెండు కోట్ల ముప్పై రెండు లక్షల రూపాయలకు పైగా విలువైన కొత్త ఒప్పందాలను సాధించింది. ఈ తాజా ఆర్డర్లతో సంస్థకు అమలులో లేని పనుల నిల్వ మూడు వందల అరవై ఐదు కోట్ల రూపాయలకు మించి చేరింది. వివిధ ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక వసతుల సంస్థల నుంచి వచ్చిన ఈ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది. అధునాతన సాంకేతికత ఆధారిత రహదారి సంరక్షణ పరిష్కారాల్లో తన నైపుణ్యం వల్ల సంస్థపై మౌలిక సదుపాయ అభివృద్ధి సంస్థల విశ్వాసం మరింత పెరిగిందని యాజమాన్యం తెలిపింది. ఈ పనుల ద్వారా రహదారుల దీర్ఘాయువు, భద్రత మరియు నిర్వహణ వ్యయాల సమర్థత మెరుగుపడనున్నాయి.

## ది బాడీ షాప్ భారీ సీజన్ ఆఫర్లు





సౌందర్యం మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల కోసం ప్రసిద్ధి చెందిన ది బాడీ షాప్ సంస్థ తన సీజన్ ముగింపు అమ్మకాలను ప్రారంభించి వినియోగదారులకు ఆకర్షణీయమైన రాయితీలు అందిస్తోంది. డిసెంబర్ ఇరవై ఎనిమిదవ తేదీ నుంచి ప్రారంభమైన ఈ అమ్మకాలు ఒక నెల పాటు కొనసాగనున్నాయి. పరిమళాలు, మేకప్, చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ మరియు శరీర సంరక్షణ విభాగాల్లోని ఎన్నో ప్రాచుర్యం పొందిన ఉత్పత్తులపై యాభై శాతం వరకు తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక సంచిక స్నాన మరియు శరీర ఉత్పత్తులు కూడా ఈ రాయితీల్లో భాగంగా ఉన్నాయి. నైతికంగా సేకరించిన పదార్థాలు, పర్యావరణానికి అనుకూలమైన తయారీ విధానాలతో ఈ అమ్మకాలు వినియోగదారులకు ఆదా కల్పించడంతో పాటు అవగాహనతో కూడిన సౌందర్య సంరక్షణకు తోడ్పడుతున్నాయి.

## గోద్రేజ్ కొత్త డిజైన్ ఫ్రిజ్ ఆవిష్కరణ




భారత గృహాల రూపురేఖలు మారుతున్న నేపథ్యంలో గోద్రేజ్ సంస్థ ఆధునిక డిజైన్ మరియు సాంకేతికతను మేళవించి కొత్త రిఫ్రిజిరేటర్ శ్రేణిని ప్రవేశపెట్టింది. మృదువైన వంపులతో కూడిన తలుపు ఆకృతి, సహజ ప్రేరణతో రూపొందిన అలంకరణలు, వివిధ గృహ అలంకరణలకు సరిపోయే రంగులతో ఈ ఫ్రిజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉష్ణోగ్రత నియంత్రణను తలుపు హ్యాండిల్‌పై స్పర్శ నియంత్రణ ద్వారా నిర్వహించే సదుపాయం దేశంలోనే తొలిసారి అందించబడింది. విభిన్న సామర్థ్యాలతో అందుబాటులో ఉన్న ఈ శ్రేణి వినియోగదారులకు సౌలభ్యం, స్మార్ట్ కూలింగ్ మరియు ఆధునిక జీవనశైలికి అనుకూలమైన అనుభూతిని అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది.

## మారుతున్న ఉద్యోగ ప్రపంచం కొత్త దిశ




రెండువేల ఇరవై ఐదు సంవత్సరం ఉద్యోగ రంగంలో స్థిరత్వం కంటే నిరంతర పునఃసర్దుబాటు ప్రధాన లక్షణంగా నిలిచిందని ఈ సంవత్సరాంత విశ్లేషణ తెలియజేస్తోంది. ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగుల అంచనాల మార్పు, మిశ్రమ పని విధానాలు మరియు లవచికత సంస్థలను కొత్త సమతుల్యత వైపు నడిపించాయి. బహుళ తరాల ఉద్యోగ బలగాన్ని గుర్తించి సమగ్రతను వ్యూహాత్మకంగా అమలు చేసిన సంస్థలే స్థిరమైన పనితీరును సాధించాయి. నాయకత్వ లోతు, సంస్థ సంస్కృతి, నమ్మకం, న్యాయం మరియు అవకాశాలే ఉద్యోగుల నిలుపుదలలో కీలకంగా మారాయి. సాంకేతిక మార్పుల వేగంతో నైపుణ్యాభివృద్ధి అత్యవసరమై, నియామకాన్ని మించిన ప్రాధాన్యం పొందింది. ఉద్యోగ అనుభవం కొలిచే వ్యాపార ప్రమాణంగా మారుతుండగా, కృత్రిమ మేధస్సు బీమా రంగంలో వేగం మరియు ఖచ్చితత్వాన్ని పెంచింది. సాఫ్ట్ పదవీ విరమణ, లవచిక పని విధానాలు, కొత్త కార్మిక చట్టాలు ఉద్యోగ భద్రతను బలోపేతం చేశాయి. రెండువేల ఇరవై ఆరు దిశగా సాంకేతికత, నైపుణ్యాలు మరియు సాధికార ఉద్యోగుల సమన్వయంతో భవిష్యత్తుకు సిద్ధమైన కార్యాలయాల నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది.

## ప్రపంచ ప్రథమ శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభం

LARSEN & TOUBRO

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ రిఫైనరీలో ప్రపంచంలోనే తొలిసారిగా అమలైన అత్యాధునిక అవశేష శుద్ధి కేంద్రంలో ఫీడ్ ప్రారంభాన్ని ఎల్ అండ్ టీ విజయవంతంగా సాధించింది. ఈ కేంద్రం దేశీయ ముడిచమురులో మిగిలే అవశేషాల నుంచి అధిక విలువైన ఇంధన ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు కఠిన ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఇంధనాన్ని అందిస్తుంది. జాతీయ శక్తి స్వావలంబన కార్యక్రమంలో కీలక భాగంగా నిలిచిన ఈ ప్రాజెక్టు అత్యంత సంక్లిష్ట సాంకేతికతలతో నిర్మించబడింది. మహమ్మారి కాలం, సరఫరా అంతరాయాలు మరియు పరిమిత స్థలంలో నిర్మాణ సవాళ్లను అధిగమిస్తూ, ఆధునిక మాడ్యూలర్ నిర్మాణ పద్ధతులు మరియు అత్యుత్తమ భద్రతా ప్రమాణాలతో ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా దేశ ఇంజినీరింగ్ రంగంలో ఎల్ అండ్ టీ మరో మైలురాయిని నెలకొల్పింది.

## రాడో ఐక్యత సందేశం కొత్త ప్రచారం



ప్రఖ్యాత గడియార సంస్థ రాడో తన కొత్త ప్రచారంలో కత్రినా కైఫ్ మరియు హృతిక్ రోషన్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి భిన్నతల్లో ఐక్యతను ప్రతిబింబించింది. కత్రినా మృదుత్వం, సౌందర్యం మరియు సున్నితత్వాన్ని ప్రతినిధ్యం వహించే వాతావరణంలో కనిపించగా, హృతిక్ శక్తి, దృఢత్వం మరియు సాహసాన్ని ప్రతిబింబించే సహజ నేపథ్యంతో దర్శనమిచ్చాడు. ఈ రెండు విభిన్న ప్రపంచాలను కలిపే కేంద్ర బిందువుగా రాడో లంగరు చిహ్నం నిలిచింది, ఇది ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు స్థిరత్వానికి ప్రతీకగా చూపబడింది. భిన్న మార్గాలు, భిన్న శక్తులు ఒకే సమన్వయానికి చేరే ప్రయాణాన్ని ఈ ప్రచారం ద్వారా రాడో సున్నితంగా ఆవిష్కరించి, కాలాతీతమైన అందం మరియు అనుసంధాన తత్వాన్ని ప్రతిపాదించింది.

## గెలాక్సీ బుక్6 ఆధునిక ఏఐ శక్తి




సామ్‌సంగ్ గెలాక్సీ బుక్6 సిరీస్, ఇంటెల్ కోర్ అల్ట్రా సిరీస్ 3 ప్రాసెసర్లతో, సులభమైన స్లిమ్ డిజైన్, దీర్ఘకాలిక బ్యాటరీ జీవితంతో, అధునాతన ఏఐ ఆధారిత ప్రొడక్టివిటీ మరియు పనితీరును అందిస్తోంది. గెలాక్సీ బుక్6 అల్ట్రా, ప్రో మరియు స్టాండర్డ్ వేరియంట్లలో అధిక-వేగ సిపియు, జిపియు, ఎన్‌పియు సామర్థ్యాలతో మల్టీటాస్కింగ్, వేగవంతమైన ప్రాసెసింగ్, మరియు ఏఐ ఆధారిత స్మార్ట్ ఫీచర్లు సాధ్యమవుతాయి. ఎన్విడియా జిఫోర్స్ ఆర్టిఎక్స్ 5070/5060 జిపియు, కొత్త వేపర్ చాంబర్ కూలింగ్, స్లిమ్ ప్రీమియం ఫినిష్ మరియు గెలాక్సీ ఏఐ ద్వారా రోజంతా ప్రొడక్టివిటీ, భద్రత మరియు ఉపయోగకర అనుభవం అందిస్తుంది. విండోస్ 11 సెక్యూర్-కోర్ మరియు సామ్‌సంగ్ నాక్స్ భద్రతతో, దీర్ఘకాలిక నమ్మకద్రవ్యంతో, వాడుకదారులు సౌకర్యవంతంగా పని, సృజనాత్మకత మరియు కనెక్టివిటీపై దృష్టి పెట్టవచ్చు.

## ఎంఐసి ఎలక్ట్రానిక్స్‌కు టీజీజెన్‌కో ఆమోదం




హైదరాబాద్‌కు చెందిన ఎంఐసి ఎలక్ట్రానిక్స్ సంస్థకు తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ రహదారి మరియు వీధి దీపాల కోసం లైటింగ్ సరఫరాదారుగా మళ్లీ అనుమతి ఇచ్చింది. ఈ అనుమతి మూడు సంవత్సరాలపాటు చెల్లుబాటు అవుతూ విద్యుత్ కేంద్రాలు మరియు అనుబంధ సౌకర్యాలలో నిర్వహణ, నిర్మాణ అవసరాల కోసం లైటింగ్ పరికరాల సరఫరాకు వర్తిస్తుంది. కఠినమైన సాంకేతిక ప్రమాణాలు, చట్టపరమైన నిబంధనలు మరియు పనితీరు ప్రమాణాలను సంస్థ నిరంతరం పాటించడం వల్ల ఈ పునరుద్ధరణ లభించింది. శక్తి పొదుపు, భద్రత మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే పరిష్కారాలతో రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి సంస్థ తన వంతు సహకారం కొనసాగించనుంది.

## జీరో-ఫారెక్స్ డైమండ్ రిజర్వ్ కార్డ్




ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జీరో-ఫారెక్స్ డైమండ్ రిజర్వ్ క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభించింది, ఇది అంతర్జాతీయ ప్రయాణికులు మరియు ప్రీమియం లైఫ్‌స్టైల్ కోసం రూపొందించబడింది. ఈ కార్డ్‌లో అన్ని అంతర్జాతీయ ఖర్చులపై ఫారెక్స్ మర్కప్ రాహిత్యం, హోటల్ మరియు ఫ్లైట్ బుకింగ్‌లపై రివార్డ్ పాయింట్లు, దేశీయ మరియు అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, గోల్ఫ్ రౌండ్లు, మూవీస్ బిగ్-వన్-గెట్-వన్, ట్రిప్ రద్దు కవర్, సామాను మరియు విమాన ప్రయాణం ఇన్సూరెన్స్ వంటి ప్రయాణ, భద్రతా మరియు జీవనశైలి అనుకూలమైనలు ఉన్నాయి. 8.5% ప్రామాణిక వడ్డీ రేట్లు, ఏటీఎం వద్ద 0% వడ్డీ, రివార్డ్ పాయింట్లకు లైఫ్‌టైమ్ వాలిడిటీ, ఇంధన సర్‌ఛార్జ్ రాయితీలు మరియు ₹6 లక్షల వార్షిక ఖర్చులపై ఫ్రీ ఏన్యువల్ ఫీ తో, ఈ కార్డ్ అంతర్జాతీయ ప్రయాణికులకు మరియు ప్రీమియం జీవనశైలి కోసం అనువైన ఎంపికగా ఉంది.

## ప్రయాణాలలో భారతదేశం ఉబర్ 2025




2025లో భారతదేశంలో ఉబర్ వినియోగం అతి పెద్దగా పెరిగింది, మొత్తం 11.6 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించబడింది, ఇది 2024కి కంటే 26.5 శాతం ఎక్కువబీ అత్యధికంగా సాయంత్రం 6 గంటలకు, శుక్రవారం ఎక్కువగా బుకింగ్ అయ్యాయి, నవంబర్ నెలలో ట్రిప్‌లు ఎక్కువగా జరిగాయి, మరియు డిసెంబర్ 12, 2025 ఒకే రోజు అత్యధిక బుకింగ్స్ నమోదు చేయబడింది. ముంబై, కోల్‌కతా లేట్నైట్ ప్రయాణాలకు ప్రసిద్ధి చెందగా, భువనేశ్వర్, త్రివేన్‌డ్రమ్ ఆఫీస్ గంటల్లో ఎక్కువగా ఉపయోగించబడ్డాయి. అగ్ర, మైసూరు, పురి, లొనావాలా ప్రధానంగా టూరిస్టుల ప్రయాణాలకు ఉపయోగించబడ్డాయి. ఉబర్ జుఎలు 365 మిలియన్ల కిలోమీటర్లు ప్రయాణించగా, ఉబర్ బ్లాక్ 34 మిలియన్ల కిలోమీటర్లు సేవలు అందించాయి. ఉబర్ కూరియర్, శటిల్, పెట్ సేవలూ విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. కోచి నగరం అత్యుత్తమ రైడర్ రేటింగ్ 4.91తో ముందుంటే, త్రివేన్‌డ్రమ్, పూణె, చెండీగఢ్ తదితర నగరాలు తర్వాత ఉన్నాయి. డెలి, హైదరాబాదు, బెంగళూరు, ముంబై, పూణె అత్యధిక ఉబర్ రైడ్స్ కలిగిన నగరాలు, భువనేశ్వర్, త్రివేన్‌డ్రమ్, జైపూర్, అహ్మదాబాద్, చెండీగఢ్ వేగవంతమైన నగరాలు, మరియు ముంబై-పూణె, డెలి-అగ్ర, బెంగళూరు-మైసూరు ప్రధాన అంతర్జాతీయ మార్గాలు.

## ఆక్సిస్ బ్యాంక్ కొత్త 'సేఫ్టీ సెంటర్ణ ప్రారంభం

AXIS BANK

ఆక్సిస్ బ్యాంక్ డిజిటల్ ఫ్రాడ్‌ల పెరుగుదలను ఎదుర్కొనేందుకు 'సేఫ్టీ సెంటర్ణని ప్రారంభించింది, ఇది ఖాతాదారులకు పూర్తిగా నియంత్రణ ఇచ్చే రియల్-టైమ్ భద్రతా ఫీచర్లను అందిస్తుంది. ఎస్ఎంఎస్ షీల్డ్ వంటి ప్రత్యేక ఫీచర్ ద్వారా బ్యాంక్ సందేశాల నిజమైన సోర్స్‌ను ధృవీకరించవచ్చు. ఖాతాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్ య్యాక్సెస్‌ను అచివేయడం, ఫండ్ ట్రాన్స్ఫర్స్, యుపిఐ చెల్లింపులు నిలిపివేయడం, కొత్త పేయీలను అడ్డుకోవడం, ట్రాన్సాక్షన్ పరిమితులను సెట్ చేయడం వంటి నియంత్రణలను పొందవచ్చు. ఈ సెంటర్ ద్వారా భద్రతా సెట్టింగ్స్ తక్షణం అమలవుతాయి, కస్టమర్ సపోర్ట్ లేదా బ్రాంచ్ అవసరం లేకుండా ఖాతాలను సురక్షితంగా ఉంచవచ్చు. ఇది డిజిటల్ ఫ్రాడ్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తూ, బ్యాంకింగ్ అనుభవాన్ని సౌకర్యవంతం చేస్తుంది. ఎస్ఎంఎస్ షీల్డ్, ఇన్-యాప్ ఓటీపీ వంటి ఆధునిక భద్రతా ఫీచర్లు,సురక్షత బ్యాంకింగ్ ఇనిషియేటివ్‌లో భాగంగా ఖాతాదారులకు భవిష్యత్తుకి తగిన, మరింత భద్రమైన డిజిటల్ ఎకోసిస్టమ్‌ను అందిస్తాయి.




## బాధ్యతను నిర్వర్తించడంలో

# వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ విఫలం

● దిల్లీ కాలుష్యం పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు ● కాలుష్య నియంత్రణ సంస్థపై సుప్రీం ప్రశ్నల వర్షం
● రెండు వారాల్లో నిపుణుల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశం



ఢిల్లీ : దిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ః పై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది. ఃసీఏక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు. రెండు వారాల్లో నిపుణుల సమావేశం నిర్వహించాలి. కాలుష్యం తీవ్రత పెరగడానికి గల ప్రధాన కారణాలపై నివేదిక సమర్పించాలి. ఇన్ని రోజులు గడిచినా కాలుష్యానికి గల అసలు కారణాలను గుర్తించారా? పబ్లిక్ డొమైన్లో చాలా సమాచారం అందుబాటులో ఉందని నిపుణులు వ్యాసాలు రాస్తున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను మాకు మెయిల్ చేస్తున్నారు. కమిషన్ ఏం చేస్తోంది? భారీ వాహనాలు కాలుష్యానికి పెద్ద ఎత్తున కారణమవుతున్నాయని అందరికీ తెలుసు. అయితే వాటిని ఎలా నియంత్రించాలి అనేదే మొదటి ప్రశ్న. కాలుష్య సమస్యకు సంబంధించి దశలవారీగా దీర్ఘకాలిక పరిష్కారాలను పరిగణనలోకి తీసుకోవాలి. టోల్ ప్లాజాల అంశాన్ని కూడా సమగ్రంగా పరిశీలించాలి. టోల్ ప్లాజాల సమస్యతో పాటు, కాలుష్య నివారణకు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను దశలవారీగా అమలు చేయాలిః అని సుప్రీంకోర్టు సూచించింది.

రైతులను నిందించడం సరికాదు : సుప్రీం కోర్టు బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలు సులభమని పేర్కొంది. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య పౌరులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని సీఏక్యూఎంను ఆదేశించింది.

కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టారని, అయినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని సుప్రీం కోర్టు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించాలని, తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది.

ఃవాయు కాలుష్యంతో భారత్కు అతి పెద్ద ముప్పుఃఇటీవల కొవిడ్ అనంతరం భారత్కు ఎదురవుతున్న అతిపెద్ద ప్రమాదం వాయు కాలుష్యమేనని పరిశోధకులు తెలిపారు. దీన్ని నివారించడానికి సత్వరం కార్యాచరణ చేపట్టకపోతే పరిస్థితి ఏటేటా దిగజారిపోతుందని హెచ్చరించారు. వాయు కాలుష్యం వల్ల కంటికి కనిపించకుండా శ్వాసకోశ వ్యాధులు ఏకమవుతున్నాయని, ఏదో ఒకరోజు అవన్నీ నిశబ్ద సునామీలా విరుచుకుపడతాయని వెల్లడించారు. బ్రిటన్లోని భారత సంతతి శ్వాసకోశ వ్యాధి నిపుణులు మనీశ్ గౌతమ్, రజయ్ నారాయణ్లతో పాటు బ్రిటిష్ మిడ్ల్యాండ్ మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయ ఆస్పత్రి ఆచార్యుడు డెరెక్ కానల్లీ ఈ విషయాలను తెలియజేశారు. పూర్తి కథనం కోసం ఈ లింక్పై క్లిక్ చేయండి.న్యూఢిల్లీ : భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ట్రంప్ మెప్పు పొందేందుకు మోదీ చేసిన పనుల వల్ల ఎలాంటి మేలు జరగలేదని తీవ్ర విమర్శలు చేసింది. బలవంతపు కౌగిలింతలు, ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా పోస్టులు భారత్కు చాల తక్కువ మేలు చేశాయని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్లో పోస్ట్ చేశారు. ‹వైట్హౌస్లో ప్రధానమంత్రి మోదీకి ఉన్న మంచి స్నేహితుడు భారత్ పట్ల తన అస్థిర విధానాన్ని కొనసాగిస్తున్నాడు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపకపోతే భారతదేశం నుంచి అమెరికా దిగుమతులపై సుంకాలను పెంచుతామని ఆయన మరోసారి బెదిరించారు. నమస్తే ట్రంప్, హౌడీ మోదీ కార్యక్రమాలు, బలవంతపు కౌగిలింతలు, అమెరికా అధ్యక్షుడిని ప్రశంసిస్తూ చేసిన సోషల్ మీడియా పోస్టు వల్ల ఎలాంటి మేలు జరగలేదు.› అని అన్నారు.ఃఅయినా ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదుఃమరోవైపు భారత్పై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథే మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ గౌరవాన్ని కాపాడలేకపోతుందని విమర్శించారు. ‹ట్రంప్ భారతదేశాన్ని అవమానిస్తూ, ఎగతాళి చేస్తున్నారు. అమెరికా ఒత్తిడితో తనను సంతోషపెట్టడానికి రష్యా చమురు దిగుమతిని ప్రధాని మోదీ తగ్గించారని ట్రంప్ అన్నారు. ఇలాంటి వారు నా దేశాన్ని ఎగతాళి చేస్తున్నారు. అయినా కానీ ప్రధానమంత్రి నుంచి ఒక్క మాట కూడా రావడం లేదు. భారత గౌరవాన్ని కాపాడేందుకు వీరిని ఎదిరించలేని మోదీ ఒ బలహీనమైన, పిరికిపంద.› అని ఆమె ఎక్స్లో పోస్ట్ చేశారు.

రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతామని ట్రంప్ వార్నింగ్ అంతకుముందు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా చమురు అంశంలో భారత్ తమకు సహకరించకపోతే సుంకాలను పెంచుతామని బెదిరింపులకు దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి వ్యక్తి అని, తాను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనను సంతోషపెట్టడం చాలా ముఖ్యమని, రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలను మరింత వేగంగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అది భారత్కు మంచిది కాదన్నారు. ఈ మేరకు ట్రంప్ మాట్లాడిన ఆడియో క్లిప్ను శ్వేతసౌధం సామాజిక మాధ్యమం ఎక్స్లో షేర్ చేసింది. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్ పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొన్ని నెలల కిందట మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా బెదిరింపులకు దిగారు.రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వాదన

కాగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూనే వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరని దిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై వాషింగ్టన్లో అసంతృప్తి పెరుగుతోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

# ఎస్ఐఆర్లో ఈసీ ఉపయోగిస్తోంది బీజేపీ అభివృద్ధి చేసిన అప్లికేషన్నే

● బెంగాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై మమతా బెనర్జీ ఫైర్ ● ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని ఆరోపణ

బెంగాల్ : బంగాల్లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ప్రక్రియపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బంగాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బీజేపీ ఐటీ సెల్ అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్నను ఈసీ వినియోగిస్తోందని సీఎం ఆరోపించారు. దక్షిణ 24 పరగణ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లను చనిపోయిన వారిగా పేర్కొంటూ ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగిస్తోందని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్యం క్షీణించిన వారిని బలవంతంగా విచారణకు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ చర్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పొల్గొనేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఈసీకి వ్యతిరేకంగా టీఎంసీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సర్ ప్రక్రియను చట్టవిరుద్ధ, ఏకపక్ష విధానాలతో ఈసీ చేపడుతోందని పిటిషన్లో పేర్కొంది. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియ రాష్ట్రంలోని ఓటర్లను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు.

ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఈసీ అన్ని రకాల తప్పుడు విధానాలను అవలంబిస్తోంది. అర్హత కలిగిన ఓటర్లను ఃచనిపోయినఃవారిగా గుర్తించి, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని, వికలాంగులను విచారణలకు హాజరు కావాలని బలవంతం చేస్తోంది. ఈ ప్రక్రియ కోసం ఈసీ, బీజేపీ అభివృద్ధి చేసిన ఐటీ మొబైల్ అప్లికేషన్నను ఉపయోగించుకుంటోంది. ఇది చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం. ఇది ఇలా కొనసాగరాదుః అని మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి అన్నారు

బీజేపీ మార్గదర్శకత్వంలోనే ఎన్నికల సంఘం(ఈసీ) పనిచేస్తోందని అంతకుముందు కూడా మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అదే విధంగా బంగాల్లో నిర్వహించిన ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలా తప్పులున్నాయని పేర్కొన్నారు. చట్టపరంగా ఓటు హక్కు కలిగిన అనేక మంది ఓటర్లను తొలగించాలని మండిపడ్డారు. కనీసం రెండేళ్లు పట్టే ప్రక్రియ గతంలో కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటంటూ ప్రశ్నించారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు (ఎస్ఐఆర్)ను బంగాల్లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్కుమార్కు మమతా ఇదివరకే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రూపంలో సర్ను కొనసాగిస్తే చాలా మంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

ధ్రువీకరణ ప్రక్రియకు చాలు అనర్హులు!


మరోవైపు ఎస్ఐఆర్ విచారణ కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమత ఇదివరకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని



వారిని పరిశీలకులుగా నియమించడం సరికాదన్నారు. వారు రెండో దశ ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని పేర్కొన్నారు. రాష్ట్రంలోకి బీజేపీ బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందని, వీరిని గుర్తించి నిలువరించాలని బీఎల్ఏలకు మమత దిశానిర్దేశం చేశారు.

ఈసీ అధికారుల సమీక్ష

ఇదిలా ఉండగా, త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న బంగాల్, అసోం, కేరళ, తమిళనాడుతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సన్నాహాలపై ఈసీ అధికారులు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు.



# తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత విజయ్కు సీబీఐ సమన్లు

● 41 మందిని బలిగొన్న విషాదంపై సీబీఐ దర్యాప్తు ● జనవరి 12న హాజరుకావాలంటూ టీవీకే చీఫ్కు ఆదేశాలు
● సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ

చెన్నై: తమిళనాడు ప్రముఖ సినీ నటుడు, ఃతమిళగ వెట్రి కళగంః అధినేత విజయ్కు కేంద్ర దర్యాప్తు సంస్థ నుంచి పిలుపు వచ్చింది. గత సెప్టెంబర్ కరూర్లో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆయనను విచారించేందుకు సీబీఐ సిద్ధమైంది. ఈ కేసులో విచారణ ఇచ్చేందుకు జనవరి 12న (సోమవారం) తమ ఎదుట హాజరుకావాలని విజయ్కు సీబీఐ అధికారులు సమన్లు జారీ చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ విషాద ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విచారణ వేగవంతం చేసిన అధికారులు ఇప్పుడు ఏకంగా పార్టీ అధినేతకే నోటీసులు జారీ చేశారు.

అసలేం జరిగింది?

సెప్టెంబర్ 27న కరూర్ వేదికగా జరిగిన టీవీకే బహిరంగ సభ పెను విషాదంగా మారింది. ఆ రోజు జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. భద్రతా వైఫల్యాలే దీనికి కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడు ఈ మరణాలపై సీబీఐ కూపీ లాగుతోంది.

సామర్థ్యానికి మించి జనం

ఘటన జరిగిన రోజు అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. సభ నిర్వహించిన మైదానం సామర్థ్యం కేవలం 10,000 మంది మాత్రమే. కానీ అక్కడికి ఏకంగా 30,000 మందికి పైగా జనం పోటెత్తారు. నిర్వాహకులు సరైన అంచనా వేయలేకపోయారు. కనీసం ఆహారం, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో జనం ఆకలిదప్పులతో అలమటించారు. ఇది కూడా తొక్కిసలాట తీవ్రత పెరగడానికి ఒక కారణమైంది.

విజయ్ ఆలస్యం, సహనం కోల్పోయిన జనం

విజయ్ రాక ఆలస్యం కావడం వల్లే పరిస్థితి చేయి దాటిపోయిందని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం విజయ్ మధ్యాహ్నం 12 గంటలకు వేదిక వద్దకు రావాల్సి ఉంది. కానీ ఆయన వచ్చేసరికి సాయంత్రం 7 గంటలు అయ్యింది. దాదాపు 7 గంటల పాటు జనం ఎండలో, ఆకలితో పడిగాపులుకాశారు. ఆయన వచ్చే సమయానికి జనసంద్రం వెల్లువలా మారింది. ఆయన ప్రచార రథంతో పాటు బయట నుంచి కూడా జనం ఒక్కసారిగా తోసుకువచ్చారు.

చెట్లు విరిగాయి, చెట్టు ఎక్కారు

విజయ్ రాకతో అక్కడ గందరగోళం నెలకొంది. ఆయన్ను చూసేందుకు జనం చెట్టు, ఇళ్ల పైకప్పులు ఎక్కారు. కరెంట్ స్తంభాలు కూడా ఎక్కడంతో, షాక్ కొట్టకుండా అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటి పడటం, తోపులాట జరగడంతో పరిస్థితి అదుపు తప్పింది. విజయ్ దృష్టిని ఆకర్షించడానికి కొందరు ఆయన ప్రచార రథంపైకి చెప్పులు విసిరారు. జనం ఒకరినొకరు నెట్టుకోవడంతో చాలా మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది.

క్షమాపణలు చెప్పిన విజయ్ : ఘటన జరిగిన నెల రోజుల తర్వాత విజయ్ బాధిత కుటుంబాలను కలిశారు. చెన్నై సమీపంలోని మహాబలిపురం రిసార్ట్లో బాధితులతో సమావేశమయ్యారు. ఈ ఘటన పట్ల ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఃమిమ్మల్ని వెంటనే కలవలేనందుకు నాకు చాలా గిల్టీగా అనిపించింది. అప్పుడు నా బుర్ర పనిచేయలేదు. ఏం అలోచించలేకపోయాను. ఇప్పుడు మిమ్మల్ని కలిశాక నా మనసు కుదుటపడిందిః అని విజయ్ బాధితులతో ఎమోషనల్ అయ్యారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం కూడా ప్రకటించారు.అరెస్టులు, వివాదం ఈ ఘటనకు బాధ్యులైన టీవీకే కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్ను పోలీసులు మొదట అరెస్ట్ చేశారు. ఏర్పాట్లలో లోపాల వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. అయితే కోర్టు ఆయన జ్యుడీషియల్ కస్టడీని పొడిగించేందుకు నిరాకరించడంతో తర్వాత విడుదలయ్యారు.

ఇప్పుడు నేరుగా విజయ్కు సీబీఐ నోటీసులు రావడంతో, సోమవారం విచారణలో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# అమెరికాకు కొలంబియా అధ్యక్షుడు సవాల్

● సైనిక చర్యకు దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటూ వార్నింగ్
●మాతృభూమి కోసం అవసరమైతే ఆయుధాలు చేతపడతానన్నా కొలంబియా అధ్యక్షుడు పెట్రో

న్యూఢిల్లీ : వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను నిర్బంధించిన అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఘాటుగా స్పందించారు. తమ దేశంపై అమెరికా సైనిక చర్య చేపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తాను ఆయుధాన్ని పట్టుకోనని గతంలో ప్రమాణం చేశానని, కానీ మాతృభూమి కోసం అవసరమైతే వాటిని మళ్లీ చేపడతానన్నారు. ఃనన్ను తీసుకెళ్లండి. ఇక్కడే మీ కోసం ఎదురు చూస్తున్నాః అని గతంలో మదురో సవాల్ చేసినట్లుగానే వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికాలోని మెక్సికో, క్యూబా, కొలంబియాలను ఉద్దేశిస్తూ పద్ధతి మార్చుకోకపోతే వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో పెట్రో ఈ విధంగా స్పందించారు.


గెరిల్లా పోరాటంలో పాల్గొన్న కొలంబియా అధ్యక్షుడు!

మరోవైపు వెనెజువెలాపై దాడిని తీవ్రంగా ఖండించిన కొలంబియా అధ్యక్షుడు పెట్రో తమ దేశంపై (అమెరికా) బాంబులు వేస్తే, పర్వత ప్రాంతాల్లో వేలాది మంది గెరిల్లాలు ఉద్యమిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలో అనేక మంది అభిమానించే అధ్యక్షుడిని నిర్బంధిస్తే, ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. 1990కి ముందు పెట్రో గెరిల్లా పోరాటంలో పనిచేశారు. ఇదిలా ఉండగా, బెదిరింపులు, బలప్రయోగం అనేవి అంతర్జాతీయ సంబంధాల్లో ఆమోదయోగ్యం కాదని కొలంబియా విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. హింస, బలప్రయోగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించలేమని విస్పష్టం చేసింది. దీనిని వ్యతిరేకించాలని కోరింది.

ధైర్యముంటే అధ్యక్ష భవనానికి వచ్చి నన్ను తీసుకెళ్లండి!

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు నిర్బంధించే కొన్ని నెలల క్రితం అమెరికా అధ్యక్షుడిని ఉద్దేశిస్తూ మదురో చేసిన ప్రసంగం వైరల్గా మారింది. ఃధైర్యముంటే అధ్యక్ష భవనానికి వచ్చి నన్ను తీసుకెళ్లండిః అని మదురో అందులో సవాల్ విసిరినట్లు వీడియోలో ఉంది. అయితే అలాగే చేసిన అమెరికా సైన్యం వెనెజువెలా అధ్యక్ష భవనంలోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేసి తీసుకుపోవడం గమనార్హం.

అంతకుముందు వెనెజువెలా అధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సాయం చేసే ఇదివరకు ప్రకటించిన నజరానాను 50 మిలియన్ డాలర్ల(సుమారు రూ.450 కోట్లు)కు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిపై తీవ్రంగా స్పందించిన మదురో, అమెరికాను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఃవచ్చి నన్ను తీసుకెళ్లండి. మీకోసం నేను మిరాఫ్లోర్స్లో (వెనెజువెలా అధ్యక్ష భవనం) ఎదురు చూస్తున్నా ఆలస్యం



చేయొద్దుః అని ఉద్వేగ ప్రసంగంలో సవాల్ విసిరారు.

ఆపరేషన్ ఃఅబ్సల్యూట్ రిజాల్వ్ః ఎలా చేశారో తెలుసా?

వెనెజువెలా అధ్యక్షుడు మదురో వ్యాఖ్యలతో పాటు అమెరికా ఆపరేషన్కు సంబంధించిన వీడియోను వైట్హౌస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆయనకు ఆ అవకాశం వచ్చిందంటూ వ్యంగ్యాస్త్రం విసిరింది. దేశీయ, విదేశీ బెదిరింపుల నుంచి అమెరికా పౌరులను ట్రంప్ యంత్రాంగం ఎప్పుడూ రక్షిస్తుందని పేర్కొంది. అంతకుముందు కూడా ఇటువంటి వీడియోను ట్రంప్ కూడా తన సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్లో పోస్టు చేశారు.

## 'నాటో' కథ ముగిసినట్లేనా

● గ్రీన్ లాండ్ను అమెరికా స్వాధీనం చేసుకుంటే అదే గతి
● నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడెరిక్సన్ సంచలన వ్యాఖ్యలు
● గ్రీన్ లాండ్తో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డెఈయూ దేశాలు పరిరక్షించుకుంటాయని వ్యాఖ్య.



న్యూఢిల్లీ : నాటో కూటమిపై డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడెరిక్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోని గ్రీన్లాండ్ను అమెరికా స్వాధీనం చేసుకుంటే, నాటో సైనిక కూటమి ఉనికి ముగిసిపోతుందన్నారు. 'నాటో' కూటమిలో ఉన్న తమ దేశంపై సైనిక దాడి చేయాలని అమెరికా నిర్ణయించుకుంటే, కూటమికి సంబంధించిన భావన ముగిసిపోతుందని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుంచి తమకు భద్రతను కల్పిస్తున్న నాటో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారే ముప్పు ఉంటుందని మెటె ఫ్రెడెరిక్సన్ హెచ్చరించారు. వెనెజువెలాపై సైనిక దాడి చేసిన మరుసటి రోజు (ఆదివారం) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గ్రీన్లాండ్ అంశాన్ని' లేవనెత్తారు. ఖనిజ నిక్షేపాలకు నెలవైన గ్రీన్లాండ్ అమెరికా అదుపులోకి తేవాల్సిన అవసరం ఉందని, దానిపై 20 రోజుల్లో మాట్లాడుదామన్నారు. గ్రీన్లాండ్ భద్రతపై డెన్మార్క్ పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందిస్తూ డెన్మార్క్ ప్రధానమంత్రి ఫ్రెడెరిక్సన్ ఈ కామెంట్స్ చేశారు. తమ దేశాన్ని, తమ దేశంలోని గ్రీన్లాండ్ను ఈవిధంగా ట్రంప్ హెచ్చరించడాన్ని సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్రీన్లాండ్తో కూడిన ఆర్కిటిక్ ప్రాంత భద్రత, శాంతి, స్వేచ్ఛలను డెన్మార్క్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలు పరిరక్షించుకుంటాయని స్పష్టం చేశారు.

**ఆక్రమణకు అమెరికా యత్నిస్తే తీవ్ర పర్యవసానాలు :** గ్రీన్లాండ్ ప్రధాని(ట్రంప్ వ్యాఖ్యలపై గ్రీన్లాండ్ ప్రధానమంత్రి జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్లాండ్ను అమెరికా అంత ఈజీగా ఆక్రమించుకోలేదని, తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాత్రికి రాత్రి గ్రీన్లాండ్ను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనలు పక్కన పెట్టి, తమతో ఉన్న దీర్ఘకాలిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా అమెరికా ప్రభుత్వం ఫోకస్ పెడితే బాగుంటుందని హితవు పలికారు. గ్రీన్లాండ్ను వెనెజువెలాతో పోల్చి చూడటం సరికాదన్నారు. అమెరికా ఖైదీ విషయంలో యావత్ డెన్మార్క్ దేశం ఐక్యంగా ముందుకు సాగాలని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పిలుపునిచ్చారు.


**గ్రీన్లాండ్ఃచుట్టూ చైనా, రష్యా నౌకలు :** ట్రంప్ గ్రీన్లాండ్ ప్రాంతానికి చైనా, రష్యా సైన్యాలతో ముప్పు పొంచి ఉందని ఇటీవలే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాంతం చుట్టూ ఆర్కిటిక్ మహా సముద్ర జలాల్లో చైనా, రష్యా యుద్ధ నౌకలు మోహరించి ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో అమెరికా జాతీయ భద్రత కోసం గ్రీన్లాండ్ను శత్రుదుర్భేద్యంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పని డెన్మార్క్ చేయలేకపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇందుకోసం అమెరికా సహాయాన్ని యూరోపియన్ యూనియన్ (ఈయూ) తీసుకోవాలని సూచించారు. గ్రీన్లాండ్ తమది అని డెన్మార్క్ చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రాంతంపై డెన్మార్క్ ప్రభుత్వం పెద్దగా ఖర్చు చేయలేకపోతున్నారు. గ్రీన్లాండ్ సైనిక భద్రత బేస్ పరిస్థితి నెలకొందని ట్రంప్ పేర్కొన్నారు. 300 ఏళ్ల క్రితం కూడా గ్రీన్లాండ్ తమ పరిధిలోనే ఉండేదని డెన్మార్క్ వాదిస్తోందని, అలా అయితే తాము కూడా కొన్ని బోట్లతో అక్కడే నివసించే వాళ్లమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ అంశాలపై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని అమెరికా ప్రెసిడెంట్ కామెంట్ చేశారు.

ట్రంప్ వాదనలో నిజమెంత ?

ఆర్కిటిక్ మహా సముద్ర ప్రాంతంలో గ్రీన్లాండ్ దీవి ఉంది. అది డెన్మార్క్ దేశంలోని ఒక స్వయం పాలిత ప్రాంతం. గ్రీన్లాండ్ సరిహద్దుల విషయానికొస్తే, అత్యంత సమీపంలో నదా దేశం ఉంది. గ్రీన్లాండ్ మధ్యలో హాన్స్ ఐలాండ్ అనే చిన్న ద్వీపం ఉంది. దీని భూభాగం విషయంలో కెనడా, డెన్మార్క్ (గ్రీన్లాండ్) దేశాల మధ్య ఉద్రిక్తతలు చాలా కాలం కొనసాగాయి. చివరకు 2022లో ఈ ఐలాండ్ను రెండు దేశాలు చెరో సగం పంచుకున్నాయి. అసలు విషయం ఏమిటంటే హాన్స్ ఐలాండ్ను ఆనుకొని ఎవరూ నివసించరు. అంతా మంచుతో కప్పబడి ఉంటుంది. చైనాతో కానీ, రష్యాతో కానీ గ్రీన్లాండ్కు నేరుగా సరిహద్దులేమీ లేవు. కానీ గ్రీన్లాండ్ అత్యంత దూరంగా, అమెరికాకు చెందిన అలస్కా సమీపంలో ఆర్కిటిక్ మహా సముద్ర జలాల్లో, ముందురూపు కింద చైనా, రష్యా యుద్ధ నౌకలు మోహరించి ఉన్నాయి. రష్యా, చైనా కలిసి ఈ ప్రాంతంలో సంయుక్త సైనిక విన్యాసాలు కూడా చేస్తున్నాయి. తమ బోట్ల అమెరికా కాదని, త్వరలో, వాణిజ్య లక్ష్యాలతోనే ఇవన్నీ చేస్తున్నామని రష్యా, చైనా అంటున్నాయి. అయితే అసలు వ్యూహం మాత్రం వ్యూహాత్మక సైనిక లక్ష్యాలే అని పరిశీలకులు అంటున్నారు. కానీ గ్రీన్లాండ్కే రష్యా, చైనా సైన్యాలు ఫోకస్ పెట్టాయనే ట్రంప్ వాదనలో వాస్తవిక బలం లేదని తెలుస్తున్నాయి.గ్రీన్లాండ్కు అత్యంత దూరంలో ఉన్న చైనా, రష్యా నౌకలు : రక్షణ రంగ నిపుణులు "ఆర్కిటిక్ సముద్రంలో చైనా, రష్యా నౌకలు ఉనికి ఉందన్నారు. కానీ అవి గ్రీన్లాండ్కు అత్యంత దూరంలో ఉంటాయి. ఫైనాన్షియల్ టైమ్స్ ఆ నౌకల నుంచి గ్రీన్లాండ్కు చూడలేరు" అని డానిష్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్కు చెందిన రక్షణ రంగ నిపుణుడు ఉల్రిక్ ప్రామ్ గాడ్ గతంలో ఓ నివేదికలో ప్రస్తావించారు.

గ్రీన్లాండ్లో అమెరికా వైమానిక స్థావరం ఇప్పటికే గ్రీన్లాండ్లో అమెరికాకు ఒక వైమానిక స్థావరం ఉంది. దాన్ని 'పిటుఫిక్ స్పేస్ బేస్' అంటారు. గతంలో 'థూల్ ఎయిర్ బేస్' అని పిలిచేవారు. 1951లో డెన్మార్క్, అమెరికా మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. నాటో కూటమి దేశాల సైనిక ప్రయోజనాల కోసం గ్రీన్లాండ్లో వైమానిక స్థావరం ఏర్పాటుకు అనాడు అమెరికాకు డెన్మార్క్ అనుమతిని మంజూరు చేసింది. శీతలేతర క్షిపణుల రాకపై నాటో దేశాలకు ముందస్తు సంకేతాలను చేరవేయడం, గగనతల దాడులపై ఎప్పటికప్పుడు అలర్ట్ పంపడం వంటి పనులను ఈ వైమానిక స్థావరం నుంచి చేస్తుంటారు. 2025 సెప్టెంబర్లో అమెరికా నుంచి ఎఫ్-35 యుద్ధ విమానాలను సైతం గ్రీన్లాండ్ కొనుగోలు చేసింది. డెన్మార్క్ గడ్డపై అమెరికా సైనిక స్థావరాల ఏర్పాటు ప్రతిపాదనలో కూడిన బిల్లుకు డెన్మార్క్ పార్లమెంటు గతేడాది ఆమోదాన్ని తెలిపింది. డెన్మార్క్లోని వైమానిక స్థావరాలను వినియోగించుకునే అవకాశాన్ని అమెరికాకు కల్పించాలని అనాడు నిర్ణయించారు. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో డెన్మార్క్, అమెరికా మధ్య గ్యాప్ పెరిగింది. పరస్పర విశ్వాస భావనకు విఘాతం కలిగించేలా ట్రంప్ సర్కారు వైఖరి ఉందని పరిశీలకులు అంటున్నారు.

**గ్రీన్లాండ్ఃనున్న పోస్ట్ వైరల్ :** డెన్మార్క్ రియాక్షన్ కేటీ మిల్లర్ గతంలో ట్రంప్ ప్రభుత్వంలో అధికారిగా సేవలు అందించారు. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వంలో హోం ల్యాండ్ సెక్యూరిటీ అడ్వైజర్ ఉన్న స్టీఫెన్ మిల్లర్ కేటీ మిల్లర్ పెళ్లి చేసుకున్నారు. కేటీ మిల్లర్ ప్రస్తుతం సోషల్ మీడియా పాడ్కాస్టర్గా పని చేస్తున్నారు. గత శనివారం రోజు వెనెజువెలాపై అమెరికా సైనిక చర్య జరిగింది. సరిగ్గా అదే రోజు గ్రీన్లాండ్కు సంబంధించి కేటీ మిల్లర్ పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ వైరల్ అయింది. ఆ పోస్ట్ 'సూన్' అనే ఒకే ఒక పదం ఉంది.ఆ పనిని డెన్మార్క్ చేయలేకపోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇందుకోసం అమెరికా సహాయాన్ని యూరోపియన్ యూనియన్ (ఈయూ) తీసుకోవాలని సూచించారు. గ్రీన్లాండ్ తమది అని డెన్మార్క్ చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రాంతంపై డెన్మార్క్ ప్రభుత్వం పెద్దగా ఖర్చు చేయలేకపోతున్నారు. గ్రీన్లాండ్ సైనిక భద్రత బేస్ పరిస్థితి నెలకొందని ట్రంప్ పేర్కొన్నారు. 300 ఏళ్ల క్రితం కూడా గ్రీన్లాండ్ తమ పరిధిలోనే ఉండేదని డెన్మార్క్ వాదిస్తోందని, అలా అయితే తాము కూడా కొన్ని బోట్లతో అక్కడే నివసించే వాళ్లమని ఆయన ఎద్దేవా చేశారు. దీనికితోడుగా ఒక ఫొటో ఉంది. అందులోని గ్రీన్లాండ్ భూభాగాన్ని పై ఎరుపు, తెలుపు, నీలం రంగులు ఉన్నాయి. ఫొటోపై 'సూన్' అనే క్యాప్షన్ రాసి ఉంది. దీంతో త్వరలోనే గ్రీన్లాండ్పైనా అమెరికా సైనిక చర్య చేపడుతుందనే పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి.




# సచివాలయంలో 14వ ఎస్ఐపీబీ సమావేశం

● పెట్టుబడుల వరదతో ఏపీ బ్రాండ్‌కు కొత్త ఊపిరి ● రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాలకు చెందిన పలు కీలక పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలపనున్నారు. గతంలో నిర్వహించిన 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో మొత్తం రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చింది. 2025 ఏడాదిలో రాష్ట్రానికి అద్భుత స్థాయిలో పెట్టుబడులు వచ్చాయని, అదే ఉత్సాహం, వేగంతో 2026లో కూడా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేశారని ప్రశంసిస్తూ, గత ప్రభుత్వ పాలనలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి నిలబెట్టగలిగామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేస్తున్నాయని, ఇది ప్రభుత్వ విధానాలపై పెట్టుబడిదారులకు పెరిగిన నమ్మకానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ఏపీకి లభించిన విశ్వసనీయతను చాటుతోందని సీఎం పేర్కొన్నారు. ఎలాంటి చిన్న పొరపాటు కూడా తావివ్వకుండా మంత్రులు, అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. 2025లో అందరూ కలిసికట్టుగా టీమ్ వర్క్ చేశామని, అందుకే స్పష్టమైన ఫలితాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషిని ప్రస్తావించిన చంద్రబాబు, 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతో పాటు, రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. విద్యుత్ కొనుగోలు ధరలను మరింత తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, 2029 నాటికి యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ.3.70కు తగ్గించడమే లక్ష్యమని వివరించారు.

# నేడు ఢిల్లీకి సీఎం

● అమిత్ షాతో భేటీ
● అమరావతికి చట్టబద్ధతపై చర్చ ఉండే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. బుధవారం సీఎం ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న అదివారం 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఇదే సమయంలో కీలక బిల్లులను సభలో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ క్రమంలో అమిత్ షా తో చంద్రబాబు భేటీలో అమరావతికి చట్టబద్ధత పైన తుది నిర్ణయం జరిగే అవకాశం ఉంది.సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ.. 2026-27 బడ్జెట్ పైన కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ సమయంలో ఏపీకి కేంద్రం నుంచి మద్దతు కోరుతూ ఇప్పటికే చంద్రబాబు గత ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులకు వినతులు ఇచ్చారు. ఈ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యారు. ఏపీకి కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాల్లో ప్రాధాన్యత పెరిగేలా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా హౌసింగ్ తో పాటుగా రహదారులు, రైల్ కనెక్టివిటీ గురించి ఈ సమావేశంలో కొత్త ప్రతిపాదనలు అందించే అవకాశం కనిపిస్తోంది. ఇక, కీలక మైన అమరావతికి చట్టబద్ధత పైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే 2024 నుంచి అమరావతి ఏపీ రాజధానిగా కేంద్రం చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ లో చట్టం చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు లేఖ రాసింది. 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది. దీంతో.. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ ఈ పార్లమెంట్ లో బిల్లు ప్రతిపాదించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ అంశం పైన ప్రధానంగా చర్చించి.. తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా కేంద్రం ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రతిపాదించనుంది. జమిలి ఎన్నికల పైన బిల్లు తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. దీంతో.. మిత్రపక్షాలతోనూ ఈ అంశాల పైన బీజేపీ నాయకత్వం చర్చిస్తోంది. దీంతో.. ఈ సారి ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు సమావేశాలు.. నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

# సోషల్ మీడియాలో సద్విమర్శలను స్వాగతిస్తాం...

● విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు ● మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా పెట్టాలి
● ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం చేయాలి ● సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్

అమరావతి: సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000 సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డిపీడీపీ యాక్ట్- 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ ఫ్రెష్ స్పీచ్ ? ప్రైవసీ లపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించం. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్ ను అరికట్టాలి, నిర్ణీత వయసు ఆధారిత సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర, అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్ గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షాలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీతో పాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు. విదేశాల్లో ఉండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తాం. ఇందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్రప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోంది. ఫలితంగా వెనువెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోంది. ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసు నమోదు, చార్జిషీటుకు సమయం పడుతోంది. సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది. నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐ? పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హోంమంత్రి వంగలపూడి అనిత, ఐ ? పీఆర్ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), కుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు (డిప్యూటీ సెక్రటరీ, లా డిపార్ట్ మెంట్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ పిఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ పిఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

రాష్ట హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌డైరీని హోం మంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, శివరాం, మస్తాన్‌తో పాటు ఇతర అసోసియేషన్ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు హోం మంత్రి అనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం సభ్యులు హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు రెవెన్యూ శాఖకు సంబంధించిన నూతన సంవత్సర డైరీని మంత్రికు అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం సభ్యులు హోం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సంఘం తరఫున రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.

# జగన్ పబ్లిసిటీ కోసం రూ. 22 కోట్ల ప్రజాధనం వృథా

● ప్రచార పిచ్చితోనే పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ● రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




అద్దంకి: ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోను ముద్రించారని మంత్రి ఆరోపించారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేయడం కోసం వైసీపీ ప్రభుత్వ పెద్దలు సుమారు రూ. 22 కోట్ల ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా జే. పంగులూరు మండలం చందలూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పాస్ పుస్తకాలు రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా రూపొందించినవని వివరించారు. గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పులను సరిదిద్ది, ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్‌తో పాటు ఇతర వివరాలను పరిశీలించి, పాస్ పుస్తకాలలో ఉన్న తప్పులను అక్కడికక్కడే సరిదిద్దే విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి గొట్టిపాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా గతంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చందలూరు పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో మధ్యాహ్న భోజనం బయట ఆవరణలో కూర్చొని తినడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. విద్యార్థుల అభ్యర్థనకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 35 లక్షలు కేటాయించి, పనులు ప్రారంభింపజేశారు. నేడు చందలూరు పర్యటనలో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన భోజనశాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం భోజనశాలను ఏర్పాటు చేసినందుకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు విద్యార్థిని, విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు 373 సైకిళ్ల పంపిణీ రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా కూటమి ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జే.పంగులూరు మండలం చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.



రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్, అసిస్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థల ఆర్థిక సహకారంతో మొత్తం 373 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఇప్పటి వరకు సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ సుమారు 600కు పైగా సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# బాలికల సంక్షేమంపై రాజీ పడే ప్రసక్తే లేదు

● పేద విద్యార్థుల సంక్షేమంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ ● విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు అందిస్తున్నాం
● గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ




అమరావతి / గుంటూరు : బాలికల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వంటగది, మరుగుదొడ్లుతో పాటు ప్రాంగణమంతా మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి వారితో కలిసి భోజనం చేశారు. వసతి గృహంలో పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....పేద విద్యార్థుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు వసతి గృహాల్లో మెరుగైన సంక్షేమం, సౌకర్యాలు అందిస్తున్నాం. పేద విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. బాలికల భద్రత, ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే గళ్లా మాధవి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కలెక్టర్ తమీమ్ అన్సారియా వసతిగృహం తనిఖీలో పాల్గొన్నారు.



స్పెషల్షోలకు అనుమతివ్వండి


# హైకోర్టులో చిత్ర నిర్మాతల పిటిషన్లు



హైదరాబాద్ : సంక్రాంతి పండుగకు ప్రేక్షకులను అలరించేందుకు పలు తెలుగు సినిమాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా అగ్ర కథానాయకులు ప్రభాస్ ది రాజాసాబ్, మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్‌గారు చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన నిర్మాతలు : తాజాగా రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వాలని అప్పీలు దాఖలు చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి టికెట్ ధరలు పెంచకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. గతంలో సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని అప్పీలులో నిర్మాతలు పేర్కొన్నారు.హోం శాఖ కార్యదర్శికి సూచించండి : టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీనికోసం హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్కు దరఖాస్తు చేసుకున్నట్లు చిత్ర నిర్మాతలు వెల్లడించారు. తమ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. న్యాయవాదుల విజ్ఞప్తిని హైకోర్టు నిరాకరించింది. చిత్రనిర్మాతల పిటిషన్లపై రేపు మంగళవారం విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.సింగిల్ స్క్రీన్స్లో ప్రీమియర్కు రూ.800 : జనవరి 9న ది రాజాసాబ్ సినిమా విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి ప్రత్యేకంగా ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (ట్యాక్సుతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (ట్యాక్సుతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి) 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి) మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 మేర పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణను మంగళవారం చేపడతామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి కోర్టు ఇచ్చే ఆదేశాలను అనుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై యాజమాన్య నిర్లక్ష్యం

నేడు టీజీ ఎస్‌పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ వద్ద నిరసన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్త యాజమాన్యం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో జరిగిన పీఎన్‌సీ సమావేశాల్లో అంగీకరించిన అంశాలను ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అసోసియేషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ ఎస్టి ఎస్సీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి జీ. బీచుపల్లి తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కాన్సిక్వెన్షియల్ సీనియారిటీపై కోర్టు కేసుల్లో కావాలనే జాప్యం, 20142022 కాలానికి ఇయర్-వైజ్ డీపీసీ ప్యానెల్స్ సిద్ధం చేయక పోవడం, అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన పదోన్నతులు కల్పించ కపోవడం, ఆర్టిజన్లపై వివక్షపూరిత చర్యలు, సస్పెన్షన్లు , మహబూబ్‌నగర్ లో చీఫ్ ఇంజనీర్ జోన్ ఏర్పాటు , 2004కు ముందు నియామకులకి జీపీఎఫ్ వర్తింపజేయడం, పెండింగ్‌లో ఉన్న మెడికల్, అత్యవసర బదిలీల పరిష్కారం పై విద్యుత్ యాజమాన్యానికి విన్నవించిన పట్టించుకోలేదని, ఈ క్రమంలో నేడు మధ్యాహ్నం లంచ్ అవర్ డొమాన్స్ట్రేషన్‌లో పాల్గొంటున్నామని అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని వారు విద్యుత్ శాఖ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

● ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం ● స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్
● ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ ? రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, “పర్ డ్రాప్ మోర్ క్రాప్” నుంచి “పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్” దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 2030 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. చిన్న, సన్నకారు మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 55%, ఇతర రైతులకు 45% సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై “ఏపీ ఎంఐపీ ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు





# తెలుగు రాష్ట్రాల నడుమ
# జల జగడాలు


## ఏపీ లో ప్రాజెక్టులు అక్రమమంటున్న తెలంగాణ
## సముద్రంలో కలుస్తున్న వృధా నీటినే వాడుకుంటున్నామన్న ఏపీ

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాలు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి కంటే.. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మరింత పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల మధ్య ప్రధానంగా కృష్ణా నది, గోదావరి నదిలపైనే వివాదం ఉంది. నీటి వాటా ఎంత, ఎవరు ఎంత నీరు వాడాలి, కొత్త ప్రాజెక్టులు చట్టబద్ధమా కాదా, అనధికారంగా నీటిని మళ్లిస్తున్నారా అనే విషయాలపైనే ప్రధానంగా గొడవలు జరుగుతున్నాయి. పెన్నా, వంశధార లాంటి నదులపై కూడా వివాదాలు ఉన్నప్పటికీ, అవి ఆంధ్రప్రదేశ్‌కు ఇతర రాష్ట్రాలతో ఉన్నవి. తెలుగు రాష్ట్రాల మధ్య అసలు పెద్ద వివాదాలు మాత్రం కృష్ణా, గోదావరి నదులపైనే ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్స్, రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. గత నెల రోజులుగా తెలంగాణలో నదీ జలాలపైనే తీవ్ర చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ హయాంలో నీటి పంపకాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది అని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నీటి పంపకాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దాని ఫలితంగా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుంది అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారం విషయంలో కేంద్ర చొరవచూపింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ అసెంబ్లీలో రేపు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇవ్వనున్నారు. అయితే ఇటీవల ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ తెలంగాణకు వాటాగా రావాల్సిన నదీ జలాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటం వలన ఆ నీటిని వాడుతోందని ఆరోపించింది. అంతేకాదు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ను ఎకాఎకిన్ వెనక్కి పంపించింది అంటూ సంచలన ఆరోపణ చేసింది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాలపై ఇరు రాష్ట్రాల నీటి వాటాల గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ క్లారిటీ ఇవ్వనున్నారు.

**కృష్ణా నది జలాల వివాదం:** కృష్ణా నది మొత్తం 1,400 కిలోమీటర్లు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది. మొదట 1969లో ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 1 ప్రకారం కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న నీరు 2,060 టిఎంసి గా లెక్కించారు. అందులో మహారాష్ట్రకు 560 టిఎంసి , కర్ణాటకకు 700 టిఎంసి , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టిఎంసి కేటాయించారు. తర్వాత 2010లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ -2 మొత్తం నీటిని 2,578టిఎంసి గా పెంచింది. అప్పట్లో మహారాష్ట్రకు 666 టిఎంసి కర్ణాటకకు 907 టిఎంసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,005 టిఎంసి ఇచ్చారు.

2014 రాష్ట్ర విభజన తర్వాత ఈ 1,005 టిఎంసి ని జిల్లాల ఆధారంగా పంచారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 512 టిఎంసి (66%), తెలంగాణకు సుమారు 299 టిఎంసి (34%) ఇచ్చారు. అయితే ఇక్కడే




అసలు వివాదం మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం తమకు 299 టిఎంసి చాలా తక్కువ అని అంటుండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఇది ట్రిబ్యునల్ నిర్ణయం కాబట్టి మార్చలేమని చెబుతోంది.

శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటిని ఎవరు ఎప్పుడు వాడాలి అనే విషయంలో కూడా తరచూ గొడవలు జరుగుతున్నాయి. పట్టిసీమ, పులిచింతల వంటి ప్రాజెక్టుల ద్వారా ఏపీ నీటిని మళ్లిస్తోందని తెలంగాణ ఆరోపిస్తుండగా.. పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ స్కీమ్ తెలంగాణ నీటిని వాడుతుందని ఏపి ఆరోపిస్తోంది. 2025లో కేంద్రం జోక్యంతో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు , రియల్‌టైమ్ నీటి లెక్కల కోసం టెలిమెట్రీ సిస్టమ్ అమలుపై ఇరు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరింది.

**గోదావరి నది జలాల వివాదం:** ఇక గోదావరి నది మొత్తం 1,465 కిలోమీటర్లు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహిస్తుంది. ఈ నదిలో మొత్తం నీరు సుమారు 3,200 టిఎంసి లుగా ఉంటుందని అంచనా. 1969లో ఏర్పాటైన గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1,480 టిఎంసి కేటాయిం చారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 960 టిఎంసి (65%), తెలంగాణకు సుమారు 520 టిఎంసి (35%) ఇచ్చారు.అయితే ఇక్కడ ప్రధాన వివాదం పోలవరం ప్రాజెక్టు. పోలవరం వల్ల తమ రాష్ట్రంలో ముంపు ప్రాంతాలు పెరుగుతాయని తెలంగాణ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఇది జాతీయ ప్రాజెక్టు, కేంద్ర అనుమతులతోనే నిర్మిస్తున్నామని చెబుతోంది. అలాగే గోదావరి నీటిని కృష్ణాకు మళ్లించే బనకచెర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలపగా.. ఏపీ వెనక్కి తగ్గి ఆ ప్రాజెక్టు డీపీఆర్ లు క్యాన్సిల్ చేసింది. అయితే అదే ప్రాజెక్టును పేరు మార్చి నల్లమల సాగర్ గా కేంద్రానికి మరో కొత్త డీపీఆర్ పంపగా.. దానిపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలుపుతోంది. ట్రిబ్యునల్ ప్రకారం 1,486 టిఎంసి మాత్రమే అనుమతి ఉందని, అంతకంటే ఎక్కువ నీటిని ఏపీ మళ్లిస్తోందని టిఎస్ ఆరోపిస్తోంది. 2025లో కేంద్రం గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు, టెలిమెట్రీ అమలు పై నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలపై సిడబ్ల్యూసి కూడా పరిశీలన చేస్తోంది.

**ఫలితం ఏమైందంటే..** మొత్తానికి తెలుగు రాష్కట్రాల మధ్య నదీ జలాల వివాదం ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదు. కృష్ణా నదిలో 299 టిఎసం వెసర్స్ 512 టిఎంసి , గోదావరిలో 520 టిఎంసి వెసర్స్ 960 టిఎంసి అనే నంబర్లే ప్రధాన సమస్యగా ఉన్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, ఎన్నికల ప్రభావం వల్ల ఈ వివాదాలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే 2025 నాటికి కేంద్ర ప్రభుత్వం బోర్డులు, కమిటీల ద్వారా సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోంది. తుది నిర్ణయాలు వస్తేనే ఈ నదీ జలాల వివాదానికి పూర్తిస్థాయి పరిష్కారం దొరుకుతుంది నీటి పారుదలరంగ నిపుణులు భావిస్తున్నారు.



**కమిటీకి చైర్మన్‌గా సీడబ్ల్యూసీ చైర్మన్:** ఇకపోతే కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)చైర్మన్ ఈ నూతన కమిటీకి కూడా చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) చైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు సైతం ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని కేంద్రం ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

**కమిటీ ప్రధాన లక్ష్యాలు :** ఈ కమిటీ ప్రధానంగా రాష్ట్ర విభజన చట్టం-2014లోని సెక్షన్ 89 ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలపై దృష్టి సారిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల నికర పంపిణీ, శ్రీశైలం , నాగార్జునసాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు, ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతల బదిలీ వంటి అంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ముఖ్యంగా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ , పోలవరం వంటి వివాదాస్పద అంశాలపై సాంకేతిక నివేదికలను సిద్ధంచేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంది.


**ప్రాధాన్యత, పర్యవసానాలు :** కేంద్ర జలశక్తి శాఖ మంత్రి , ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన భేటీలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. గతంలో ట్రిబ్యునళ్లలో విచారణలు ఏళ్ల తరబడి సాగగా, ఇప్పుడు ఈ సాంకేతిక కమిటీ ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు, గోదావరి బోర్డు కార్యాలయాన్ని తెలంగాణకు తరలించే ప్రక్రియపై కూడా ఈ కమిటీ సమన్వయం చేయనుంది. ఈ కమిటీ నిర్ణయాలు రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేకూర్చడంతో పాటు, అనవసరమైన రాజకీయ ఘర్షణలను తగ్గించగలవని కేంద్రం ఆశిస్తోంది.

**కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువు పొడిగింపు** ఇదిలా ఉంటే గతేడాది జూలైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 26 జూలై వరకు పొడిగించింది.

**గత11 ఏళ్లుగా..** గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి . సహకార సమాఖ్య విధానంతో ఈ సమస్య పరిష్కారానికి అనేక సూచనలు చేసింది. దీనిపై అనేక సార్లు అధికారులను కృష్ణా, గోదావరి బోర్డులు సమావేశం నిర్వహించాయి. రెండు రాష్ట్రాల నుంచి వారి వారి వాదనలు విన్నాయి . అంతే కాకుండా 2025 జూలై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో కీలక భేటీ కూడా నిర్వహించారు.

**పోలవరం - బనకచర్ల..** ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం,బనకచర్ల ప్రాజెక్టుతో పాటు వరదల సమయంలో మిగులు జలాలపై కూడా భేటీలో చర్చ జరిగింది. టెక్నికల్ సమస్యలు పరిష్కారమైతేనే నీటి కేటాయింపులపై తుది నిర్ణయానికి వచ్చి రెండు రాష్ట్రాలకు న్యాయం చేయడానికి వీలుంటుంది. అందులో భాగంగానే 2025 జూలై 16న జరిగిన భేటీలో ముందు సాంకేతిక నిపుణులను నియమించి ఆచరణ సాధ్యమైన సూచనలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే.. ఏపీ, తెలంగాణ మధ్య ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ కృషి చేయనుంది.


**గొట్టిపాటి న్యాగేశ్వరర్యావు**
**ఏపీ బ్యూరో ప్రతినిధి - ఒంగోలు**

### లబ్ధికోసం కేసీఆర్ యత్నం


తెలుగుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి "ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

### వివ్వాదాలు పరిష్కరించుకుందాం : చంద్రబాబు

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రెండు రాష్ట్రాలూ సమైక్యంగా ఉంటేనే తెలుగు జాతి పురోగతి సాధ్యమవుతుందన్నారు. కలసి ఉంటే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చుని.. మన మధ్య విద్వేషాలు ఉండకూడదని సూచించారు. గోదావరి నదిలో కావలసినంత నీరుందని.. ఈ నదిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా నీటికి కొరతే ఉండదని స్పష్టంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి నదిపై తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకుంటుంటే తానెప్పుడూ అడ్డు చెప్పలేదని గుర్తుచేశారు. గుంటూరు శివారులో సోమవారం ముగిసిన ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలను ప్రస్తావించారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి వీటి లోతుల్లోకి వెళ్లడం లేదని, ఐక్యత గురించే మాట్లాడతానని తెలిపారు. 'మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా, తెలుగే మనకు మాతృభాష. తెలుగు వారంతా ఐకమత్యంగా ఉంటేనే అగ్రస్థానంలో నిలుస్తాం. నాడు సాగునీటి వ్యవస్థకు దారి చూపింది ఎన్టీఆరే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన హయాంలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశాను. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని పొదుపు చేసి 20 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశా. అలీసాగర్, గుప్త, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం. ఆంధ్ర ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరు అందించాం. అన్నారు చంద్రబాబు

**గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధా :** ప్రతి ఏడాది గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోతోంది. గతేడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి సుమారు 6,282 టీఎంసీలు సముద్రంలో కలిశాయి. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీళ్లను తెలంగాణ వాడుకున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా నేనెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. దేశంలో నీటి సమస్యల పరిష్కారం కావాలన్నదే నా అభీష్టం. అందుకోసం నదులన్నింటినీ అనుసంధానించి నీటిని పూర్తిగా వినియోగించుకోవాలి. గంగానది నుంచి కావేరి వరకూ నదుల అనుసంధానం జరగాలి. ఏపీలో కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరిగింది. అలాగే రాష్ట్రంలోని అన్ని నదుల అనుసంధానమూ జరగాలి. గోదావరిలో నీళ్లు తెలంగాణ వాడుకున్నా ఇబ్బందేమీ లేదు. తెలుగు ప్రజల మధ్య విభేదాలు వద్దు. నా జీవితాశయం ఒక్కటే.. రెండు తెలుగు రాష్ట్రాలూ సహకారంతో కలిసే ఉండాలి' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

# స్మిత్ రికార్డు సెంచరీ




| PLAYER | RUNS | INNINGS | AVG. |
|---|---|---|---|
| D. BRADMAN | 5028 | 63 | 89.78 |
| S. SMITH | 3682 | 73 | 57.53 |
| J. HOBBS | 3636 | 71 | 54.26 |
| A. BORDER | 3222 | 73 | 55.55 |
| S. WAUGH | 3173 | 72 | 58.75 |

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఐదవ యాషెస్ టెస్టు మూడవ రోజున ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ తన 37వ టెస్ట్ సెంచరీని సాధించాడు. ఈ సందర్భంగా, అతను తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రెండు రికార్డులను బద్దలు కొట్టాడు. తన 37వ సెంచరీతో, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీల విషయంలో రాహుల్ ద్రవిడ్‌ను అధిగమించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ అజేయంగా 129 పరుగులు చేశాడు మరియు టెస్ట్ మ్యాచ్ నాలుగవ రోజున తన ఇన్నింగ్స్‌ను కొనసాగించనున్నాడు.స్మిత్ ద్రవిడ్‌ను అధిగమించాడు ఈ ఆస్ట్రేలియా బ్యాటర్ ఐదవ యాషెస్ టెస్టులో భారత దిగ్గజాన్ని అధిగమించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్ల జాబితాలో అతను ఇప్పుడు ఆరవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన సచిన్ టెండూల్కర్ (51), దక్షిణాఫ్రికాకు చెందిన జ్వాస్ కల్లిస్ (45), ఆస్ట్రేలియాకు చెందిన రికీ పాంటింగ్ (41), ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ (41) మరియు శ్రీలంకకు చెందిన కుమార సంగక్కర (38) మాత్రమే అతని కంటే ముందున్నారు. యాషెస్‌లో అత్యధిక సెంచరీల పరంగా రెండవ స్థానం 36 ఏళ్ల స్మిత్ యాషెస్‌లో తన 13వ సెంచరీని సాధించి, 1908 మరియు 1930 మధ్య_రీర్లో 12 యాషెస్ సెంచరీలు సాధించిన ఇంగ్లాండ్ దిగ్గజం జాక్ హాబ్స్‌ను అధిగమించాడు. 37 యాషెస్ టెస్టుల్లో 19 సెంచరీలు సాధించిన డాన్ బ్రాడ్‌మాన్ కంటే మాత్రమే స్మిత్ ఇప్పుడు వెనుకబడి ఉన్నాడు. డాన్ బ్రాడ్‌మాన్ (ఆస్ట్రేలియా): 37 మ్యాచ్‌లు, 19 సెంచరీలు

స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా): 41 మ్యాచ్‌లు, 13 సెంచరీలు


జాక్ హాబ్స్ (ఇంగ్లాండ్): 41 మ్యాచ్‌లు, 12 సెంచరీలు

స్టీవ్ వా (ఆస్ట్రేలియా): 45 మ్యాచ్‌లు, 10 సెంచరీలు

ఎస్‌సిజిలో అత్యధిక పరుగులు చేసిన వారిలో రెండవ స్థానం స్మిత్ ఈ రోజు విధ్వంసం సృష్టించాడు, తన అద్భుతమైన ఇన్నింగ్స్ సమయంలో రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సిజి)లో 1206 పరుగులు సాధించాడు. మరియు రికీ పాంటింగ్ చేసిన 1480 పరుగుల కంటే మాత్రమే వెనుకబడి ఉన్నాడు. అలాగే, యాషెస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అతను రెండవ స్థానానికి చేరుకున్నాడు, ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు 3682 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పటిష్టమైన స్థితిలో ఇంగ్లాండ్ చేసిన 384 పరుగులకు సమాధానంగా, టెస్టు మూడవ రోజు ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 518/7 పరుగులు చేసి, 134 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది.



# పడిక్కల్ రికార్డు ఫామ్




న్యూజిలాండ్తో జరగబోయే సిరీస్ కోసం జట్టులో వన్డే జట్టు నుండి దేవదత్ పడిక్కల్ను పక్కన పెట్టడం అతని అద్భుతమైన ఫామ్కు ఎలాంటి ఆటంకం కలిగించలేదు, మరియు ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్లో మరో యాభైకి పైగా పరుగులు సాధించాడు. అహ్మదాబాద్లోని గుజరాత్ కాలేజ్ గ్రౌండ్లో రాజస్థాన్తో జరిగిన మ్యాచ్లో ఈ ఎడిషన్లో తన ఐదవ సెంచరీని కోల్పోయినప్పటికీ, ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ రికార్డుల పుస్తకాల్లో తన పేరును లిఖించుకుని, ఒక ప్రత్యేకమైన ఘనతను సాధించాడు.అతను 91 పరుగులు చేసి మానవ్ సుతార్ బౌలింగ్లో అవుటయ్యాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 34 ఇన్నింగ్స్లో 13 సెంచరీలు సాధించాడు, అతని కంటే ముందు కేవలం కొద్దిమంది మాత్రమే ఉన్నారు – మహారాష్ట్రకు చెందిన అంకిత్ బావనే (99 మ్యాచ్లలో 15) మరియు రుతురాజ్ గైక్వాడ్ (57 మ్యాచ్లలో 14). పడిక్కల్ ఆరు ఇన్నింగ్స్లో 600 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు.ఈ ఎడమచేతి వాటం ఆటగాడు 2018లో రాష్ట్ర జట్టు తరపున తన లిస్ట్ ౼ా అరంగేట్రం చేశాడు మరియు ఈ టోర్నమెంట్లో నిలకడగా రాణించే ఆటగాళ్లలో ఒకడిగా ఎదిగాడు. 2019–20 ఎడిషన్లో 11 ఇన్నింగ్స్లో 609 పరుగులు చేశాడు, ఇది టోర్నమెంట్లో అతని రెండవ ప్రదర్శన మాత్రమే. ఆ తర్వాత 2020–21 ఎడిషన్లో ఎనిమిది ఇన్నింగ్స్లో 737 పరుగులు చేశాడు, ఈ క్రమంలో వరుసగా నాలుగు సెంచరీలు సాధించాడు. ఇప్పుడు, ఈ సీజన్లో ఆరు ఇన్నింగ్స్లో 600 పరుగులతో, ఈ 25 ఏళ్ల ఆటగాడు విజయ్ హజారే ట్రోఫీ మూడు సీజన్లలో 600 పరుగులు చేసిన మొదటి బ్యాటర్గా నిలిచాడు.పడిక్కల్ యొక్క లిస్ట్ ౼ా సగటు అద్భుతంగా ఉంది. అతను 38 ఇన్నింగ్స్లో 83.62 సగటుతో పరుగులు చేశాడు, ఇది ఈ ఫార్మాట్లో కనీసం 2000 పరుగులు చేసిన ఏ బ్యాటర్ అయినా సాధించిన అత్యధిక సగటు. పేర్కొన్న ప్రమాణాల ప్రకారం, రుతురాజ్కు 57.69 సగటు ఉండగా, విరాట్ కోహ్లీ 16000 కంటే ఎక్కువ లిస్ట్ ౼ా పరుగులు చేసినప్పటికీ 57.67 సగటును కలిగి ఉన్నాడు.ప్రస్తుత సీజన్లో అతని అద్భుతమైన ఫామ్లో ఉన్నప్పటికీ, బరోడాలో జనవరి 11 నుండి ప్రారంభమయ్యే న్యూజిలాండ్తో సిరీస్ కోసం జట్టును ఎంపిక చేసేటప్పుడు సెలెక్టర్లు పడిక్కల్ను విస్మరించారు. అతను ఇండియా ః౬ః జట్టు తరపున కేవలం రెండు 50 ఓవర్ల మ్యాచ్లు మరియు 2023లో దేవధర్ ట్రోఫీలో మూడు ఇన్నింగ్స్లు మాత్రమే ఆడాడు.

# మలేసియా ఓపెన్‌పై ఆశలు



కొత్త ఏడాది కొత్త సీజన్ను ఘనంగా ఆరంభించాలని భారత షట్లర్లంతా మలేసియా ఓపెన్కు సై అంటున్నారు. అనుభవజ్ఞ?ఉలైన స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ సహా భారత బలగమంతా ఈ టోర్నీ బరిలోకి దిగుతోంది. 14,50,000 డాలర్ల ప్రైజ్మనీ (రూ 13.09 కోట్లు) గల ఈ సూపర్ఉ1000 టోర్నమెంట్ను ఆశావహ దృక్పథంతో ప్రారంభించాలని భారత షట్లర్లు భావిస్తున్నారు.

2025 సీజన్ భారత బ్యాడ్మింటన్కు ఓ చేదుగుళికగా ముగిసింది. స్టార్ ఆటగాళ్ల గాయాలు, నిలకడలేని ఆటతీరు, ప్రధాన టోర్నీలో చెత్త ప్రదర్శన ఇలా చెప్పుకుంటూ పోతే నిరుత్సాహకరంగానే గతేడాది ముగిసింది. దీనిని సాధ్యమైనంత తొందరగా మర్చిపోయి మలేసియా ఓపెన్లో మంచి రోజులను తెచ్చుకోవాలని... తద్వారా వచ్చే వారం సొంతగడ్డ (ఢిల్లీ)పై జరిగే ఇండియా ఓపెన్ సూపర్ఉ750 టోర్నమెంట్లో కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాలని షట్లర్లంతా ఆశిస్తున్నారు.

జియా హెంగ్తో లక్ష్య పోరు :సింగిల్స్లో లక్ష్యసేన్ గుడ్డికంటే మెల్ల నయం అన్నచందంగా ఒకటి అర టోర్నీలో మెరిశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ఉ500 టోర్నీలో టైటిల్ గెలిచాడు. హాంకాంగ్ ఓపెన్ ఫైనల్ చేరాడు. ఇప్పుడు తాజా టోర్నీ సింగపూర్కు చెందిన జియా హెంగ్ జాసన్తో 24 ఏళ్ల స్టార్ షట్లర్ ఈ సీజన్ను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. యూఎస్ ఓపెన్ సూపర్ఉ300 టైటిల్ గెలిచిన యువతార ఆయుశ్ షెట్టి ఈ సీజన్లో ప్రతీ టోర్నీలోనూ నిలకడైన ప్రదర్శన కనబరచడమే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నాడు. తొలి మ్యాచ్లో ఇతనికి క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతున్నాడు. తొలి రౌండ్లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జి జియా (మలేసియా)తో ఆయుశ్ పోటీపడతాడు.

గంపెడాశలతో సింధు : మహిళల సింగిల్స్లో రెండు వరుస ఒలింపిక్ పతకాల విజేత పీవీ సింధు ఈ సీజన్పై గంపెడాశలు పెట్టుకుంది. గాయాల బెడదతోనే గడిచిన గత సీజన్ను మరిపించేలా ఈ ఏడాది తన ప్రదర్శన ఉండాలని గట్టి పట్టుదలతో ఉంది. తొలి పోరులో భారత స్టార్ షట్లర్ సింధు... చైనీస్ తైపీకి చెందిన సంగ్ షువో యున్తో తలపడుతుంది. అయితే ఉన్నతి హుడాకు తొలి రౌండ్లో చైనా గోడ ఎదురవుతోంది. ఆమె టోక్యో ఒలింపిక్స్ చాంపియన్, నాలుగో సీడ్ చెన్ యు ఫె (చైనా)ను ఢీకొట్టనుంది. మోకాలి గాయంతో ఆరు నెలలు పూర్తిగా ఆటకు దూరంగా ఉన్న మాళవిక బన్సోద్... మాజీ ప్రపంచ చాంపియన్, ఏడో సీడ్ రచనొక్ ఇంతనొన్ (థయ్లాండ్)తో సీజన్ను ప్రారంభించనుంది.

సాత్విక్ఉచిరాగ్ల జోరు కొనసాగేనా...

గత ఏడాది ఓవరాల్గా భారత బ్యాడ్మింటన్లోనే అత్యంత మెరుగ్గా, ధీటుగా రాణించిన ఆటగాళ్లెవరైనా ఉంటే సాత్విక్ఉచిరాగ్లే! పెద్దగా కలిసిరాని 2025లో కూడా తమ ఉనికి చాటుకొని జోరు సాగించిన జోడీ... ఇప్పుడు ఇదే ఉత్సాహంతో 2026ను ఘనంగా మొదలుపెట్టాలని అనుకుంటుంది. గత నెల ముగిసిన వరల్డ్ టూర్ ఫైనల్స్లో సెమీస్ దాకా పోరాడిన సాత్విక్ సాయిరాజ్ఉచిరాగ్ షెట్టి జోడీ... హాంకాంగ్ ఓపెన్, చైనా మాస్టర్స్ టోర్నీలలో రన్నరప్గా నిలిచింది. ప్రపంచ చాంపియన్షిప్లో రెండో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరెన్నో టోర్నీలో సెమీస్ చేరింది. తాజా టోర్నీలో సాత్విక్ఉచిరాగ్ ద్వయం... లీ జె హుయ్ఉయంగ్ పొ సున్ (చైనీస్ తైపీ) జంటతో తొలి రౌండ్లో తలపడుతుంది. మరో డబుల్స్ జోడీ ఎమ్.ఆర్. అర్జున్ఉహరిహరన్.... హిరొకి మిడొరికవాఉక్యోహి యమషిత (జపాన్) జంటతో పోటీపడుతుంది.కొత్త ఉత్సాహంతో గాయత్రిఉత్రెసా మహిళల డబుల్స్లో పుల్లెల గాయత్రి గోపీచంద్ఉత్రెసా జాలీ జోడీ నూతనోత్సాహంతో మలేసియా టోర్నీలో దిగుతోంది. గత ఏడాది గాయత్రి భుజం గాయంతో ఇబ్బంది పడింది. ఇటీవల త్రెసాతో కలిసి సయ్యద్ మోడి టోర్నీలో టైటిల్ నిలబెట్టుకోవడం ద్వారా రేసులోకి వచ్చారు. ఈ టోర్నీ తొలి రౌండ్లో గాయత్రిఉత్రెసా జోడీ ఇండోనేసియాకు చెందిన ఫెబ్రియానా ద్విపుజి కుసుమఉమెలిసా ట్రియాస్ పుస్పితసరి జంటతో తలపడనుంది.

## మలేసియా ఓపెన్‌పై ఆశలు



కొత్త ఏడాది కొత్త సీజన్ను ఘనంగా ఆరంభించాలని భారత షట్లర్లంతా మలేసియా ఓపెన్కు సై అంటున్నారు. అనుభవజ్ఞ?ఉలైన స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్ సహా భారత బలగమంతా ఈ టోర్నీ బరిలోకి దిగుతోంది. 14,50,000 డాలర్ల ప్రైజ్మనీ (రూ 13.09 కోట్లు) గల ఈ సూపర్ఉ1000 టోర్నమెంట్ను ఆశావహ దృక్పథంతో ప్రారంభించాలని భారత షట్లర్లు భావిస్తున్నారు.2025 సీజన్ భారత బ్యాడ్మింటన్కు ఓ చేదుగుళికగా ముగిసింది. స్టార్ ఆటగాళ్ల గాయాలు, నిలకడలేని ఆటతీరు, ప్రధాన టోర్నీలో చెత్త ప్రదర్శన ఇలా చెప్పుకుంటూ పోతే నిరుత్సాహకరంగానే గతేడాది ముగిసింది. దీనిని సాధ్యమైనంత తొందరగా మర్చిపోయి మలేసియా ఓపెన్లో మంచి రోజులను తెచ్చుకోవాలని... తద్వారా వచ్చే వారం సొంతగడ్డ (ఢిల్లీ)పై జరిగే ఇండియా ఓపెన్ సూపర్ఉ750 టోర్నమెంట్లో కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగాలని షట్లర్లంతా ఆశిస్తున్నారు.జియా హెంగ్తో లక్ష్య పోరు :సింగిల్స్లో లక్ష్యసేన్ గుడ్డికంటే మెల్ల నయం అన్నచందంగా ఒకటి అర టోర్నీలో మెరిశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ఉ500 టోర్నీలో టైటిల్ గెలిచాడు. హాంకాంగ్ ఓపెన్ ఫైనల్ చేరాడు. ఇప్పుడు తాజా టోర్నీ సింగపూర్కు చెందిన జియా హెంగ్ జాసన్తో 24 ఏళ్ల స్టార్ షట్లర్ ఈ సీజన్ను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. యూఎస్ ఓపెన్ సూపర్ఉ300 టైటిల్ గెలిచిన యువతార ఆయుశ్ షెట్టి ఈ సీజన్లో ప్రతీ టోర్నీలోనూ నిలకడైన ప్రదర్శన కనబరచడమే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నాడు. తొలి మ్యాచ్లో ఇతనికి క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతున్నాడు. తొలి రౌండ్లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ జి జియా (మలేసియా)తో ఆయుశ్ పోటీపడతాడు.

## బిగ్ అకాడమీ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెటర్ యువరాజ్ సింగ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత క్రికెటర్ యువరాజ్ సింగ్‌ను బిగ్ అకాడమీ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది . ఆయన విజయవంతమైన ప్రయాణం అకాడమీ విశ్వసించే క్రమశిక్షణ, పట్టుదల ఏకాగ్రతల సమ్మేళనంతో సరిపోల్చదగినదిగా పేర్కొంది. నగరంలోని నోవోటెల్ హెచ్‌ఐసిసిలో జరిగిన కార్యక్రమంలో భారత క్రికెటర్ యువరాజ్ సింగ్ , ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి. ఆనంద్ , బిగ్ టీవీ వ్యవస్థాపకుడు ఛైర్మన్ విజయ్ రెడ్డి , బిగ్ టీవీ మలయాళం వ్యవస్థాపక డైరెక్టర్ మేనేజింగ్ ఎడిటర్ అనిల్ ఆయూర్,సినీ హాస్యనటుడు బ్రహ్మానందంలతో కలిసి బిగ్ అకాడమీని ప్రారభించారు. ఈ సందర్భంగా స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న విద్యా వ్యవస్థలో ఆవిష్కరణ జవాబుదారీతనాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. బిగ్ అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఓ రమణ భూపతి మాట్లాడుతూ విద్యా నైపుణ్యాన్ని మానసిక శ్రేయస్సుతో సమతుల్యం చేసే నిర్మాణాత్మక, విద్యార్థిఉకేంద్రీకృత విద్యా వ్యవస్థను సృష్టించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# సలాహ్–ఒసింహెన్ షో

సోమవారం బెనిన్పై జరిగిన మ్యాచ్లో మొహమ్మద్ సలాహ్ అదనపు సమయంలో ఈజిప్టును ఓడించి, ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్లో ఫారోస్ జట్టు క్వార్టర్ ఫైనల్కు చేరుస్తాడు. మొజాంబిక్తో జరిగిన చివరి–16 మ్యాచ్లో నైజీరియా అద్భుతమైన విజయాన్ని సాధించడానికి ముందు విక్టర్ ఒసిమ్హెన్ రెండుసార్లు గోల్ చేశాడు. అగాదిర్లో జరిగిన చివరి–16 మ్యాచ్లో మెరిసే మిన్నోస్ బెనిన్పై ఈజిప్షియన్లు 124 నిమిషాల తర్వాత_ప్టెన్ సలాహ్ 3–1 అదనపు సమయంలో గోల్ చేసి విజయం సాధించారు.ఈజిప్ట్ సాధించిన ఏడు ఆఫ్కాన్ టైటిళ్ల సంఖ్య మరే ఇతర దేశం కంటే ఎక్కువ, కానీ ఆ విజయాలలో చివరిది 2010లో వచ్చింది మరియు లివర్పూల్ సూపర్స్టార్ సలాహ్ పోటీలో ఎప్పుడూ విజేత పతకాన్ని అందుకోలేదు.మార్వాన్ అటియా 69 నిమిషాల్లో ఫారోస్ జట్టును ఆధిక్యంలోకి నెట్టాడు, మొహమ్మద్ హానీ సెట్ చేసిన తర్వాత బాక్స్ వెలుపల నుండి అద్భుతంగా నెట్ పైకప్పులోకి అడుగుపెట్టాడు.ప్రపంచ ర్యాంకింగ్స్లో బెనిన్ ఈజిప్ట్ కంటే 57 స్థానాలు వెనుకబడి ఉంది, కానీ గోల్ కీపర్ మొహమ్మద్ ఎల్ షెనావి తన లైన్ నుండి మొహమ్మద్ టిజాని క్రాస్ను పామ్ చేయడంలో అద్భుతంగా రాణించిన తర్వాత జోడెల్ డోసౌ 83వ నిమిషంలో గోల్ చేయడం ద్వారా వారు అదనపు సమయాన్ని ఉపయోగించుకున్నారు.డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో చేతిలో పెనాల్టీలతో చివరి 16లో నిష్క్రమించిన 2024 పునరావృతం కాకుండా ఈజిప్ట్ చూస్తుండటంతో వారు అదనపు సమయానికి వెళ్లారు.అదనపు వ్యవధిలో యాసర్ ఇబ్రహీం ఈజిప్ట్ను వెనక్కి నెట్టి ముందు నిలిచాడు, టోర్నమెంట్లో సలా తన మూడవ గోల్తో బ్రేక్అవే ఫలితంపై ఏవైనా సందేహాలను ముగించాడు.క్వార్టర్ ఫైనల్స్లో శనివారం టైటిల్ హోల్డర్లు ఐవరీ కోస్ట్ లేదా బుర్కినా ఫాసోతో తలపడటానికి ఈజిప్ట్ ఇప్పుడు అగాదిర్లో ఉంటుంది.ఃఆటకు ముందు, సులభమైన జట్లు లేవని నేను చెప్పాను మరియు బెనిన్ కఠినమైన ప్రత్యర్థులు. ఈజిప్ట్ గొప్ప జట్టు మరియు నా ప్రజలను సంతోషపెట్టాలనుకుంటున్నానుః అని ఫారోస్ కోచ్ హొసామ్ హసన్ అన్నారు.సూపర్ ఈగల్స్ ఆకట్టుకుంది –ఫెస్లో వర్షం పడుతున్న రాత్రి నైజీరియా మొజాంబిక్ను 4–0 తేడాతో ఓడించడంతో ఒసింహెన్ రెండు గోల్స్ సాధించాడు మరియు అడెమోలా లుక్మాన్ అన్ని గోల్స్లో పాత్ర పోషించాడు.ఒసింహెన్ మాదిరిగానే ఆఫ్రికన్ ఫుట్బాల్ క్రీడాకారుడు ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్న అట్లాంటా ఫార్వర్డ్ లుక్మాన్ 20 నిమిషాల తర్వాత అకోర్ ఆడమ్స్ సహాయంతో స్కోరింగ్ను ప్రారంభించాడు.తన ట్రేడ్మార్క్ మాస్క్ ధరించకుండానే ఆటను ప్రారంభించిన ఒసింహెన్, ఎడమ వైపు నుండి లుక్మాన్ క్రాస్ను ఆడమ్స్ అందించిన 25 నిమిషాల తర్వాత నైజీరియాకు రెండవ గోల్ కొట్టడానికి ముందు ముఖ కవచాన్ని పునరుద్ధరించాడు.హాఫ్ టైమ్ తర్వాత గలాటసారే ఫార్వర్డ్ లుక్మాన్ డెలివరీ ద్వారా



మళ్ళీ గోల్ చేశాడు, ఏడు కప్ ఆఫ్ నేషన్స్ ప్రదర్శనల తర్వాత మూడు ఆటలలో అతని మూడవ గోల్.2010లో అంగోలాలో జరిగిన టోర్నమెంట్లో సెమీ–ఫైనల్స్లో ఈజిప్ట్ అల్జీరియాను 4–0తో ఓడించిన తర్వాత సూపర్ ఈగల్స్ ఆఫ్కాన్ నాకౌట్ టైలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేయడంతో, సెవిల్లా ఫార్వర్డ్ ఆడమ్స్ చివరి నుండి నాల్గవ పావుగంట వ్యవధిలో రైఫిల్ చేయడంతో లుక్మాన్ మళ్ళీ ఆధిక్యంలోకి వెళ్ళాడు.ఃనేను చాలా సంతోషంగా ఉన్నాను. ఇది జట్టు నుండి మంచి ప్రదర్శన, నాలుగు గోల్స్ చేయడం. సంతోషించడానికి చాలా ఉన్నాయి. మనం మంచి పనిని కొనసాగించగలమని ఆశిస్తున్నానుః అని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికైన లుక్మాన్ అన్నారు.మొజాంబిక్ ఇంటికి వెళ్ళింది కానీ వారు మొదటిసారి నాకౌట్ దశకు చేరుకున్న తర్వాత ఈ కప్ ఆఫ్ నేషన్స్ వారికి విజయంగా మిగిలిపోవచ్చు.ప్రపంచ కప్కు అర్హత సాధించడంలో తమ వైఫల్యానికి పరిహారం చెల్లించుకోవాలనే దృఢ సంకల్పంతో, నైజీరియా శనివారం మర్రకేష్లో అల్జీరియా లేదా ఐ= కాంగోతో జరిగే చివరి–ఎనిమిది మ్యాచ్కు చేరుకుంటుంది.ఆ జట్లు మంగళవారం రాబాట్లో చివరి 16 జట్లలో తలపడతాయి మరియు ఐ= కాంగో ఆ ఆటలో విజయం సాధిస్తే నవంబర్లో జరిగే ప్రపంచ కప్ అర్హత ప్లే–ఆఫ్లో లియోపార్డ్స్లో జరిగిన పెనాల్టీలపై ఓటమికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం నైజీరియాకు లభిస్తుంది.మంగళవారం నాడు అల్జీరియా కాంగోతో చివరి 16 మ్యాచ్లు జరుగుతాయి, ఆ తర్వాత ఐవోరియన్లు మర్రకేష్లో పశ్చిమ ఆఫ్రికా పొరుగున ఉన్న బుర్కినా ఫాసోతో తలపడతారు.



## మంత్రులతో కలిసి పూలే సినిమా చూసిన సీఎం

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన పూలే సినిమాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీక్షించారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత, ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి అసెంబ్లీ నుంచి ఆర్టీసీ బస్సులో ప్రసాద్ ల్యాబ్‌కు చేరుకున్నారు. సామాన్య ప్రజల మాదిరిగానే ప్రజాప్రతినిధులందరూ బస్సులో ప్రయాణించడం విశేషం. సీఎం ప్రయాణిస్తున్న బస్సుకు పోలీసులు భారీ భద్రత కల్పించారు. అనంత్ మహదేవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ హిందీ చిత్రం గతేడాది ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. చిత్రంలో జ్యోతిరావు పూలేగా ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి పూలేగా పత్రలేఖ పాల్ నటించారు. కుల నిర్మూలన కోసం ఆ దంపతులు చేసిన పోరాటాన్ని, మహిళా విద్య కోసం వారు ఎదుర్కొన్న సవాళ్లను సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. సామాజిక సంస్కర్తల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.

## మన శంకర వర ప్రసాద్ గారులో వింటేజ్ మెగాస్టార్

### - నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌మెంట్ ;మన శంకర వర ప్రసాద్ గారుతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథనాయికగా నటిస్తుండగా, శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సినిమా ప్రమోషన్‌లు అద్భుతంగా జరుగుతున్నాయి. ట్రైలర్, పాటలు సినిమా పై అంచనాలను భారీగా పెంచాయి. ;మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నిన్న సెన్సార్ జరిగింది కదా.. రిపోర్ట్ ఎలా వుంది?**

చాలా మంచి రిపోర్ట్ వచ్చింది. సినిమాని చాలా ఎంజాయ్ చేశారు. క్లిన్ ఫిల్మ్. ఫుల్ ఫ్యామిలీ ఫన్. పిల్లలు, ఫ్యామిలీతో కలసి అందరూ చూసే సినిమా అని చెప్పారు.

**ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి చేసిన సినిమా కదా.. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత అభిమానులు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది?**

ఇద్దరి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా నుంచి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చిరంజీవి గారు, వెంకటేష్ గారు ఇద్దరూ చాలా హ్యాపీగా కలిసి పని చేశారు.

**సుస్మిత గారు. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ కదా.. ఈ ప్రాసెస్ ని ఎలా ఎంజాయ్ చేశారు?**

ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తున్నాము. నాన్నగారి కోర్ జానర్ లో చేయడం, అనిల్ గారు ఆ జానర్ ని తీసుకోవడం సూపర్బ్. సాహు గారితో జర్నీ బ్యూటీఫుల్. ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ కాంబినేషన్ మళ్ళీ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. నాన్న గారు బరువు తగ్గడంతో పాటు ఫిట్ నెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. చాలా కొత్త ఛార్మ్ తో కనిపించారు. దీంతో ఆయనకి కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం కూడా మాకు ఈజీ అయ్యింది.

**సాహు గారు.. సంక్రాంతికి చాలా సినిమా వున్నాయి.. థియేటర్స్ ఇబ్బంది ఉంటుందనే మాట వినిపిస్తుంది ?**

మాకు రన్నింగ్ డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నారు. సంక్రాంతిలో ముందు నుంచి మా సినిమా వుంది. అయితే ఇన్ని సినిమాలు వస్తున్నప్పుడు ఒకటో అర థియేటర్స్ తగ్గడం సహజమే. కాకపోతే మా సినిమా వరకూ థియేటర్స్ సమస్య పెద్దగా లేదు.

**సుస్మిత గారు .. వెంకటేష్ గారి పాత్ర ఎలా ఉండబోతోంది?**

వెంకటేష్ గారు బిగ్ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన వచ్చిన తర్వాత ఫన్ మరింత గా రైజ్ అవుతుంది. చాలా ముఖ్యమైన పాత్ర. చాలా ఎంటర్‌టైన్‌మెంట్ వున్న రిచ్ క్యారెక్టర్.

**సాహు గారు.. చిరంజీవి గారి పాత్ర ఎలా వుంటుంది ?**

ట్రైలర్ చిరంజీవి గారి క్యారెక్టర్ కి సంబంధించి షేడ్స్ చూపించాం. ఆయన క్యారెక్టర్‌లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వుంటాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్ వుంటాయి. ట్రైలర్ జస్ట్ సాంపిల్ మాత్రమే. ట్రైలర్ లో చిరంజీవి గారు క్యారెక్టర్ ని పరిచయం మాత్రమే చేశాం. సినిమాలో చాలా వుంది.

**చిరంజీవి గారిని ప్రమోషన్స్ లో ఎప్పటినుంచి చూడబోతున్నాం?**

-అన్ని ఏరియాల్లో ప్రమోషన్స్ అద్భుతంగా జరుగుతున్నాయి. అనిల్ గారు ఫుల్ స్పీడ్ లో ప్రమోషన్స్ చేస్తున్నారు. చిరంజీవి గారు పోస్ట్ ప్రొడక్షన్, డబ్బింగ్ లో బిజీగా వున్నారు. రేపటి నుంచి ఆయన వర్క్ అయిపోతుంది. ఇందులో ఒక స్పెషల్ సాంగ్ వుంది.

**ఈ మూవీ టైటిల్ ఐడియా ఎవరిది?**

ఇది అనిల్ గారి ఐడియా. ఈ క్యారెక్టర్ పై ఫోకస్ ఉండేలా.. ఒరిజినల్ పేరే పెట్టేసుకోవాలని అనిల్ గారు భావించారు.

**సుస్మిత గారు .. చిరంజీవి గారు ఎందరికో స్ఫూర్తి.. మీరు ఆయన దగ్గర నుంచి ఏం నేర్చుకున్నారు?**

నేర్చుకోవాలనే తపన వుంటే ఆయన నుంచి ప్రతిరోజు ఒక పాఠం నేర్చుకోవచ్చు. ఈ సినిమాలో జర్నీ చేస్తున్నప్పుడు ఒక పని మొదలుపెట్టిన తర్వాత దాని కోసం ప్రాణం పెట్టి నిజాయితీగా హార్డ్ వర్క్ చేయాలనేది నేర్చుకున్నాను.

**బాబాయ్ గారితో ఎప్పుడు సినిమా చేస్తున్నారు?**

ఆ గాడ్ గిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్నాను. సినిమా కోసం అడిగాను. లైన్ లో వున్నాను. ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను. (నవ్వుతూ)

**భీమ్స్ మ్యూజిక్ గురించి?**

మ్యూజిక్ అద్భుతంగా చేశారు. పాటలు పెద్ద హిట్ అయ్యాయి. రీరికార్డింగ్ కూడా అదిరిపోతుంది. సమీర్ రెడ్డి గారు అద్భుతమై విజువల్స్ చూపించారు. ఫెంటాస్టిక్‌గా వున్నాయి.

**ప్రిమియర్స్ గురించి?**

టిట్స్ రేట్స్ క్లారిటీ రాగానే.. ప్రిమియర్స్ గురించి చెప్తాం.

సాహుగారు.. ఇంతకీ జన నాయకుడు.. భగవంత్ కేసరి రీమేకా? కదా?

-ట్రైలర్ చూశాకా.. మీకు అర్ధమైవుంటుంది. అది రీమేకే. ట్రైలర్ లో అన్ని చెప్పురు కదా.. సినిమాలో రైట్స్, క్రిడిట్స్ వుంటాయి.



## పైరసీని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో అవగాహన



ఈ అవగాహన ఒప్పందం ద్వారా పైరసీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్ములు, మెసేజింగ్ యాప్‌లు, ఐపిటివి స్ట్రీమ్స్ మరియు మొబైల్ అప్లికేషన్‌లలో జరుగుతున్న డిజిటల్ పైరసీపై రియల్-టైమ్ పర్యవేక్షణ, త్వరితగతిన పైరసీ కంటెంట్ తొలగింపు సమన్వయంతో కూడిన చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబడింది. సినిమా విడుదలైన వెంటనే జరిగే పైరసీ వల్ల పరిశ్రమకు కలిగే భారీ నష్టాలను అరికట్టేందుకు, లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు సినిమా పరిశ్రమ మధ్య వేగవంతమైన సమాచారం పంచుకోవడం, సమర్థవంతమైన సమన్వయం ఈ యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్, టిజిసిఎస్‌బి డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, ఐపిఎస్, అలాగే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ డి. సురేష్ బాబు, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీ కె. అశోక్ కుమార్, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ దిల్ రాజు, నిర్మాతలు శ్రీ కె.ఎల్. దామోదర్ ప్రసాద్, శ్రీ వై. సురేందర్ రెడ్డి, శ్రీమతి సుప్రియ యార్లగడ్డ, యాంటీ వీడియో పైరసీ సెల్ ఛైర్మన్ శ్రీ రాజ్‌కుమార్ ఆకెళ్ళ, యాంటీ వీడియో పైరసీ సెల్ ప్రోజెక్ట్ హెడ్ శ్రీ మణింద్ర బాబు మరియు యాంటీ వీడియో పైరసీ సెల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## భోగీలోని భారీ సెట్‌లో కీలక టాకీ పార్ట్ షూటింగ్ షెడ్యూలు ప్రారంభం



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ భోగి. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా కొత్త షూటింగ్ ఈరోజు హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో ప్రారంభమయ్యింది. ఈ కీలక షెడ్యూల్లో టాకీ పార్ట్ ని చిత్రీకరించనున్నారు. ఈ సినిమాలో శర్వా నెవర్ బిఫోర్ పాత్రలో కనిపించనున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. 1960ల ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్ తో భోగి టెక్నికల్ గా నెక్స్ట్ లెవల్ లో ఉండబోతోంది. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డిఓపి కిషోర్ కుమార్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## క్రేజీ కల్యాణం టైటిల్ లుక్ పోస్టర్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ మేకర్స్ వెల్లడించనున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, రాజు వెడ్స్ రాంబాయి చిత్రాలకు మ్యూజిక్ అందించిన సురేష్ బొబ్బిలి క్రేజీ కల్యాణం సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## గ్యాంగ్‌స్టర్ నేపథ్యంతో 'రిమ్‌జిమ్'



1990ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా హేమ సుందర్ దర్శకత్వంలో, సచేతన్ రెడ్డి, డా. మానస, శ్రీనివాసరావు నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ 'రిమ్‌జిమ్'. 'అస్లీదమ్' అనే ట్యాగ్‌లైన్‌తో సినిమా రూపొందుతోంది. స్నేహం, ప్రేమ కథగా రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సందర్భంగా దర్శకుడు హేమ సుందర్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రేక్షకులందరికీ నచ్చేలా సినిమాను తీర్చిదిద్దామని చెప్పారు. ఎ.వి. సినిమాస్, సి విజువల్స్ బ్యానర్ల పై జి. సచేతన్ రెడ్డి, డాక్టర్ మానస, శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం హేమ సుందర్. ఈ చిత్రంలో ఆస్కార్ అవార్డు విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ కీలక పాత్రలో నటించగా, ఆయన పాడిన రెండు పాటలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

## సఃకుటుంబానాంని కుటుంబసభ్యులతో చూడటం సంతోషకరం



హెచ్‌ఎన్‌జి సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. జనవరి 1వ తేదీన విడుదలైన ఈ సినిమా 2026 మొదటి హిట్ గా నిలిచిన సందర్భంగా సఃకుటుంబానాం చిత్ర బృందం సక్సెస్ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...నేను 48 సంవత్సరా లుగా అందరికీ ఒక కుటుంబ సభ్యుడిలా ఉన్నాను. ఇటువంటి మంచి సినిమాను ఆదరించి సఃకుటుంబానాం చిత్రాన్ని హిట్ చేశారు. కుటుంబం అంటే తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ముందుంటారు. అటువంటి సఃకుటుంబానాం చిత్రాన్ని ప్రేక్షకులంతా కుటుంబసభ్యులతో కలిసి చూసి ఆదరిస్తున్నారు, అది నాకు మరింత ఆనందాన్ని ఇస్తుంది. నేను బ్రతికున్నంత కాలం నా తెలుగు ప్రేక్షకుల కోసం నటిస్తూనే ఉంటాను అన్నారు.

## మార్క్‌లో నా నటనకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది - దీప్శిఖ చంద్రన్



బ్లాక్ బస్టర్ మార్క్ సినిమాలో హీరోయిన్ గా అలరించిన దీప్శిఖ చంద్రన్ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అద్భుతమైన నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రజెన్స్ తో ఆకట్టుకున్న దీప్శిఖా అందరికీ ఫేవరేట్ గా నిలిచింది. తాజాగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకుంది.

**కెరీర్ ఆరంభంలోనే మాస్ హీరోయిన్‌గా గుర్తింపు రావడం ఎలా అనిపిస్తోంది**

నిజంగా చాలా గ్రేట్‌ఫుల్‌గా ఫీల్ అవుతున్నాను. మార్క్ నుంచి వచ్చిన రెస్పాన్స్ నాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మాస్ హీరోయిన్ అనే ట్యాగ్ ప్రెషర్‌గా కాకుండా ఒక ఆశీర్వాదంలా అనిపిస్తోంది. ఆడియన్స్ నన్ను స్ట్రాంగ్ క్యారెక్టర్స్‌లో అంగీకరించడం నా కెరీర్‌లో చాలా పెద్ద విజయం. నన్ను ఛాలెంజ్ చేసే పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళ్లాలనుకుంటున్నాను.

**కిచ్చా సుదీప్ తో సినిమా అంటే పెద్ద అవకాశం. ఆయనతో పని చేయడం ఎలా అనిపించింది?**

అది నిజంగా గౌరవం భావిస్తున్నాను. కిచ్చా సుదీప్ తో పని చేయడం ఒక లెర్నింగ్ స్కూల్ లాంటిది. ఆయన డిసిప్లిన్, ఫోకస్, కో-ఆర్టిస్ట్స్‌కి ఇచ్చే గౌరవం అద్భుతం. సెట్లో ఆయన ప్రెజెన్స్ చాలా మోటివేటింగ్‌గా ఉంటుంది. అంత పెద్ద స్టార్ అయిన అందరిరతో కలివిడిగా వుంటారు. నటన విషయంలో చాలా ప్రోత్సహిస్తారు.

**మీరు చెన్నై బ్యాక్‌గ్రౌండ్ అయినా, తమిళ్, కన్నడ, తెలుగు సినిమాల్లో చేస్తున్నారు. భాషల విషయంలో ఇబ్బంది అనిపించలేదా?**

ఆరంభంలో కొంచెం ఛాలెంజ్ అనిపించింది. కానీ భాష అనేది ఒక మీడియం మాత్రమే, ఎమోషన్ యూనివర్సల్. వినడం, నేర్చుకోవడం, ప్రాక్టీస్ చేయడం మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాను. తమిళ్, తెలుగు, కన్నడ అన్ని ఇండస్ట్రీలు నాకు ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికాయి. ఆ సపోర్ట్ వల్లే ఈ జర్నీ మరింత అందంగా మారింది.

**'మఝువిల్ (మోర్గన్)' సినిమాలో విజయ్ ఆంటోనీతో పని చేశారు. ఆయన ఇచ్చిన బెస్ట్ అడ్వైస్ ఏంటి?**

విజయ్ ఆంటోనీ చెప్పిన బెస్ట్ అడ్వైస్ " ." ఆయన చాలా శాంతంగా, కామ్‌గా ఉండే వ్యక్తి. ఆ క్వాలిటీనే ఆయన నుంచి నేర్చుకున్నాను.

**జ్యువెలర్స్ కమర్షియల్‌లో సీనియర్ తమిళ నటులతో స్క్రీన్ షేర్ చేశారు. ఆ యాడ్స్ తర్వాత అవకాశాలు వచ్చాయా?**

అవును, ఆ యాడ్స్ తర్వాత కాల్స్ వచ్చాయి. కమర్షియల్స్ మంచి విజిబిలిటీ ఇస్తాయి, అది కెరీర్‌కు హెల్ప్ అవుతుంది.

**సూర్య వశిష్ట్‌తో 'రమణి కళ్యాణం' సినిమా రెడీగా ఉంది. ఇందులో మీ పాత్ర ఎంత యూనిక్?**

రమణి కళ్యాణంలో నా క్యారెక్టర్ చాలా లేయర్డ్‌గా ఉంటుంది. ఎమోషనల్‌గా స్ట్రాంగ్. సూర్య వశిష్ట్‌తో కెమిస్ట్రీ చాలా న్యాచురల్‌గా, రియలిస్టిక్‌గా ఉంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044